సంపుటి : 74 సంచిక : 49 పుటలు : 52



# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ ఆశ్వీయుజ శుద్ధ అష్టమి
03-09 అక్టోబర్ 2022
వెల : ₹15/-



అందరికీ
దుర్గాష్టమి,
విజయదశమి
శుభాకాంక్షలు..

## అపరాజితాదేవీ!
## ప్రణమామ్యహమ్!!




# దేశ విచ్ఛిత్తి మైనారిటీల హక్కా?

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


బూరుగుల శ్యామ్‌సుందర్ గౌడ్
మహంకాళి సికింద్రాబాద్ జిల్లా
బీజేపీ అధ్యక్షులు
జె. రామకృష్ణ
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్
సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే,
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణీ నమోస్తుతే..
రాష్ట్ర ప్రజలకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు
ఎస్.రాజు
బీజేపీ దళిత మోర్చా మహంకాళి
సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు
శ్రీమతి బి.రజని
ఎమ్.ఏ. (పొలిటికల్ సైన్స్) ఎం.బి.ఏ. (హెచ్.ఆర్.)
బీజేపీ కంటెస్టడ్ ఎంఎల్ఏ, బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా మాజీ కార్యవర్గ సభ్యురాలు
బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షురాలు కంటోన్మెంట్ అసెంబ్లీ,
వార్డ్ 5, ప్లాట్ నెం.18, రవి కాలనీ, రోడ్ నెం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026

జాగృతి

# దీపావళి ప్రత్యేక సంచిక 2022

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలకు మనవి

ప్రతి ఏటా వలె జాగృతి ఈ సంవత్సరం కూడా 'దీపావళి ప్రత్యేక సంచిక'ను అందించబోతున్నది.

అంశం : **హిందూ జీవనం... సనాతనం... శాస్త్రీయం...**

ఇందులో....

★ హిందూ జీవనం ఎంత సనాతనమో అంత ఆధునికం. ఖగోళ రహస్యాలు, పంచభూతాలు, యోగ, రసవాదం, గణితం పురాతన భారతావనికి పరిచయమే. ఆనాటి మహోన్నత ఆవిష్కరణలలోని అద్భుతాన్ని ఇవాళ్టి ప్రపంచం కూడా విస్తుపోయి చూస్తుంది. అలాంటి హిందూ జీవనం, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానులతో దాని తాదాత్మ్యం గురించి కాస్త తెలుసుకుందాం.

★ వాకాటి పాండురంగారావు స్మారక కథల పోటీకి ఎంపికైన కొన్ని రచనలు.

★ వ్యంగ్య చిత్రాలు, ఇతర వ్యాసాలతో గత సంచికల మాదిరిగానే సర్వాంగ సుందరంగా రూపొందిస్తున్నాం. ఎప్పటిలాగే ఈ సంచికను కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నాం. ఈ సంచికను చందాదారులకు విధిగా పంపిస్తాం.

సంచిక తేదీ : 24-30 అక్టోబర్ 2022
పేజీలు : 200
వెల : రూ.70/-




**అదనపు కాపీలు కావాలనుకునే పాఠకులు, ఏజెంట్లు అక్టోబర్ 15 లోగా జాగృతి కార్యాలయంలో లేదా 9959997013 నంబరుకు ఫోన్ చేసి గానీ లేదా వాట్సప్‌లో సంప్రదించవచ్చు.**

- ☞ 10 నుంచి 25 కాపీలు ఆర్డరు చేసిన వారికి 30 శాతం
- ☞ 26 నుంచి 99 కాపీలు ఆర్డరు పెట్టుకున్న వారికి 35 శాతం
- ☞ 100 ఆ పైన కాపీలకు 40 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.

పైకం ముందుగా చెల్లించిన వారికే కాపీలు పంపుతాము. ఆర్డరు చేయనివారికి కాపీలు పంపలేము.
పైకం నగదు రూపంలో జాగృతి కార్యాలయం చిరునామాకు ఎంఓ చేయవచ్చు. లేదా బ్యాంకు ఖాతాకు ఆన్‌లైన్ ద్వారా కూడా పంపవచ్చు.
బ్యాంకు వివరాలు, చిరునామాలను 4వ పేజీలో చూడగలరు.

దసరా & దీపావళి శుభాకాంక్షలతో..
Welcome to Tasty Food Lovers
Opened
at SURARAM, Near Mallareddy Hospital
PRIYADARSHINI Veg.
PRIYA RESIDENCY
BEST TASTE IN TOWN
A/C. RESTAURANT
Bording Lodging, Banquet Hall, Cell : 9866258554, 9948780140
శుద్ధ శాఖహారము - రుచి శుచి - సరసమైన ధరలు
SOUTH INDIAN • NORTH INDIAN • CHINESE

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

గవర్నర్‌లకీ, రాష్ట్ర ప్రభుత్వాలకీ మధ్య వివాదాలు కొత్తవేమీ కాదు. కానీ బీజేపీ/ఎన్‌డీఏ ప్రభుత్వం నియమించిన గవర్నర్‌లో ఏ కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వమైనా తప్పులు మాత్రమే చూస్తుంది. ఇక తమ ప్రభుత్వ దాష్టీకాలను దాష్టీకాలంటూ ప్రస్తావిస్తే ఘోర నేరంగానే జమ కడుతుంది. ఇప్పుడు కేరళలో జరుగుతున్నది అదే. రాష్ట్రాన్ని ఇష్టారాజ్యంగా ఏలుతున్న సీపీఎం నిర్వాకాల గురించి ఆ రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ సెప్టెంబర్ 20న రాజ్‌భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మరీ కడిగి పారేశారు. యూనివర్సిటీలను ఎర్ర తైనాతీలతో నింపుతానంటే ప్రేక్షక పాత్రకు పరిమితం కాలేనని తెగేసి చెప్పారు. అసలు వీళ్ల కమ్యూనిజం విదేశాల నుంచి దిగుమతి అయిందనీ, దానికి వ్యతిరేకంగా ఎవరు అసమ్మతి ప్రకటించినా చావగొట్టి చెవులు మూసేందుకు బలగాలను ఉసిగొల్పడమంటే దానికి మహా ప్రీతిపాత్రమని చెప్పారు గవర్నర్.

2019లో కన్ననూర్ విశ్వవిద్యాలయంలో తనపై హత్యాయత్నం జరిగినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, ఆ విషయమే కేంద్రానికి ఫిర్యాదు చేయనున్నట్టు అంతకు ముందు రోజు ఆరిఫ్ చెప్పారు. నిజంగా అదొక దుర్ఘటన. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాల పేరుతో అక్కడ చరిత్రకారుడు ఇర్ఫాన్ హబీబ్, ఇంకొందరు వేసిన 'ప్రగతిశీల వీరంగం' టీవీ చానళ్లలో జాతి యావత్తు వీక్షించింది. మైకు దగ్గర నిలబడిన ఆరిఫ్‌ను ప్రొఫెసర్ హబీబ్ వెనక్కి లాగారు. చరిత్ర కాంగ్రెస్‌లో సీఏఏకి వ్యతిరేక ఉపన్యాసాలు హోరెత్తుతుంటే ఆపడానికి ఆరిఫ్ ప్రయత్నించడం, దానితో కొందరు భౌతిక దాడికి యత్నించడం కూడా జరిగాయి. ఆరిఫ్ వెళుతుంటే అవహేళన చేసిన వారిని నిరోధించకుండా పోలీసులను పినరయ్ కార్యదర్శి రాగేశ్ నిరోధించారు. గతం నుంచి పినరయ్, ఆరిఫ్‌ల మధ్య నున్న విభేదాలు తాజా ప్రకటనతో తారస్థాయికి చేరాయి.

ఆరిఫ్ విలేకరుల సమావేశం, అందులో చెప్పిన సత్యాలు పెను సంచలనం రేపాయి. ఆ మాటలన్నీ కమ్యూనిస్టుల గుండెలను పగలగొట్టేవే కూడా.

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ ఆశ్వీయుజ శుద్ధ అష్టమి**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140 5325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

**లోపలి పేజీలలో...**



ముఖపత్ర కథనం

**దేశ విచ్ఛిత్తి మైనారిటీల హక్కా?**

6లో

ధారావాహిక నవల

**ఆనందమఠం**

- బంకించంద్ర చటర్జీ




20లో


| | | |
|---|---|---|
| సీబీఐ, ఈడీలంటే భయమెందుకు? (జాతీయం) | - | 12 |
| 'వ్యూహకర్త'కు ఉద్వాసన (తెలంగాణ) | - | 14 |
| ఏపీకీ పాకిన జిహాద్ ముఠాలు (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| ఆర్థిక వ్యవస్థకు 'ఉచిత' గుదిబండ (ఆర్థికం) | - | 23 |

# జాగృతి

## సంపాదకీయం

కమ్యూనిస్టు అనేవాడికి చెవుల్లో మరిగించిన సీసం పోసినట్టు ఉండే మాట కూడా అనేశారాయన. అదే–'ఆర్‌ఎస్‌ఎస్‌తో నాకు బాంధవ్యం ఉంది' అని. పైగా అది అత్యంత సన్నిహిత బంధం సుమ అని విడమరచి మరీ చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్‌తో ఆరిఫ్ సమావేశం కావడం (సెప్టెంబర్ 18) గురించి విలేకరులు అడిగినప్పుడు ఎలాంటి శషభిషలు లేకుండా ఈ విషయం కుండబద్దలు కొట్టారాయన. ఇదేమీ అసాధారణం, జరగకూడనిదీ కాదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో తన బంధం 1986 నుంచి, అంటే మూడున్నర దశాబ్దాలుగా పరిఢవిల్లుతున్నదని కూడా చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్

## ఆర్‌ఎస్‌ఎస్- ఆరిఫ్

నిషిద్ధ సంస్థ అనుకుంటున్నారా? గణతంత్ర వేడుకలలో పాల్గొనవలసిందిగా నెహ్రూ వారిని ఎందుకు ఆహ్వానించారు? అని కూడా ప్రశ్నించారు ఆరిఫ్.

పాపం కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పినరయ్ విజయన్‌కి గవర్నర్ మాటలతో మెదడు మొద్దుబారిపోయినట్టే ఉంది. కానీ కోలుకుని గంగవెర్రులెత్తిపోయారు. ఆరిఫ్ సంఘ పరివార్‌కి లొంగిపోయారంటూ ఇల్లెక్కి అరిచారు. మాట్లాడేటప్పుడు పదాలను స్పృహతో ఉపయోగించాలని ఉచిత సలహా ఇచ్చారు. వ్యక్తిగా ఆరిఫ్‌కు ఏవో అభిప్రాయాలూ, ఏదో సంస్థతో అనుబంధాలూ ఉండవచ్చు. కానీ ఆయన గవర్నర్ వంటి రాజ్యాంగ పదవిలో ఉన్నంతకాలం కమ్యూనిస్టు వ్యతిరేకతకు ప్రతీకగా కనిపించకూడదని లోతైన సుద్దులు వక్కాణించారు. రాజ్యాంగ పదవిలో ఉన్నారు కాబట్టి వ్యక్తిగత హోదాలోనే అయినా ప్రకటనలు గుప్పించరాదని కూడా పినరయ్ తేల్చేశారు. విదేశాల నుంచి వచ్చిన సిద్ధాంతాలతో ఆయన విభేదించవచ్చు. కానీ ఆర్‌ఎస్‌ఎస్‌ను శ్లాఘించడంలో ఆ సంస్థ కార్యకర్తను మించిపోతున్నారని అక్కసంతా వెళ్లగక్కారు. ఏ భారతీయ కామ్రేడ్‌కైనా ఆర్‌ఎస్‌ఎస్‌ను తీవ్రంగా విమర్శించాలంటే నాజీలు, నాజీయిజం వంటి పదాలు ఠక్కున నాలుక మీదకు వచ్చి వాలతాయి. పనిలో పనిగా హిట్లర్ పూనాడు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం, నిర్మాణం కూడా హిట్లర్ నాజీయిజం నుంచి ఉట్టిపడిందంటూ పాత పాచిపాటను వినిపిస్తారు. అలాగే తెచ్చిపెట్టుకున్న గాంభీర్యంతో చరిత్ర తెలుసుకోండి అంటారు. ఇప్పుడు పినరయ్ ఈ పాచిపాటలనే వల్లించారు. అంతర్గత శత్రువులు కనిపించకూడదన్నదే భారతీయ సంస్కృతి అట. దానిని హిట్లర్ ప్రేరణతో ఆర్‌ఎస్‌ఎస్ ఇప్పుడు అమలు చేస్తున్నదట. కమ్యూనిస్టులు, యూదులు అంతర్గత శత్రువులని హిట్లర్ చెప్పిన సిద్ధాంతాన్ని ఆర్‌ఎస్‌ఎస్ ఇక్కడ వల్లె వేస్తోందని పినరయ్ గతితార్కికంగా కాబోలు భాష్యం వెలగబెట్టారు. దేశంలో పలుచోట్ల ఆర్‌ఎస్‌ఎస్ మైనారిటీల మీద జరుపుతున్న అరాచకాలు భయానక వాతావరణాన్ని సృష్టించిందట. మరి కేరళలో సీపీఎం ప్రోద్బలంతో ముస్లిం మతోన్మాదులు చంపుతున్నది ఎవరినీ? లవ్ జిహాద్‌లు చేస్తున్నదెవరు? కమ్యూనిస్టు ముఖ్యమంత్రికి కళ్లు మసకేశాయా? కాగా సెప్టెంబర్ 20న ముస్లిం మేధావులు ఎస్ వై ఖురేషీ (మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్), నజీబ్ జంగ్ (ఢిల్లీ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్) మోహన్‌జీ భాగవత్‌తో సమావేశమయ్యారు. జ్ఞాన్‌వాపి మసీదు వివాదం నేపథ్యంలో దేశంలో మత సామరస్యం నెలకొల్పే విషయం వారు చర్చించారని చెబుతున్నారు. ఇది కూడా కమ్యూనిస్టులకు కంటి మీద కునుకు లేకుండా చేయగలిగేదే.

కమ్యూనిస్టుల అసలు బాధ –మార్క్సిస్టులు, ముస్లిం మతోన్మాదులు హాయిగా ఏలుకుంటున్న రాజ్యంలో ఒక ముస్లిం తాను ఆర్‌ఎస్‌ఎస్‌ను అభిమానిస్తానని ప్రకటించడం ఎన్ని మార్పులకు దారి తీయవచ్చు!? ఆ మార్పులు మార్క్సిస్టులకు నచ్చేవి కావు. ఇది పినరయ్ పాలిట పీడ కలే మరి! ★

03 అక్టోబర్ 2022, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



26లో

ప్రత్యేక వ్యాసం

**అపరాజితాదేవీ!**

**ప్రణమామ్యహమ్!!**





| | | |
|---|---|---|
| సమాజ సంఘటనే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం (ప్రత్యేక వ్యాసం) | - | 28 |
| రజాకార్ పోషకుడి బేషరతు రాజీ (స్వాతంత్ర్య అమృతోత్సవాలు) | - | 30 |
| భైరేగి బావాజీ (కథ) – పొత్తూరు రాజేంద్ర ప్రసాదవర్మ | - | 32 |
| శాస్త్ర రంగంలో అసామాన్య 'అసీనా' (మహిళ) | - | 36 |
| ఇచ్చటలో ఉన్న హాయి (కథ) –గన్నవరపు నరసింహమూర్తి | - | 40 |
| రొటీన్ రొడ్డకొట్టుడుగా 'కృష్ణ వ్రింద విహారి' (సినిమా) | - | 44 |
| గుజరాత్ గడ్డపై జాతీయ క్రీడా సంరంభం! (క్రీడ) | - | 45 |
| బాలజాగృతి | - | 46 |



# దేశ విచ్ఛిత్తి మైనా

**స్వతంత్ర భారత్‌ను మత రాజ్యంగా మార్చడానికి ప్రయత్నం జరుగుతోంది, బహుపరాక్ అంటూ గత కొన్ని దశాబ్దాలుగా ఆరెస్సెస్ చేస్తున్న హెచ్చరిక వాస్తవమేనని తేలిపోయింది. ఆరెస్సెస్, బీజేపీ, వీహెచ్‌పీలు చేస్తున్న ప్రచారం హిందూరాష్ట్ర కోసమేనన్న ప్రతిపక్షాల పిడివాదం ఇప్పుడు నోరెళ్లబెట్టింది. ఈ దేశంలో ముస్లిం ఛాందసవాదులు, మతోన్మాదం నెత్తికెక్కిన దేశద్రోహులు ఇప్పుడు బరితెగించి తమ భయానక ప్రణాళిక వాస్తవమేనని వీధులకెక్కి అరుస్తున్నారు. ఆ విధ్వంసక ప్రణాళిక సెక్యులరిస్టుల, ఉదారవాదుల, కమ్యూనిస్టుల, కాంగ్రెస్ పంచనే జరిగిందని దేశానికి అర్థమయ్యే క్షణాలు వచ్చాయి. 2006 నుంచి కేరళ కేంద్రంగా సాగుతున్న ఈ జిహాద్ అసలు ఉద్దేశం సెప్టెంబర్ 22వ తేదీతో పటాపంచలయింది. ఇంకొక మాటలో చెప్పాలంటే 2047 కల్లా ఇస్లామిక్ రాజ్యంగా మార్చే అతిపెద్ద కుట్ర బయట పడింది.**

గణతంత్ర దినోత్సవవేళ ఎర్రకోట మీద దాడి జరిగితే వినిపించిన పేరు పీఎఫ్ఐ. రైతుల పేరుతో విద్రోహులు, ఖలిస్తానీవాదులు, ముస్లిం మతోన్మాదులు దేశ రాజధానిలో కల్లోలాలు సృష్టిస్తే దాని వెనుక వినిపించే పేరు కూడా అదే– పీఎఫ్ఐ. వందల హత్య కేసులు.. ప్రతి రాష్ట్రం నుంచి పీఎఫ్ఐని నిషేధించమని విన్నపాలు... కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కేన్సర్‌లా వ్యాపించినది పీఎఫ్ఐ. అదే పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా. దీని ప్రణాళిక ఎంత ప్రమాదకరమో అర్థం చేసుకోవడానికి పెద్ద ప్రయత్నం అక్కరలేదు. లవ్ జిహాద్‌లు ప్రోత్సహించి అమాయక ముస్లిమేతర యువతులను సిరియా వంటి దేశాలకు ఎగుమతి చేస్తోంది. అక్కడ వారు ఉగ్రవాదులవుతారు. లేదంటే ఉగ్రవాదులకు సెక్స్ బానిసలుగా మగ్గిపోతారు. ఇందుకు సంబంధించిన కేసులు కేరళలో ఎన్నో బయటపడ్డాయి. అంతేనా? అల్ కాయిదా, లష్కర్ ఏ తాయిబా వంటి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలకు ముస్లిం యువకులను సరఫరా చేస్తుంది. భారత్‌లో తమ ప్రణాళిక కోసం ఎక్కడ వీలైతే అక్కడ రక్తపాతం సృష్టించడానికి, విధ్వంసం సృష్టించడానికి రక్తపిపాసులను సిద్ధం చేసిపెట్టింది. నిజంగానే, మోదీ ప్రభుత్వం ఈ ప్రమాదాన్ని పసిగట్టింది. కేరళలో ఒక పీఎఫ్ఐ నాయకుడు బాహాటంగానే చెప్పాడు, ‘మీరు అర్ధరాత్రి దాడులు చేశారు. మాకు పది సెకన్లు అవకాశం దొరికితే ఆరెస్సెస్‌ను అంతమొందిస్తాం’ అని అన్నాడు.

ఇంత రక్త చరిత్ర ఉన్నా, నేర చరిత్ర ఉన్నా పీఎఫ్ఐని ఎందుకు నిషేధించరు? బీజేపీ అభిమానులకు కూడా వచ్చిన ప్రశ్న ఇది. పాపం పండింది. సెప్టెంబర్ 22న వేకువన ఈ ముస్లిం మతోన్మాద సంస్థ పీచమడిచే క్షణం ఇప్పుడు వచ్చింది. దేశ, విదేశాల్లోని ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపి భారత్‌లో పథకం ప్రకారం అలజడులు సృష్టించడం, అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దిగజార్చడం ఆ సంస్థ లక్ష్యం. నిలువెల్లా హిందూ ద్వేషం. అడుగడుగునా భారత వ్యతిరేకత. అన్నట్టు ఇవేమీ కూడా ఆ సంస్థ దాచుకోవడం లేదన్నది దాచేస్తే దాగని సత్యం. ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులతో పాటు ఇతర ప్రముఖులను హతమార్చేందుకూ ప్రణాళికలను రూపొందించింది. ఒకవర్గం పట్ల అంటూ మీడియా అఘోరిస్తున్న ఆ వ్యూహాత్మక దాపరికం హిందువుల గురించే. హిందువుల పట్ల ముస్లింలలో విద్వేషం నింపడమే దాని పని. ఇందుకోసం విదేశాల నుంచి భారీగా నిధులను సమకూర్చుకుంటున్నది. కేంద్ర హోంశాఖకు అందిన సమాచారంతో తీగలాగితే డొంకంతా కదిలింది. ఇటీవల జాతీయ దర్యాప్తుసంస్థ (ఎన్ఐఏ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) 15 రాష్ట్రాల్లోని 93 ప్రాంతాల్లో పీఎఫ్ఐ, దాని అనుబంధ సంస్థల కార్యకర్తల కార్యాలయాలు, ఇళ్లలో సోదాలు జరిపి 109 మందిని అరెస్టు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ పీఎఫ్ఐ లింక్‌లు భారీగా బయట పడ్డాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఇంత జరుగుతున్నా ఒక్క ప్రతిపక్షం కూడా పీఎఫ్ఐ దౌష్ట్యం గురించి నోరు విప్పలేదు. ఆ విధంగా పీఎఫ్ఐ మతోన్మాదానికి ఈ దేశంలోని బీజేపీయేతర పక్షాలన్నీ మద్దతు ఇస్తున్నాయనే చెప్పాలి.

## ప్లాన్ 2047

పీఎఫ్ఐ దుర్మార్గం గురించి కాస్త వివరించుకోవాలి. అప్పుడే దేశ చరిత్రలోనే అతి పెద్ద దాడి ఆంతర్యం అర్థమవుతుంది. ‘ప్లాన్ 2047’.. జాతీయ



# రిటీల హక్కా?

దర్యాప్తు సంస్థ, మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) నిర్వహించిన దాడుల్లో లభించిన ఒక కీలక పత్రమిది. ముంబైలోని కుర్లాకు చెందిన పీఎఫ్ఐ కార్యకర్త మజార్ మసూద్‌ఖాన్ ఇంట్లో ఈ పుస్తకం దొరికింది. అంటే స్వాతంత్య్రం వచ్చి వందేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో జిహాద్ ప్రకటించి, ఇస్లామిక్ రాజ్యం స్థాపించాలనీ, షరియా చట్టం అమలు చేయాలనీ ఈ పుస్తకంలో ఉంది. 'ఒక వర్గం' మీద విద్వేషాన్ని నింపే ఘనకార్యం నిర్వర్తిస్తున్నందుకు అతనికి పీఎఫ్ఐ నెలకు రూ.10,000 చెల్లిస్తోందని కూడా పోలీసులు గుర్తించారు. ఇదొక ఉదాహరణ మాత్రమే.

**దేశప్రతిష్టను దిగజార్చడం కోసమే..**

భారత్‌లో మత సామరస్యాన్ని నాశనం చేయడం, ప్రపంచం దృష్టిలో దేశప్రతిష్టను దిగజార్చడం, ఇక్కడ మైనారిటీలకు రక్షణ లేదని నమ్మించడం పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా లక్ష్యం. నేరాలకు, అల్లర్లకు పాల్పడే ముస్లింలకు సాయపడేందుకు న్యాయ విభాగాన్ని కూడా ఏర్పాటు చేసుకుంది. ఏడాది పొడవునా బాబ్రీ దినం, గోద్రా అల్లర్లు, యూదులకు వ్యతిరేకంగా, పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనలు, ఎన్‌కౌంటర్లలో తీవ్రవాదులు మరణిస్తే నివాళులు అర్పించడం.. వంటివి ఈ సంస్థ కార్యకర్తలు చేస్తుంటారు. సోషల్ మీడియా ద్వారా హిందువులపై ద్వేషాన్ని రగిలిస్తోంది. ఎక్కడో జరిగిన అల్లర్లను ఇక్కడ జరిగినట్లు ప్రచారం చేస్తుంది. అస్సాంలో బోడోలపై బంగ్లాదేశ్ చొరబాటుదార్లు దాడి చేస్తే, కర్ణాటకలో ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులపై దాడులు జరిగినట్లు పుకార్లు సృష్టించింది. కేరళలోని త్రిసూర్‌కు చెందిన ఉల్ హుమాన్ సయీద్ మహమ్మద్ మాల్దీవులలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ భారత వ్యతిరేక వాట్సప్ గ్రూప్‌లకు అడ్మిన్‌గా వ్యవహరిస్తున్నాడు. అంతేకాదు, ఇటీవల ఆజాదీ కా అమృత్ మహోత్సవాల సందర్భంగా 'సేవ్ ది రిపబ్లిక్' పేరుతో ప్రచారం నిర్వహించి, దేశప్రతిష్టను దెబ్బతీయాలని పీఎఫ్ఐ ప్రయత్నించింది. ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, సీఏఏ, ట్రిపుల్ తలాక్‌కు కూడా వ్యతిరేకంగా పీఎఫ్ఐ ఉద్యమాలు చేసిన విషయం తెలిసిందే.

పీఎఫ్ఐ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల్లో 80,000 మంది కార్యకర్తలతో పనిచేస్తున్నది. ఒక్క కేరళలోనే ఈ సంస్థ కార్యకర్తలపై 85 హత్యాయత్నం, 133 మతపరమైన కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర పోలీసులు తెలిపారు. 1993 ముంబై పేలుళ్ల నిందితుడు యాకుబ్ మెమన్‌కు క్షమాభిక్ష పెట్టాలని పీఎఫ్ఐ కోరింది. తమ పత్రికలో బిన్ లాడెన్‌ను కీర్తించడం, తాలిబన్‌కు మద్దతు ఇవ్వడం చూడవచ్చు. రాజీవ్‌గాంధీ హత్య కేసు నిందితులతో పాటు, ముస్లిం ఖైదీలందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేసింది. పార్లమెంటుపై దాడి కేసులో అఫ్జల్‌గురుకు మద్దతు నిచ్చింది. విద్వేష ప్రసంగాలు చేసే జకీర్‌నాయక్‌కి అనేక సందర్భాల్లో పీఎఫ్ఐ సభ్యులు మద్దతుగా నిలిచారు. జగ్గీవాసుదేవ్–ఈశా ఫౌండేషన్‌ను, గోహత్య నిషేధాన్ని వ్యతిరేకించడంలోనూ పీఎఫ్ఐ ముందుంటుంది. తమిళనాడులో అణువిద్యుత్ కేంద్రానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలోనూ ఈ సంస్థ చురుకైన పాత్ర పోషించింది.

**విదేశాల్లోని మతోన్మాద శక్తులతో సంబంధాలు..**

పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాకు ఇస్లామిక్ స్టేట్, అల్–ఖైదా, జమాత్–ఏ–ఇస్లామీలతోనూ సంబంధాలున్నాయని కేరళ ప్రభుత్వ ఉపకార్యదర్శి ఆర్. రాజశేఖరన్ నాయర్ ఆ రాష్ట్ర హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో తెలిపారు. అంతేకాదు, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్, ఖతార్, ఒమన్, మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, టర్కీ, జర్మనీ, ఈజిప్టు, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లోని పలు మతఛాందస సంస్థలతోనూ పీఎఫ్ఐకి సంబంధాలున్నాయి. అక్కడి అనేకమంది రాజకీయ నేతల మద్దతు కూడగట్టుకుంటున్నది కూడా. భారత్ నుండి మక్కా, మదీనా వెళ్లే హజ్ యాత్రికులకు సహాయం పేరుతో తమ కార్యకలాపాలను దేశమంతా విస్తరించాలని చూస్తోంది. విదేశాల్లో స్థిరపడిన మనదేశ ముస్లింలను సేవా కార్యక్రమాల పేరుతో ఆహ్వానించి విద్రోహ కార్యకలాపాలకు ఉపయోగించుకుంటోంది. ఇండియన్ ప్రవాసీ కౌన్సిల్ పేరుతో మలయాళీ ముస్లిం ప్రవాసులలో తీవ్రవాద భావజాలాన్ని విస్తరించే ఉద్దేశంతో పనిచేస్తోంది. పీఎఫ్ఐకి కశ్మీర్ తీవ్రవాదులతోనూ సంబంధాలున్నాయి. ఆయుధాలు, మందుగుండు సామగ్రిలతో తీవ్రవాదులకు శిక్షణ ఇచ్చే రహస్య యంత్రాంగం కూడా ఉంది. జూలై 2010, ఏప్రిల్ 2013లలో కన్నూర్‌లోని పీఎఫ్ఐ కేంద్రాలపై కేరళ పోలీసుల దాడుల్లో భారీగా ఆయుధాలు, కత్తులు, బాంబులు, బాంబుతయారీ సామగ్రి, విదేశీ నగదు లభించాయి. కోజికోడ్‌లో 2017లో జరిగిన పీఎఫ్ఐ సమావేశాలకు నాటి భారత ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ హాజరైనట్లు వార్తలు కూడా వచ్చాయి.

**ఇండియన్ ముజాహిదీన్‌తోనూ..**

పీఎఫ్ఐకి పాకిస్తాన్‌తో సంబంధాలు ఉన్నాయని ఉత్తరప్రదేశ్ మాజీ డీజీపీ బ్రిజ్‌లాల్ తెలిపారు.

ఇండియన్ ముజాహిదీన్‌తో పీఎఫ్ఐకి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఉదయ్‌పూర్ టైలర్, అమరావతిలో ఓ ఫార్మసిస్ట్ హత్యలతో పీఎఫ్ఐకి సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజా పరిణామాల ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ఐపై నిషేధం విధించే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**మూడు నెలల క్రితమే వెలుగులోకి..**

వాస్తవానికి పీఎఫ్ఐ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన కీలక ఆధారాలను మూడు నెలల క్రితమే బిహార్‌లో పోలీసులు గుర్తించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని హత్య చేసేందుకు ఈ సంస్థ పన్నిన కుట్రను దర్యాప్తు సంస్థలు ముందే పసిగట్టాయి. ఈ ఏడాది జూలై 12న ప్రధాని మోదీ బిహార్ రాజధాని పట్నా పర్యటనకు కొన్ని గంటల ముందు మరో రెండు కుట్రలు బయటపడ్డాయి. నిషేధిత అతివాద సంస్థ స్టూడెంట్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి) కోసం పనిచేసిన వారితో ఒక రహస్య సంస్థను ఏర్పాటు చేసేందుకు పీఎఫ్ఐ ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఆయుధాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు, తమ వర్గంపై జరిగే దాడులకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఆ సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత రెండు రోజులకు పట్నాలోని ఫుల్వారీ షరీఫ్ ప్రాంతంలో మరో రెండు కేసులు నమోదయ్యాయి. రెండు వాట్సప్ గ్రూప్‌ల్లో మెసేజ్‌లకు సంబంధించి ఈ కేసులు నమోదయ్యాయి. వీటిలో ఒక గ్రూప్‌కు పాకిస్తాన్, యెమెన్ మరికొన్ని గల్ఫ్ దేశాలతోనూ సంబంధాలున్నట్లు గుర్తించారు. మరో గ్రూప్‌లో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన ఎనిమిది మంది సభ్యులున్నట్లు దర్యాప్తులో తేలింది.

**అమిత్‌షా, ధోవల్ పర్యవేక్షణలో..**

పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కార్యాలయాలపై జాతీయ దర్యాప్తు సంస్థ దాడులకు మూడు రోజుల ముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక భేటీ నిర్వహించారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ దినకర్ గుప్తా సహా పలువురు కీలక అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. పీఎఫ్ఐ కార్యకర్తలు, ఉగ్రవాద అనుమానితుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై అమిత్ షా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఆ తర్వాత అర్ధరాత్రి ఆకస్మాత్తుగా దాడులు ప్రారంభమయ్యాయి. ఈ దాడులను సమన్వయ పరచేందుకు ఆరు కంట్రోల్ రూమ్‌లను కూడా ఏర్పాటుచేశారు. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని చాలా ఎన్ఐఏ బృందాలు తిరిగి తమ శాఖా కార్యాలయాలకు కూడా వచ్చేశాయి.

**ఆపరేషన్ ఆక్టోపస్**

దేశ ప్రజలు భావిస్తున్నట్టు కేంద్రం ప్రభుత్వం పీఎఫ్ఐ పట్ల ఉదాసీనంగా లేదని దీనిని బట్టి అర్థమవుతుంది. దాని కార్యకలాపాలపై ఎప్పటి నుంచో జాతీయ దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిఘా పెట్టినాయి. చివరికి పాపం పండింది. సెప్టెంబర్ 22న ఆ సంస్థలు దేశవ్యాప్తంగా దాడులు చేపట్టాయి. ఇది దేశంలోనే అతి పెద్ద ఆపరేషన్. ‘ ఆపరేషన్ ఆక్టోపస్’ పేరిట ఈ సోదాలు నిర్వహించారు. 200 మందికి పైగా ఎన్ఐఏ అధికారులు, ఇతర సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 109 మందిని అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో కేరళకు చెందిన పీఎఫ్ఐ చైర్మన్ ఓఎంఐ సలాం, పీఎఫ్ఐ ఢిల్లీ చీఫ్ పర్వేజ్ అహ్మద్, పీఎఫ్ఐ ఉత్తరప్రదేశ్ మాజీ కోశాధికారి నదీం, మహ్మద్ ఇలియాస్, షఫీక్ కూడా ఉన్నారు. అత్యధికంగా కేరళలో 22 మందిని అరెస్టు చేయగా, మహారాష్ట్రలో 20, కర్ణాటకలో 20, తమిళనాడులో 10, ఉత్తరప్రదేశ్‌లో 8, తెలంగాణలో 4, ఆంధ్రప్రదేశ్‌లో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. దేశంలోని ఇంకా అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో అనేక కీలక అంశాలు వెలుగుచూశాయి. తెలుగు రాష్ట్రాల్లోని నిజామాబాద్, నెల్లూరులోనూ సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఉప్పల్, ఘట్‌కేసర్‌లో పీఎఫ్ఐ కార్యకర్తల ఇళ్లల్లో కూడా సోదాలు కొనసాగాయి. చాంద్రాయణగుట్టలో పీఎఫ్ఐ కార్యాలయాన్ని ఎన్ఐఏ సీజ్ చేసింది. గుంటూరులోని ఆటోనగర్, కరీంనగర్‌లోని 8 ప్రాంతాల్లో, కర్నూలులోని ఖడక్‌పురా వీధిలో తనిఖీలు చేపట్టారు. మైనారిటీల హక్కుల పేరుతో ఎంత దేశద్రోహం ఎంతగా విస్తరించిపోయిందో ఈ దాడులు, తదనంతర సంఘటనలు ఎలుగెత్తి చాటుతున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 40 ప్రాంతాల్లో సోదాలు చేసిన ఎన్ఐఏ.. నిజామాబాద్‌కు చెందిన సయ్యద్ యాహియా సమీర్, ఆదిలాబాద్‌కు చెందిన ఫిరోజ్‌ఖాన్, మేడ్చల్ జిల్లా శామీర్‌పేటకు చెందిన మహ్మద్ ఒస్మాన్, కరీంనగర్‌కు చెందిన మహ్మద్




1977లో ఏర్పడిన స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి) లక్ష్యం భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చడం. ఆ సంస్థ జిహాద్‌ను ప్రకటించింది. అనేక మత కలహాలు, హత్యల వెనుక సిమి హస్తం ఉంది. 9/11 దాడుల తర్వాత 2001లో భారత ప్రభుత్వం దీన్ని తీవ్రవాద సంస్థగా గుర్తించి నిషేధించింది. అయితే 2008, ఆగస్టులో ప్రత్యేక ట్రిబ్యునల్ ద్వారా నిషేధాన్ని తొలగించారు. ఆ తర్వాత 2019 నుండి మరో ఐదేళ్ల పాటు సిమిపై నిషేధాన్ని భారత ప్రభుత్వం పొడిగించింది.

అలాంటి సిమి కొత్త రూపమే పీఎఫ్ఐ. ఇది మైనార్టీల హక్కుల కోసం పోరాడే సంస్థగా చెప్పుకుంటోంది. ఇంకా ఆశ్చర్యం. ఇది సాంస్కృతిక ముసుగు వేసుకుంది. ముస్లింలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత పేరుతో 2006లో కేరళ, తమిళనాడు, కర్ణాటకలకు చెందిన మూడు సంస్థలు ఏకమయ్యాయి. కేరళ మలప్పురం జిల్లాలోని మంజేరీలో ఆ రాష్ట్రానికి చెందిన నేషనల్ డెవలప్‌మెంట్ ఫ్రంట్, తమిళనాడుకు చెందిన మనిద నీతి పాసారాయ్, కర్ణాటకకు చెందిన ఫోరం ఫర్ డిగ్నిటీలు విలీనమై పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)గా అవతరించాయి. పైకి మైనార్టీల హక్కుల కోసమే.. అని చెబుతున్నా లవ్ జిహాద్, బలవంతపు మతమార్పిళ్లు, ఉగ్రవాద శిక్షణ వెనుక పీఎఫ్ఐ ఉందనేది బహిరంగ రహస్యం. క్రమంగా దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలను ఆ సంస్థ విస్తరించింది. కేరళలో ఈ సంస్థ కార్యకలాపాలు ఎక్కువగా కనిపిస్తాయి. అయోధ్యలో వివాదాస్పద కట్టడం కూల్చివేత అనంతరం 1993లో ఏర్పాటైన ఎన్‌డీఎఫ్‌తో పీఎఫ్ఐకి దగ్గరి సంబంధాలున్నాయి. 2002, 2003లో కేరళలో జరిగిన మతఘర్షణలు, వాటిలో ఇరు వర్గాల ప్రజలు ప్రాణాలు కోల్పోవడానికి

ఇర్ఫాన్‌లను అరెస్ట్ చేసింది. ఈ నలుగురి రిమాండ్ నివేదికలో ఎన్ఐఏ పలు కీలక అంశాల్ని ప్రస్తావించింది. విచారణ సందర్భంగా తొలుత తమకేమీ సంబంధం లేదని చెప్పిన నిందితులు దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో పీఎఫ్ఐ, దాని అనుబంధ సంస్థలతో రిహాబ్ ఇండియా ఫౌండేషన్, సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియాతో సంబంధాలున్న గుంటూరు చెందిన అబ్దుల్ వహీదలీ, షేక్ జఫ్రుల్లా, అబ్దుల్ రహీం, రియాజ్ అహ్మద్‌ను, కర్నూలుకు చెందిన అబ్దుల్‌వారిస్‌ను అరెస్టుచేశారు.

కేరళలోని 50 ప్రాంతాల్లో పీఎఫ్ఐ నేతల ఇళ్లు, కార్యాలయాలపై ఎన్ఐఏ దాడులుచేసింది. మల్లప్పురం జిల్లా మంజేరిలోని పీఎఫ్ఐ ఛైర్మన్ ఓఎంఐ సలాం ఇంటితో సహా పలువురు కార్యకర్తల ఇళ్లలో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. తమిళనాడులోని మధురై, తేనీ, దిండిగుల్, రామనాథపురం, కడలూరు, తిరునల్వేలీ, టెంకాసీ ప్రాంతాల్లో పీఎఫ్ఐ, ఎస్‌డీపీఐ కార్యకర్తల ఇళ్లు, కార్యాలయాల్లో ఎన్ఐఏ అధికారులు దాడులు చేశారు. కడలూరు పీఎఫ్ఐ అధినేత ప్యాజ్అహ్మద్, మధురై జిల్లా కార్యదర్శి యాసర్ అరాఫత్‌లను విచారించారు. ఈ సోదాల్లో పీఎఫ్ఐ సభ్యులు దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు స్పష్టమైంది.

**సరైన ఆధారాలు**

వీటి కోసమే భారత నిఘా సంస్థలు వేచి ఉన్నాయి. ఇప్పుడు సాధించాయి. 'జిహాద్ పేరిట ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతూ భారత్‌లో ఇస్లామిక్ పాలనను తెచ్చేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు.



**అరెస్టయిన పీఎఫ్ఐ చీఫ్ ఒమా సలాం, పర్వేజ్ అహ్మద్, మహ్మద్ ఇయాస్**

సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, అరాచకం పెచ్చరిల్లేలా చేసే పథక రచనలు ఉన్న పత్రాలనూ స్వాధీనం చేసుకున్నాం' అని కోర్టుకు ఎన్ఐఏ తెలిపింది. సమాజంలో మతం ఆధారంగా వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచే లక్ష్యంతో ముస్లిం యువతకు శిక్షణ శిబిరాలను పీఎఫ్ఐ నిర్వహిస్తోందని కూడా కోర్టుకు ఎన్ఐఏ వివరించింది. ముస్లిం యువతను రెచ్చగొట్టి వారిని ఇస్లామిక్ స్టేట్, లష్కరే తోయిబా, అల్‌కాయిదా వంటి ఉగ్రవాద సంస్థలలో చేరే విధంగా ప్రోత్సహిస్తోందని తెలిపింది.

**కరాటే ముసుగులో ఉగ్రశిక్షణ**

ఈ ఏడాది జూలైలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విద్రోహ కుట్రను తెలంగాణ పోలీసులు భగ్నం చేశారు. నిజామాబాద్‌లోని ఆటోనగర్‌లో సుమారు 200 మందికి దేశవ్యతిరేక భావజాలంపై పీఎఫ్ఐ శిక్షణ ఇచ్చినట్టు పోలీసులు గుర్తించారు. శిక్షణ తీసుకున్నవారిలో 23 మంది కీలక వ్యక్తులున్నారు. తెలంగాణ లోని భైంసా, జగిత్యాల, కరీంనగర్, హైదరాబాద్ యువకులతోపాటు ఏపీలోని ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాలకు చెందినవారు కూడా ఇక్కడ శిక్షణ తీసుకున్నట్టు సమాచారం. వీరందరికి జగిత్యాలకు చెందిన అబ్దుల్ ఖాదర్ మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చాడు. గతంలో గల్ఫ్ వెళ్లి వచ్చిన ఖాదర్ 2017లో పీఎఫ్ఐలో చేరాడు. గత ఆరు నెలలుగా ఖాదర్ తన ఇంటి పైనే పీఎఫ్ఐ కార్యకలాపాలపై శిక్షణ ఇస్తున్నాడని పోలీసులు వెల్లడించారు. శిక్షణ కోసం విదేశాల నుంచి భారీగా విరాళాలు వచ్చినట్టు విచారణలో వెల్లడైంది. శిక్షణ తీసుకున్న పీఎఫ్ఐ సభ్యుల వద్ద మారణాయుధాలు కూడా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఖాదర్‌తో పాటు మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ అబ్దుల్ మొబిన్, షేక్ సాదుల్లాను అదుపులోకి తీసుకున్నారు. ఏపీలోని కడపలో బేస్ క్యాంపు ఏర్పాటు చేసుకుని పీఎఫ్ఐ సభ్యులు కార్యకలాపాలు సాగిస్తున్నట్లు విచారణలో తేలింది. నిజామాబాద్‌లో 2 నెలల్లో లీగల్ వర్క్‌షాప్, ఫిజికల్ ట్రెనింగ్ క్యాంప్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి భైంసా అల్లర్లు, జార్ఖండ్‌లో జరిగిన అల్లర్లతో సంబంధాలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక మతానికి చెందిన ప్రజలను హత్య చేసే లక్ష్యంతోనే నిజామాబాద్‌లో పీఎఫ్ఐకి చెందిన అబ్దుల్‌ఖాదర్ తమ సభ్యులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చాడని ప్రత్యేక న్యాయస్థానంలో దాఖలు చేసిన రిమాండ్ నివేదికలో ఎన్ఐఏ పేర్కొంది. కీలక అవయవాలపై గురి చూసి దాడి చేయడంపై నిందితులు శిక్షణ ఇచ్చారని స్పష్టంచేసింది.

**నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి?**

దేశవ్యాప్తంగా పీఎఫ్ఐ సాగిస్తున్న శిక్షణ కార్యకలాపాలు, కార్యాలయాల నిర్వహణకు నిధులు ఎక్కడినుంచి వస్తున్నాయనే దానిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక సమాచారాన్ని రాబట్టింది. విదేశాల నుంచి రూ.160 కోట్ల మేర నిధులు పీఎఫ్ఐ ప్రతినిధులైన కొంతమంది ఖాతాల్లోకి వచ్చినట్టు ఈడీ ఆధారాలు సేకరించింది. తెలంగాణలో అరెస్టయిన ఓ ముగ్గురి ఖాతాల్లోకి రూ.12 కోట్లకు పైగా బదలీ అయినట్టు తెలుస్తోంది. ఈ ముగ్గురిని ఎన్ఐఏతో

నిషేధిత సిమి మాజీ నేతలతో ఏర్పాటైన ఎన్‌డీఎఫ్ కారణమన్న వార్తలు వచ్చాయి. 2011లో మహమ్మద్ ప్రవక్తపై కేరళలోని ఒక ప్రొఫెసర్ ప్రశ్నపత్రంలో అనుచితమైన ప్రశ్న ఇచ్చాడని ఆరోపిస్తూ పీఎఫ్ఐ కార్యకర్తలు ఆయన చేయి నరికారు. అదే రాష్ట్రంలో ఒక హత్య కేసులో పీఎఫ్ఐ కార్యకర్తలకు యావజ్జీవ శిక్ష పడింది. మొత్తం 30 హత్యల్లో పీఎఫ్ఐ ప్రమేయం ఉన్నట్టు ఆ రాష్ట్ర ప్రభుత్వ రికార్డులు కూడా చెబుతున్నాయి. కర్ణాటకలో 2016లో ఆరెస్సెస్ కార్యకర్తనూ, బజరంగ్‌దళ్ కార్యకర్తనూ హతమార్చిన కేసుల్లోనూ, 2019లో తమిళనాడులో ఒకరిని హత్యచేసిన ఉదంతంలోనూ పీఎఫ్ఐ కార్యకర్తలు అరెస్టయ్యారు. ఇటీవల కేరళలో జరిగిన ఆర్ఎస్ఎస్–బీజేపీ నేతల హత్యల కేసుల్లోనూ పీఎఫ్ఐ, దాని అనుబంధ సంస్థల సభ్యులు అరెస్టయ్యారు. ఇలా ఎన్నో ఆరోపణలు ఉన్నప్పటికీ ఎంపవర్ ఇండియా ఫౌండేషన్ ద్వారా తన లక్ష్య సాధనకు పీఎఫ్ఐ కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉంది. 2012లో కేరళలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పీఎఫ్ఐ అంటే సిమికి మరో రూపమని పేర్కొంటూ ఊమన్ చాండీ ప్రభుత్వం అఫిడవిట్ కూడా దాఖలు చేసింది. గత ఎనిమిదేళ్లలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఎన్నో ఆందోళనల్ని పీఎఫ్ఐ నడిపించింది.

ముఖ్యంగా పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పీఎఫ్ఐ సభ్యులే అధికంగా పాల్గొన్నారు. పీఎఫ్ఐ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టకపోయినప్పటికీ దానికి అనుబంధంగా సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) పేరుతో రాజకీయ పార్టీ ఉంది.

దక్షిణాదిన ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇవి తమ భావజాలం తీసుకువెళుతున్నాయి. కర్ణాటకలో ఉడుపి, దక్షిణ కన్నడ ప్రాంతంలోనూ ఎస్‌డీపీఐ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి రాజకీయ ఉనికిని చాటుకుంది. ★


ఓం సర్వ స్వరూపే సర్వేశే సర్వ శక్తి సమన్వితే !
భయేభ్య స్త్రాహి నో దేవి దుర్గే దేవి నమోస్తుతే !!
హిందూ బంధువులందరికీ
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు
బాలాపూర్ లడ్డు గ్రహిత
వంగేటి లక్ష్మారెడ్డి
వీఎల్ఆర్ బిల్డర్స్ & డెవలపర్స్, బాలాపూర్


సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధకే,
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణీ నమోస్తుతే..
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు..
M O D I - Model for
Discipline, Dedication, Development
K. HANMANDLOO
B.Com., LL.B., F.C.A.
Ex. Convener: BJP Investors Cell
e-mail: hanmandlook@gmail.com

కలిసి ఈడీ విచారించింది. కేరళ, కర్ణాటక, రాజస్తాన్, బిహార్ తదితర రాష్ట్రాల్లోని 38 మంది ఖాతాల్లోకి కూడా కోట్ల రూపాయల విదేశీనిధులు జమ అయిన వ్యవహారం కూడా ఈడీ విచారణలో వెలుగు చూసింది. నిధులు అందించిన 600 మందికి పైగా బ్యాంకు ఖాతాలను ఈడీ నిలిపివేసింది. పీఎఫ్ఐకి ఇంత పెద్దమొత్తంలో నిధులు పంపిన సంస్థలు ఏవి? అసలు ఆ సంస్థలు కానీ, ఆ వ్యక్తులకు గానీ పీఎఫ్ఐతో ఆర్థిక సంబంధాలేమిటనే దానిపై ఈడీ ఆరా తీస్తోంది. అబుదాబిలో ఉన్న దర్బార్ హోటల్‌లో ఈ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ఈ నిధులను ఏయే కార్యకలాపాలకు, ఎవరిపై కుట్ర చేసేందుకు ఉపయోగించారన్న అంశాలపై అటు జాతీయ దర్యాప్తు సంస్థ సైతం విచారణ వేగవంతం చేసినట్టు తెలుస్తోంది.

**విద్వేషం నింపుతోన్న తేజస్ పత్రిక**

దేశంలో ఒక వర్గం మీడియా బీజేపీ జాతీయ భావాలను వ్యతిరేకించే క్రమంలో పీఎఫ్ఐని అడ్డంగా భుజాన వేసుకున్న సంగతి జగద్విదితం. ఇది చాలక పీఎఫ్ఐ తన భావజాలాన్ని వ్యాపింపజేసేందుకు 'తేజస్' అనే మలయాళీ దినపత్రికను నడుపుతోంది. ఈ పత్రిక డైరెక్టర్, పీఎఫ్ఐ కేరళ నేత షఫిక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ పత్రికకు కోజికోడ్ ప్రధాన కార్యాలయంగా కేరళలో ఆరు ఎడిషన్‌లు ఉన్నాయి. దాదాపు 250 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఇది డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంది. 'భారత్‌ను ఇస్లామిక్ రాజ్యంగా మార్చిన తర్వాత.. పీఎఫ్ఐ ఇతర దేశాలపైనా దృష్టి పెడుతుంది' అని ఆ పత్రిక మేనేజింగ్ ఎడిటర్, పీఎఫ్ఐ స్థాపక సభ్యుడు అహ్మద్ షరీఫ్ అందులో పేర్కొన్నాడు.

**ఆరెస్సెస్, బీజేపీ నేతలే లక్ష్యం**

పీఎఫ్ఐ కుట్రలన్నీ ఆరెస్సెస్, బీజేపీ నేతల కేంద్రంగా రచించుకున్నవే. ఈ సంగతి మహారాష్ట్ర యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ తెలిపింది. దసరా ఉత్సవాల్లో ఈ దాడులు చేసేందుకు పథకం వేశారు. పీఎఫ్ఐ కుట్ర జాబితాలో నాగపూర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయం కూడా ఉంది. మహారాష్ట్రలో నిర్వహించే దసరా ఉత్సవాల్లో ఆరెస్సెస్ సీనియర్ నేతలపై దాడులు చేసేందుకు వారి కదలికలపై దృష్టి సారించారని, దేశంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని అనేక కుట్రలు పన్నుతున్నారని పోలీసులు చెప్పారు. అంతేకాదు, పలు ప్రాంతాల్లోని ఆరెస్సెస్ కార్యాలయాలపై పీఎఫ్ఐ సభ్యులు రెక్కీ నిర్వహించడం కలకలం రేపుతోంది. పలు దర్యాప్తు సంస్థల అధికారులు కూడా వీరి హిట్ లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

**పీఎఫ్ఐ హింసాత్మక ఆందోళనలు**

పీఎఫ్ఐ కార్యాలయాల్లో సోదాలకు నిరసనగా కేరళలో సెప్టెంబర్ 23న ఆ సంస్థ సభ్యులు నిర్వహించిన హర్తాళ్ హింసాత్మకంగా మారింది. ముసుగులు ధరించిన పీఎఫ్ఐ గూండాలు దుకాణాలపై దాడులు చేశారు.

ప్రయివేట్, పోలీసు వాహనాలను ధ్వంసం చేశారు. ప్రభుత్వ బస్సులు, కార్యాలయాలపై రాళ్లు రువ్వారు. అంబులెన్సులనూ వదల్లేదు. తిరువనంతపురం, కొల్లాం, వయనాడ్, అలపుఢ, కొట్టాయం తదితర జిల్లాల్లో బలవంతంగా దుకాణాలను మూయించారు. నిరసనకారుల రాళ్ల దాడుల్లో సాధారణ పౌరులతో పాటు పోలీసులు కూడా గాయాల పాలయ్యారు. కన్నూర్‌లో వార్తా పత్రికలు తీసుకెళ్తోన్న ఓ వాహనంపైకి పెట్రోల్ బాంబు విసిరారు. తమిళనాడులో గుర్తు తెలియని వ్యక్తులు భాజపా, హిందు మున్నానీ సభ్యులకు చెందిన కార్లను, ఆటోలను ధ్వంసం చేశారు. పీఎఫ్ఐ కార్యకర్తల హింసాత్మక చర్యలను కేరళ హైకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. ముందస్తు అనుమతి లేకుండా బంద్‌లు, హర్తాళ్లకు పిలుపు ఇవ్వకూడదన్న న్యాయస్థానాల ఆదేశాలను ఉల్లంఘించడంపై మండిపడింది. కేసును సుమోటోగా తీసుకొని ఆ సంస్థపై చర్యలకు ఉపక్రమించింది. కోర్టు తీర్పును ధిక్కరించిన పీఎఫ్ఐ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

# అక్కసంతా ఆరెస్సెస్ పైనే



సర్జికల్ స్ట్రయిక్‌ను తలపిస్తూ పీఎఫ్ఐ కార్యాలయాల మీద జాతీయ దర్యాప్తు సంస్థ సెప్టెంబర్ 22న దాడులు నిర్వహించడంతోనే ముస్లిం ఛాందసవాదులకు స్వర్గధామంగా ఉన్న కేరళ, తమిళనాడు దారుణ విధ్వంసాన్ని చూశాయి. ఆ సంస్థ హిందూ ద్వేషం, భారతీయ వ్యతిరేకత, భారతదేశ సమగ్రత పట్ల నిబద్ధత కలిగిన సంస్థల పట్ల ఉన్న ఆగ్రహం దీనితో బయటపడినాయి. సెప్టెంబర్ 22 నుంచి ఆరెస్సెస్, బీజేపీలతో పాటు ఇతర హిందూ సంస్థలను ముస్లిం మతోన్మాదులు లక్ష్యంగా చేసుకున్నారు. నాగపూర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయాన్ని పేల్చేస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. కేరళ, తమిళనాడులలో బీజేపీ, ఆరెస్సెస్ కార్యాలయాల మీద, నాయకుల ఆస్తుల మీద కక్ష కట్టి మరీ దాడులు చేస్తున్నారు. మాల్టోవ్ కాక్‌టెయిల్, పెట్రోలు నింపిన చిన్న చిన్న సంచులు (పెట్రోలు బాంబులు) కార్యకర్తల వాహనాల మీద, ఇళ్ల మీద కూడా దాడులకు తెగబడుతున్నారు. కేరళలోని మట్టన్నూర్‌లో ఉన్న ఆరెస్సెస్ కార్యాలయం మీద మతోన్మాదులు పెట్రోలు బాంబులు విసిరారు. కశ్మీర్‌లో తగ్గిన రాళ్ల దాడులను ఈ నేపథ్యంలోనే కేరళ ముస్లిం మతోన్మాదులు అందిపుచ్చుకున్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ దాడులు జరిగిన మరుక్షణమే కేరళ అంతటా రాళ్లదాడుల దుర్ఘటనలు జరిగాయి. పీఎఫ్ఐ చట్టవిరుద్ధంగా ఇచ్చిన సమ్మెతో, ఆ సమయంలో చెలరేగిన విధ్వంసంతో పల్లిముక్కు, కొల్లాం జిల్లాలలో పోలీసులు కూడా గాయపడ్డారు. ఇక చంపేస్తాం అంటూ ఆరెస్సెస్ నేతలకు వస్తున్న బెదిరింపులకు లెక్కలేదు. కర్ణాటక ఆరెస్సెస్ ప్రముఖుడు శశిధర్‌కు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. చిక్కమగళూరు జిల్లాకు చెందిన కొందరు దుండగులు ఈ మేరకు రాసి ఉన్న ఒక కాగితాన్ని ఆయన కారులోనే పడేశారు.

తమిళనాడు, కేరళలలో ముస్లిం ఛాందస మూకలు రెచ్చిపోతున్నాయి. పీఎఫ్ఐ మీద జాతీయ దర్యాప్తు సంస్థ, ఈడీల పెనుదాడి తరువాత ఒక్క తమిళనాడులోనే ఆరెస్సెస్, బీజేపీ కార్యాలయాలను, ఆ సంస్థల నాయకుల ఆస్తులను ధ్వంసం చేసినట్టు చెప్పే 20 ఘటనలు జరిగాయి. ఈ అరాచకానికి సంబంధించి ఎస్‌డీపీఐ కార్యకర్తలు ఇద్దరు సహా, మొత్తం 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. కోయంబత్తూర్, ఈరోడ్, సేలం, రామనాథపురం, దిండిగల్, కన్యాకుమారి, ఆఖరికి చెన్నై మహానగరంలో కూడా ఈ దాడులు జరిగాయని ది కమ్యూన్ అన్న పత్రిక కూడా నమోదు చేసింది. కోయంబత్తూర్‌లో కునియముత్తూరు కేంద్రంగా పనిచేస్తున్న జిహాదీలు బీజేపీ నాయకుడు భరత్ ఇంటి మీద పెట్రోలు బాంబులు విసిరి, కారుని తగులబెట్టారు. మూలపాళయంలో బీజేపీ నాయకుడు దక్షిణామూర్తి నిర్వహించే ఫర్నిచర్ దుకాణం మీద కూడా డీజిల్ బాంబులు విసిరారు. బీజేపీ సానుభూతిపరుడిని కూడా వదిలిపెట్టలేదు. రామనాథపురంలో బీజేపీ సానుభూతిపరుడైన డాక్టర్ కారు ఆసుపత్రి ప్రాంగణంలో ఉండగానే దగ్ధం చేశారు. బీజేపీ కార్యకర్త ఒకరు నడిపే బస్సు మీద కూడా తూత్తుకుడిలో పెట్రోలు బాంబు విసిరారు. ★

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికీ కొన్ని హక్కులు ఉంటాయి. వాటికి పరిమితులూ ఉంటాయి. ఏ హక్కు పరిపూర్ణం కాదు. అది సహేతుకమైన నిబంధనలకు లోబడి ఉండాల్సిందే. అదే సమయంలో కొన్ని బాధ్యతలూ ఉంటాయి. కానీ ప్రాంతీయ పార్టీల రాకతో ఈ పోకడ మారింది. వాటికి హక్కులే తప్ప బాధ్యతలు అంటూ ఏమీ ఉండవు. అదేమంటే కేంద్రంపై దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకుంటాయి. ఒకప్పటి కాంగ్రెస్‌వాది, 90వ దశకంలో తృణమూల్ కాంగ్రెస్ పేరుతో సొంత కుంపటి పెట్టుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ విషయంలో అందరికన్నా నాలుగాకులు ఎక్కువే చదివారు. ఆ రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో ఘర్షణలు, సీబీఐ, ఈడీలు తమ రాష్ట్రంలోకి రాకూడదంటూ ఏకంగా బెంగాల్ అసెంబ్లీలో తీర్మానం చేయడం ద్వారా మమత తన స్థాయిని తాను తగ్గించుకున్నారు. తద్వారా తన ప్రభుత్వం, పార్టీ నాయకుల అవినీతి చరిత్రను కాపాడుకునే ప్రయత్నం చేశారు.



అభిషేక్ బెనర్జీ

# సీబీఐ, ఈడీలంటే భయ

గతేడాది తిరుగులేని బలంతో మూడోసారి అధికారం చేపట్టిన మమతా బెనర్జీ పాలన ఏకపక్షంగా సాగుతోంది. ప్రజాక్షేమం కన్నా పార్టీ నాయకులు, మంత్రుల క్షేమమే ఆమెకు ముఖ్యమైంది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వారు అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. ఆ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన భారతీయ జనతా పార్టీ ఈ విషయాన్ని చూసీ చూడనట్లు వదిలేయలేదు. ప్రజల దృష్టికి తీసుకు వెళ్లేందుకు, ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు నిరసన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 13న 'నబన్న అభిజన్' (మార్చ్ టు సెక్రటేరియట్) కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రజలు, పార్టీ కార్యకర్తలతో రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయానికి భారీ ప్రదర్శనగా బయలుదేరింది. శాంతియుతంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కానీ దీనిని మమత సర్కారు సహించలేకపోయింది. ఉద్దేశపూర్వకంగా పోలీసులను రంగంలోకి దించి వారిని రెచ్చగొట్టింది. దీంతో పోలీసులు తమ ప్రతాపం చూపారు. నిరసనకారులను ముందుకు సాగకుండా ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. వారిపై బాష్పవాయు గోళాలను, జలఫిరంగులను ప్రయోగించారు. ప్రదర్శనకారులను చెల్లాచెదురు చేశారు. రాజధాని నగరం కోల్‌కతాలోని హౌరా రైల్వేస్టేషన్, లాల్‌బజార్, సంత్రాగచ్చి, హౌరా వంతెన తదితర ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నాయి. ఒక పోలీసు వాహనం దహనమైంది. ప్రజల ఆస్తులకు పెద్దయెత్తున నష్టం వాటిల్లింది. ప్రతిపక్ష నాయకుడు, నందిగ్రామ్ శాసనసభ్యుడు సువేందు అధికారి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందార్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు దిలీప్ ఘోష్, హుగ్లీ పార్లమెంటు సభ్యుడు లాకెట్ ఛటర్జీ, పార్టీ నాయకులు రాహుల్ సిన్హా తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. అంతేకాదు, బీజేపీ కార్యకర్తలను కూడా అదుపులోకి తీసుకుని వివిధ ఠాణాలకు తరలించారు. వారిపై తప్పుడు కేసులు బనాయించారు. ప్రభుత్వ అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని అడ్డుకోవడం, వారిపై బాష్ప వాయు గోళాలు ప్రయోగించాల్సిన అవసరం ఏమిటో ఎంత ఆలోచించినా ఎవరికీ అర్థం కాని విషయం. ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అందునా 70కి పైగా సీట్లు సాధించిన ప్రధాన ప్రతిపక్షమైన భారతీయ జనతా పార్టీకి ఈ విషయంలో మరింత బాధ్యత ఉంది. ప్రజల తరఫున పనిచేస్తూ, ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపడం విపక్షం బాధ్యత. దశాబ్దాల పాటు విపక్షంలో ఉన్న మమతా బెనర్జీ అప్పట్లో వామపక్ష సర్కారుపై ఎంత తీవ్రంగా ధ్వజమెత్తేవారో, ప్రజలను, పార్టీ కార్యకర్తలు, నాయకులను ఎంత రెచ్చగొట్టేవారో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నాటి వామపక్ష ముఖ్య మంత్రులు జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్యలపై ఆమె దుమ్మెత్తి పోసేవారు. కానీ అధికారం ఆమె చేతికి వచ్చాక వైఖరి పూర్తిగా మారిపోయింది. తనకు వ్యతిరేకంగా ఎవరూ ఏమీ మాట్లాడరాదని, విపక్షాలు సైతం చూస్తూ ఉండి పోవాలని భావిస్తున్నారు. చట్ట వ్యతిరేకంగా ఎవరినీ అదుపులోకి తీసుకోరాదని, అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలకతా హైకోర్టు ఆదేశించడం గమనార్హం.

ఇక మమత వైఖరిని చూస్తుంటే ఆశ్చర్యం కలగక మానదు. బెంగాల్ భారతదేశంలో భాగమా? కాదా? భారత చట్టాలు బెంగాల్‌లో వర్తించవా? అనే సందేహాలు ఏర్పడతాయి. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్-కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఎన్‌ఫోర్సు మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లను రాష్ట్రంలో నిషేధిస్తూ ఏకంగా బెంగాల్ అసెంబ్లీ ఈనెల 19న తీర్మానం చేసింది. టీఎంసీ శాసనసభ్యులు ఫిర్హాద్ హకీమ్, సుబ్రతా ముఖర్జీ ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. అసెంబ్లీలో మెజార్టీ ద్వారా తీర్మానం ఆమోదించుకున్నా తన మంత్రులు, నాయకులు, మేనల్లుడు అభిషేక్ బెనర్జీల అవినీతి, కుంభకోణాలపై ఆమె ప్రజలకు జవాబు చెప్పక తప్పదు. మెజార్టీని అండగా చూసుకుని 169వ నిబంధన కింద సీబీఐ, ఈడీలను నిషేధిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం దేశ

దశాబ్దాల పాటు విపక్షంలో ఉన్న మమతా బెనర్జీ అప్పట్లో వామపక్ష సర్కారుపై ఎంత తీవ్రంగా ధ్వజమెత్తేవారో, ప్రజలను, పార్టీ కార్యకర్తలు, నాయకులను ఎంత రెచ్చగొట్టేవారో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నాటి వామపక్ష ముఖ్యమంత్రులు జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్యలపై ఆమె దుమ్మెత్తి పోసేవారు. కానీ అధికారం ఆమె చేతికి వచ్చాక వైఖరి పూర్తిగా మారిపోయింది. తనకు వ్యతిరేకంగా ఎవరూ ఏమీ మాట్లాడరాదని, విపక్షాలు సైతం చూస్తూ ఉండి పోవాలని భావిస్తున్నారు. చట్ట వ్యతిరేకంగా ఎవరినీ అదుపులోకి తీసుకోరాదని, అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలకతా హైకోర్టు ఆదేశించడం గమనార్హం.

గోపరాజు విశ్వేశ్వరప్రసాద్



మమత

# మెందుకు?



బీజేపీ కార్యకర్తలపై
పోలీసుల లాఠీచార్జ్

చరిత్రలో ఇదే ప్రథమమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ తీర్మానానికి తెరవెనుక అనేక కారణాలు ఉన్నాయి. చాలామంది టీఎంసీ నాయకులు, మంత్రులు పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయారు. దీంతో ఎప్పుడు దాడులు జరుగతాయోనన్న భయంతో ముందు జాగ్రత్తగా మమత అసెంబ్లీ చేత తీర్మానం చేయించారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మమత మంత్రివర్గంలోని పార్థ ఛటర్జీ పాఠశాల టీచర్ల నియామకంలో అవినీతి ఆరోపణలతో అరెస్టయ్యారు. పశువుల అక్రమ రవాణా వ్యవహారంలో అనుబ్రత మోండల్ అనే మరో టీఎంసీ నాయకుడు కటకటాలు లెక్కిస్తున్నారు. మమత మేనల్లుడు, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లోని డైమండ్ హార్బర్ పార్లమెంటు సభ్యుడు అభిషేక్ బెనర్జీ బొగ్గు అవినీతిలో పీకల్లోతుల్లో కూరుకుపోయారు. ఇందుకు సంబంధించి అభిషేక్‌ను ఈడీ ఇంతకు ముందు ప్రశ్నించింది. ఇదే కేసుకు సంబంధించి అభిషేక్ భార్య, మేనకోడలును కూడా ఈడీ ప్రశ్నించింది. ప్రస్తుతం అభిషేక్ ఇటు పార్టీలో, అటు ప్రభుత్వంలో మమత తరపున వ్యవహారాలను చక్కబెడుతున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో చక్రం తిప్పుతున్నారు. శారదా చిట్ ఫండ్ కేసులో గతంలో టీఎంసీ నాయకులు కొందరు అరెస్టయ్యారు. మమతగానీ, టీఎంసీగానీ సీబీఐ, ఈడీలకు ఎందుకు అంతగా భయపడుతన్నారో అర్థం కావడం లేదు. నిజానికి వారు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుంటే నిర్భయంగా దర్యాప్తు సంస్థ ముందుకు హాజరు కావచ్చు. తమ నిజాయతీని, నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవచ్చు. దర్యాప్తు సంస్థలే అంతిమ న్యాయనిర్ణేతలు కాదు. వీటిపైన న్యాయస్థానాలు ఉన్నాయి. హైకోర్టు, సుప్రీంకోర్టు వంటి అత్యున్నత సంస్థలు ఉన్నాయి. వీటిని విస్మరించి సీబీఐ, ఈడీలపై నిషేధం విధించడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న ఉత్పన్నమవ్వక మానదు. 2018లో నాటి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా ఇలానే వ్యవహరించి అప్రతిష్టపాలైంది. సీబీఐకి గల 'సాధారణ అనుమతి'ని బాబు ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఢిల్లీ స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్ చట్టం కింద ఏర్పాటైన సీబీఐ రాష్ట్రాలకు సంబంధించిన కేసులను తనంతట తాను దర్యాప్తు చేయదు. రాష్ట్ర ప్రభుత్వం కోరితేనే దర్యాప్తు చేస్తుంది. 2019లో శారదా చిట్స్ అవినీతి వ్యవహారానికి సంబంధించి నాటి కోల్‌కతా పోలీసు కమిషనర్‌ను విచారించకుండా మమత సర్కారు అడ్డుపడగా సర్వోన్నత న్యాయస్థానం అడ్డుకున్న విషయం విదితమే. తాజాగా దర్యాప్తునకు సంబంధించి ఈడీకి గల అధికారాలపై సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా సోదాలు, అరెస్టులు, పత్రాలు స్వాధీనం చేసుకునే అధికారం ఈడీకి ఉందని జూలై 27న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. కేంద్ర మాజీ హోంమంత్రి పి.చిదంబరం కుమారుడు, శివగంగ ఎంపీ అయిన కార్తీ చిదంబరం దాఖలు చేసిన ఓ కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఈ తీర్పునిచ్చింది. పరిస్థితులు ఇంత స్పష్టంగా ఉన్న తరవాత కూడా తమకున్న మెజార్టీ దన్నుగా మమత అసెంబ్లీలో సీబీఐ, ఈడీలపై తీర్మానం చేయడం ఆమె అపరిపక్వతకు అద్దం పడుతోంది.

మూకుమ్మడి మెజార్టీ కారణంగా అయినదానికీ, కానిదానికీ అసెంబ్లీలో తీర్మానాలు చేయడం మమతకు కొత్తేమీ కాదు. అంతర్జాతీయ సరిహద్దుల నుంచి 15 కిలోమీటర్ల వరకు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకునే, విచారించే, సోదాలు జరిపే అధికారం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) – సరిహద్దు భద్రతాదళానికి గతంలో ఉండేది. గత కొంతకాలంగా అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉగ్రవాద కార్యకలాపాలు, చొరబాట్లు పెరిగిన నేపథ్యంలో దానిని 15 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు పెంచుతూ కేంద్రం ఇంతకుముందు నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో సరిహద్దులు గల పంజాబ్, బెంగాల్, అసోంలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. దీనిని పంజాబ్, అసోం సర్కార్లు ఆమోదించగా, బెంగాల్ ప్రభుత్వం వ్యతిరేకించడం గమనార్హం. ఈ నిర్ణయం రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమే అంటూ దీనికి వ్యతిరేకంగా బెంగాల్ అసెంబ్లీ గత ఏడాది నవంబరు 16న తీర్మానం ఆమోదించడం గమనార్హం.

పంజాబ్, బెంగాల్, అసోం సరిహద్దులు ఎంత సున్నితమైనవో ఆమెకు తెలియనిది కాదు. దీన్ని కూడా రాజకీయం చేయడం సీనియర్ నాయకురాలైన మమతకు తగదు. గతంలో జాతీయ పౌరపట్టిక, సిటిజన్‌షిప్ ఎమెండ్‌మెంట్ యాక్ట్, పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), బీజేపీ అధికార ప్రతినిధి నుపుర్‌శర్మ వ్యాఖ్యలపైనా మమతా బెనర్జీ వ్యవహరించిన తీరు వెగటు పుట్టించింది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు సహజంగా గవర్నర్ కులపతిగా వ్యవహరిస్తారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సంప్రదాయం. కానీ గవర్నరుకు గల ఆ హోదాను తొలగిస్తూ ఈ ఏడాది జూన్ 13న బెంగాల్ అసెంబ్లీ తీర్మానం ఆమోదించడం గమనార్హం. తన చర్యల ద్వారా తాను చక్రవర్తినని, తనకు ఎదురు ఉండకూడ దని మమత భావిస్తున్నట్లు కనపడుతుంది. తాను ప్రజాస్వామ్య దేశంలో ఉన్నట్లు ఆమె భావించడం లేదు. కానీ ఏదో ఒకరోజున తనను నేలపై నడిపించే శక్తి ప్రజలకు ఉందన్న వాస్తవాన్ని మమత గ్రహించడం లేదు.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**




తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బలమైన వ్యూహకర్త. రాజకీయంగా ప్రజలను ఎలా తనవైపు తిప్పుకోవాలో, ఎన్నికల సమయంలో వారిని ఎలా సమ్మోహితులను చేయాలో ఆయనలా వేరెవరికి తెలియదని రాజకీయ విశ్లేషకులే చెబుతుంటారు. ఇప్పటికే రెండుసార్లు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించిన ఆయన మూడవసారి కూడా అధికారపగ్గాలు చేపట్టేందుకు ఎత్తులు వేస్తున్నారు. దానికి తోడు మరో రాజకీయ వ్యూహకర్తను నియమించుకున్నారు. ఆయనే పీకే అలియస్ ప్రశాంత్ కిషోర్. కానీ, ఉన్నట్టుండి పీకే బృందం సేవలు ఇక చాలని కేసీఆర్ చెప్పారని, వారి మధ్య గల ఒప్పందం కూడా రద్దయిందని బలంగా వినిపిస్తోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులే అందుకు కారణాలనే వాదనలు వినిపిస్తున్నాయి. కేసీఆర్ పరపతి నానాటికి తగ్గిపోతోందని, నియోజకవర్గాల స్థాయిలో ఆయన పట్ల అసంతృప్తి తీవ్ర స్థాయిలో ఉందని పీకే బృందం సర్వేలో తేలిందంటున్నారు. దాంతో అసహనానికి గురైన కేసీఆర్ పీకేకు కటీఫ్ చెప్పారంటున్నారు.

కొంతకాలంగా ప్రశాంత్ కిషోర్ బృందం టీఆర్ఎస్ కోసం పని చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు సర్వేలు నిర్వహించి, ఎప్పటికప్పుడు కేసీఆర్‌కు నివేదికలు ఇస్తోంది. 40 బృందాలు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ సర్వే నిర్వహించి నివేదికలు రూపొందించాయని సమాచారం. అయితే ఆ బృందాలు ఇస్తున్న నివేదికలపై కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారట. అందుకే ఆయన పీకే సేవలను వద్దనుకుంటున్నారని చెబుతున్నారు. మరోవంక, ఆ నివేదికలపై పార్టీ నేతల నుంచి కూడా కేసీఆర్‌కు ఫిర్యాదులు వెళ్లాయట. బృందప్రతినిధులు కొందరు నియోజకవర్గంలోని నేతలతో కుమ్మక్కై కావాలనే తప్పుడు నివేదికలు ఇచ్చారని కొందరు ఎమ్మెల్యేలు ఆరోపించారని చెబుతున్నారు. పార్టీ నేతల నుంచి వస్తున్న ఫిర్యా దులు, తనకు ప్రశాంత్ బృందం నుంచి అందుతున్న నివేదికలపై గుర్రుగా ఉన్న కేసీఆర్ ఇక వారి సేవలు వద్దనే నిర్ణయానికి వచ్చారంటున్నారు. దాంతో నెల రోజులుగా మునుగోడులో తిరుగుతున్న బృందాలు వెనక్కి వచ్చేశాయని, ఆ బృందాలను ఆంధ్రప్రదేశ్‌కు పంపారని తెలుస్తోంది. పీకే బృందం 2024 ఎన్నికల్లో ఏపీలో వైసీపీ గెలుపు కోసం పని చేస్తోంది. అందుకే ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఐప్యాక్ కార్యాలయాన్ని కూడా ఏపీకి తరలించనున్నారని తెలుస్తోంది.

తెలంగాణలో ప్రధానంగా టీఆర్ఎస్‌లో అదుగో పీకే, ఇదుగో పీకే బృందం, అవిగో సర్వేలు, నివేదికలను బట్టే టికెట్లు... అన్నట్టుగా ప్రచారం జరిగింది. దానికి తోడు, ప్రశాంత్ కిషోర్ తనకు చిరకాల స్నేహితుడని, టీఆర్ఎస్‌కు ఉచితంగా సేవలు అందిస్తున్నారని కేసీఆర్ ఓ సందర్భంలో చెప్పుకున్నారు. దాంతో పీకే కూడా కొంతకాలం హల్‌చల్ చేశారు. ప్రాజెక్టులు సందర్శించారు. తరచూ ప్రగతి భవన్‌లో కనిపించేవారు. ఎటు చూసినా అతని గురించే చర్చ జరిగేది. అలాంటి ఆయనకు ఇప్పుడు కేసీఆర్ తనను కలిసేందుకు సమయం కూడా కేటాయించడం లేదట. పీకేకు కూడా కేసీఆర్ అంటే ఏమిటో తెలిసొచ్చిందంటున్నారు. అందుకే ఆయన బృందం ఏపీకి తరలిపోయి, అక్కడ జగన్మోహన్‌రెడ్డి కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని చెప్పుకుంటున్నారు.

ఇలా ఉండగా, పీకే బృందం సర్వేలను నిలిపివేసిందనే సమాచారంతో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు సంబరాలు చేసుకుంటున్నారట. వచ్చే ఎన్నికల్లో మెజార్టీ సిట్టింగులను మార్చాలని పీకే బృందం కేసీఆర్‌కు నివేదిక ఇచ్చిందని గతంలో వార్తలు వచ్చాయి. ఆ నివేదికల ఆధారంగానే టికెట్లు కేటాయిస్తారనే ప్రచారంతో ఎమ్మెల్యేలు దిగాలు పడ్డారు. తమ గురించి పీకే బృందం ఎలాంటి నివేదిక ఇస్తుందోనని ఆందోళన చెందారు. ఇప్పుడు ఆ బెంగ తీరినట్లయిందట.

**బీజేపీలో సరికొత్త ఉత్సాహం..**

టీఆర్ఎస్ పరిస్థితి ఇలా ఉంటే.. భారతీయ జనతా పార్టీ మంచి జోష్‌లో ఉంది. ఈసారి ఎలాగైనా అధికార పీఠం దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతూ వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. గతంలో కంటే బాగా పుంజుకుంటూ అధికారమే లక్ష్యంగా కొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగానే రాష్ట్ర నాయకులతో పాటు జాతీయ స్థాయి నేతలు తరచూ పర్యటించడంతో క్షేత్రస్థాయిలో మంచి స్పందన వస్తోంది.

ముఖ్యమంత్రి కేసీఆర్ వర్సస్ కేంద్రం అన్నట్లుగా మారిన పరిస్థితులు రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలను మార్చేస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీ సంస్థాగతంగా బలోపేతమవుతూ వచ్చే ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేయడం కోసం అధిష్ఠానం కేంద్ర మంత్రులను రంగంలోకి దించింది. ఇప్పటికే పార్టీ అనుబంధ సంస్థల నేతలు ఎంపిక చేసిన ప్రాంతాల్లో తమకు అప్పగించిన బాధ్యతల అమలులో నిమగ్నమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల కంటే ముందుగానే తెలంగాణ శాసనసభకు షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగనుండడంతో నేతలు ముందుగా వాటిపై దృష్టి పెట్టారు. గత జూలైలో హైదరాబాద్‌లో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగినప్పుడు, కేంద్ర

సుజాత గోపగోని, 6302164068



# ఉద్వాసన

మంత్రులు రాష్ట్రంలో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, వాటి అమలు తీరును సమీక్షించాలని నాయకత్వం నిర్దేశించింది.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలో పార్టీ వ్యవహారాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నాలుగు నెలల వ్యవధిలో మూడుసార్లు రాష్ట్ర పర్యటనకు రాగా, మరో 18 మంది కేంద్ర మంత్రులు వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. వీరిలో 10 మంది తమకు కేటాయించిన లోక్‌సభ నియోజక వర్గాల్లో రెండు, మూడు రోజులపాటు పర్యటించారు. పార్లమెంటు ప్రవాస్ యోజన రెండో విడతలో భాగంగా ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, బీఎల్ వర్మ ఇప్పటికే రాష్ట్రానికి వచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్రకు మద్దతుగా ఇప్పటిదాకా 18 మంది కేంద్ర మంత్రులు హాజరయ్యారు. రానున్న 15 రోజుల వ్యవధిలో మరో ఏడుగురు కేంద్ర మంత్రులు రాష్ట్రానికి రానున్నారు. వారు పార్టీ నాయకులు, శ్రేణులతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతోనూ భేటీ అవుతారు..

**మునుగోడుపై బీజేపీ ప్రత్యేక దృష్టి**

మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలో విజయం సాధించడం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర వేయవచ్చని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో అధికార టీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల దిశగా అడుగులు వేస్తున్న సమయంలో బీజేపీ నేతలు ప్రతి వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలు మునుగోడు చుట్టే తిరుగుతున్నాయి. ఉప ఎన్నిక కోసం బీజేపీ అధిష్ఠానం సారథ్య సంఘం (స్టీరింగ్ కమిటీ) తరచూ సమావేశమవుతూ ప్రచార వ్యూహాలు రూపొందిస్తోంది. దసరా తర్వాత మునుగోడు నియోజకవర్గంలో 'గడప గడపకు బీజేపీ, కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో పాదయాత్ర ద్వారా ఓటర్లను పలకరించనున్నారు. మునుగోడులో రాజకీయ సమీకరణలు వేగంగా మారిపోతున్నాయి. బీజేపీలోకి వలసలు కొనసాగు తున్నాయి. మంత్రి జగదీశ్ రెడ్డి వెంట రోజంతా తిరుగుతున్న టీఆర్ఎస్ నాయకులు రాత్రికి రాత్రే జెండా మార్చేస్తున్నారని చెబుతున్నారు. ఈ పరిణామా లతో రోజురోజుకు బీజేపీలో జోష్ పెరుగుతుండగా, అధికార పార్టీలో కలవరం కనిపిస్తోంది.

మునుగోడుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్న కేసీఆర్ కూడా పార్టీ గెలుపు అవకాశాలపై ఆందోళన చెందుతున్నారని తెలు స్తోంది. పార్టీ పరిస్థితి నానాటికి దిగజారు తుందన్న సర్వే నివేదికలతో ఉప ఎన్నిక బాధ్యతలు చూస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డిపై సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం. మునుగోడు నియోజకవర్గం హైదరాబాద్‌కు దగ్గరలో ఉంటుంది. దానికి సంబంధించి 40 నుంచి 50 వేల మంది ఓటర్లు హైదరాబాద్‌లో ఉంటారు. ఈ ఓటర్లను రాబట్టేయత్నంలో జిల్లా టీఆర్ఎస్ నేతలు పూర్తిగా విఫలమయ్యారనే భావనలో కేసీఆర్ ఉన్నా రంటున్నారు.

అటు, హైదరాబాద్‌లో ఉంటున్న మునుగోడు ఓటర్ల కోసమే కొన్ని రోజుల క్రితం అవుటర్ రింగ్ రోడ్డు సమీపంలో బీజేపీ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించగా, దానికి పెద్ద సంఖ్యలో ఓటర్లు హాజరయ్యారని తెలుస్తోంది. ఆ సమావేశానికి సంబంధించిన వివరాలను నిఘావిభాగం కేసీఆర్‌కు నివేదించగా, 'అలాంటి సమావేశం మీరెందుకు పెట్టలేదు?' అని మంత్రి జగదీశ్‌రెడ్డిని నిలదీసినట్లు తెలుస్తోంది. ఉప ఎన్నికలో ప్రతి ఓటు కీలకమైనప్పుడు, వేలాది మంది వలస ఓటర్ల విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని కూడా ప్రశ్నించారట. మునుగోడులో రాజకీయ సమీకరణలు మారిపోతుండటంతో స్థానిక నేతల తీరుపై గుర్రుగా ఉన్న ఆయన క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు నివేదించాలని నిఘా బృందాలను ఆదేశించారని సమాచారం.

**ఎంఐఎం వైఖరి ఏమిటి?**

ఓవైపు టీఆర్ఎస్‌ను మునుగోడు తలనొప్పి వేధిస్తుంటే ఎంఐఎం నుంచి కూడా మరో షాక్ తగిలినట్లు సమాచారం. ఈ మిత్రపక్షం ఇప్పుడు టీఆర్ఎస్‌కు కటీఫ్ చెప్పిందన్న వార్త వైరల్ అవుతోంది. హైదరాబాద్ పాతబస్తీలో తమ స్థానాలను కాపాడుకునేలా ఎంఐఎం ఆ పార్టీతో అవగాహనతో ముందుకు వెళుతోంది. దానితో కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందం మేరకు టీఆర్ఎస్ పాతబస్తీలో పోటీకి దిగడంలేదు. ఎంఐఎం కూడా పాతబస్తీ మినహా ఎక్కడా పోటీ చేయడం లేదు. ఎంఐఎంకు ఓ వర్గం ఓట్లు గంపగుత్తగా పడతాయన్న ప్రచారం ఉంది. దీంతో, ఇరు పక్షాలు పరస్పరం సహకరించుకుంటూ సాగుతున్నాయి. అలాంటప్పుడు ఆ పార్టీ కారు పార్టీకి ఎందుకు దూరమవుతుంది? అనే సందేహం కలగవచ్చు. గతంలో లోక్‌సభ ఎన్నికల్లో పలు రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేసి, అనూహ్యంగా కొన్ని సీట్లను గెలుచుకుంది. తమ పట్టు ఉన్న హైదరాబాద్‌లో టీఆర్ఎస్‌కు ఎందుకు మద్దతు ఇవ్వాలన్నది ఆ పార్టీ ముఖ్యుల ఆలోచనగా తెలుస్తోంది. ఈసారి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ పోటీ చేయాలని ఎంఐఎం నిర్ణయించిందని సమాచారం. అందుకే టీఆర్ఎస్‌తో గల స్నేహ బంధాన్ని వదులుకోవాలని నిర్ణయించి నట్లు సమాచారం. ఈ పరిణామాలు కూడా కేసీఆర్‌కు కలసిరాని అంశంగా చెప్పుకుంటున్నారు.



వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# ఏపీకీ పాకిన జిహాద్ ముఠాలు

తెలుగు రాష్ట్రాల్లో పీఎఫ్ఐ ముఠా అరెస్టులు, వెల్లడించిన సమాచారంతో శాంతిభద్రతలపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కేవలం హైదరాబాద్‌కే పరిమితమైన వేర్పాటువాద ఉగ్రవాదం ఉనికి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కూ పాకింది. దీనికంటే ఆందోళన చెందాల్సిన విషయం ఏమిటంటే, ఉగ్రవాదులను అణచివేయాల్సిన రాష్ట్ర పోలీసులు చూసీ చూడనట్లు వదిలేయడం. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లు సోదాలు చేసి నిందితులను పట్టుకోకుంటే అసలు ఈ అంశం గురించి ఎవరికీ తెలిసేదే కాదు. తెలిసినా పోలీసులను కట్టడి చేసే శక్తులు ప్రభుత్వాల్లో ఉన్నాయి. ఏడెనిమిది నెలల క్రితం ఉగ్రవాదుల ఉనికి రాయలసీమలో కనిపించినా ఉప ముఖ్యమంత్రి సహా కొందరు ఎమ్మెల్యేలు దర్యాప్తును ముందుకు సాగనీయలేదు. పోలీసుల అదుపులో ఉన్న నిందితులు ఉగ్రవాద చర్యలకు శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిసినా వారిపై చిన్న చిన్న కేసులు నమోదు చేసి వదిలేశారు. అంతెందుకు నాలుగేళ్ల క్రితం గుంటూరు పోలీసు స్టేషన్‌పై దాడి చేసిన ముస్లిం యువతను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకుంటే, నిందితులు నిరుద్యోగులని, ఏమీ తెలియని వారని చెప్పి వత్తిడి తెచ్చి బయటకు తీసుకువచ్చిన పర్యవసానం ఇది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ముందస్తు జాగ్రత్తతో సోదాలు చేయబట్టి తెలిసింది లేకుంటే పెద్ద ప్రమాదాలు జరిగి భారీగా ప్రాణ, ఆస్తినష్టాలు సంభవించేవి.

**దాడులు.. అరెస్టులు**

అతివాద ఇస్లామిక్ సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోందన్న ఆరోపణలతో ఎన్ఐఏ, ఈడీ బృందాలు తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో దాని కార్యాలయాలు, ఆ సంస్థ సభ్యుల ఇళ్లపై దాడులు చేపట్టడమే ప్రజలలో ఇంతటి ఆందోళనకు కారణం. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఉగ్రవాద శిక్షణ శిబిరాల నిర్వహణ, ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడడం, నిషేధిత సంస్థల్లో చేరేలా ప్రజలను ప్రోత్సహించడం వంటి అభియోగాలతో 98 చోట్ల దాడులు నిర్వహించి 109 మందిని ఆ బృందాలు అరెస్టు చేయగా వారిలో ఆంధ్రప్రదేశ్ నుంచి అయిదుగురు ఉన్నారు. ఈ సోదాల్లో పలు పత్రాలను, ఆయుధాలను, ఇస్లామిక్ ఉగ్రవాద సాహిత్యాన్ని, కంప్యూటర్లను, లాప్‌టాప్‌లను, ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

**ఓటుబ్యాంకు రాజకీయం ప్రమాదం**

ఆంధ్రప్రదేశ్‌లో ఓటుబ్యాంకు రాజకీయాలు అతివాద సంస్థలకు మద్దతిచ్చేలా సాగుతున్నాయి. హిందూయేతర మతాల మద్దతుకోసం, వారి ఓట్ల కోసం ఎంతో ప్రేమను కురిపిస్తున్నాయి. వారిని సంతృప్తిపరచేందుకు బీజేపీ మినహా అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి. ఓట్ల శాతం పెంచుకునేందుకు పలు దేవాలయాల భవన సముదాయాల్లో వీరికి దుకాణాలు, శ్రీశైలం వంటి ఆలయ పరిసరాల్లో పీఎంఏవై ఇళ్లు కేటాయించారు. పార్టీలిచ్చిన ఈ ప్రోత్సాహంతో హిందూయేతర మతాలు మత ప్రచారం, మత మార్పిడులపై దూకుడును ప్రదర్శించారు. హిందూ ధర్మాన్ని అవమానించడం, హిందూ ఆలయాలను, విగ్రహాలను ధ్వంసం చేయడం, హిందువుల ధర్మం, సంస్కృతిని అవమానపరచి రెచ్చగొట్టడం, అనుమతి లేకుండా అన్యమత ప్రార్థనా మందిరాలు నిర్మించడం, అడ్డువచ్చినవారిపై దాడులకు దిగడం, అక్రమ గోవధకు ప్రయత్నం, హిందువులను ఊచకోత కోసిన టిప్పుసుల్తాన్ విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నించడం వంటివి చేశారు. చర్చిలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించి, వినాయక చవితి మండపాలపై ఆంక్షలు విధించింది. ఈ అన్ని కార్యక్రమాలను అడ్డుకోవాల్సిన ప్రభుత్వాలు చూసి చూడనట్లు వదిలేస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహాన్ని పీఎఫ్ఐ తన కార్యకలాపాలకు అన్ని విధాల అనుకూలంగా ఉన్నట్లు భావించింది. రాయలసీమలో ముస్లింల జనాభా ఎక్కువ కాబట్టి అక్కడ ఆశ్రయం పొందింది. స్థానిక యువతకు స్వయం ఉపాధి, శారీరక శిక్షణ ఇస్తున్నట్లు నటిస్తూ వారికి ఉగ్రవాద కార్యకలాపాల్లో తర్ఫీదు ఇచ్చింది. ఆత్మకూరులో అనుమతి లేని మసీదు నిర్మాణాన్ని ఆపడానికి ప్రయత్నించిన బీజేపీ నాయకుడిపై ఈ ఉగ్రవాద శిక్షణ తీసుకున్నవారు దాడికి దిగారని పోలీసు విచారణలో తేలింది. కర్నూలు జిల్లా ఎస్పి ఈ విషయాన్ని విలేకరులకు చెప్పినా దర్యాప్తు ముందుకు వెళ్లలేదు. నిందితులను వదిలేయడానికి కడప ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాషా, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సహకరించినట్లు బీజేపీ ఆరోపించింది. వీటన్నిటికీ ఓటుబ్యాంకు రాజకీయాలే కారణం. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం అతివాదులకు, వేర్పాటువాదులకు ప్రోత్సాహం ఇస్తే అది ఆ ప్రభుత్వం మెడకే చుట్టుకుంటుందని, పూర్వం జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన దాడులను బట్టి తెలుసుకోవచ్చు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ అదే పరిస్థితి నెలకొంది. వేర్పాటువాదులు, అతివాదులు ఏ మతం, కులం వారైనా వారు సంఘద్రోహులే. వారిని కట్టడి చేయకుంటే సమస్యలు తప్పవు. వారంతా ఫలానా మతం, కులం వారని, వారిని శిక్షిస్తే ఆయా వర్గాల ఓట్లు పోతాయని భావించడం వల్లే ఈ పరిస్థితి. పైగా ఆ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలే నిందితులను రక్షిస్తుంటే ఇక ప్రజాస్వామ్యం, శాంతిభద్రతలు ఏ రకంగా అమలౌతాయి? ★





**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్



74 వసంతాల జాగృతి 1948 -2021)

జాగృతి

జాతీయ తెలుగు వారపత్రిక

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

ఇంకా... శుభకార్యాలకు వెళ్లినప్పుడు వస్తువో,
ధనమో ఇస్తుంటాం.. దానికి బదులుగా
జాగృతి వార్షిక చందాను కానుకగా ఇద్దాం..

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో పంపుటకు కిందనున్న క్యు.ఆర్. కోడ్‌లను
మీ మొబైల్‌తో స్కాన్ చేయండి.. లేదా లింక్ ద్వారా చందా చెల్లించండి!

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

## ❄ పౌరాణికం ❄

రామాయణ విశిష్టతను ఎంత చెప్పుకున్నప్పటికీ ఇంకా ఎంతో మిగిలే ఉంటుంది. అందుకు సూత్రధారి శ్రీరాముడు, ఆయన చుట్టూ అల్లుకున్న పాత్రలు అనడంలో సందేహంలేదు. దుష్టశిక్షణ శిష్ట రక్షణ కోసం అవతరించిన శ్రీరాముడు అనంతర యుగాలకు ఆదర్శమూర్తిగా నిలిచాడు. ఉత్తమ పాలకులకు, మానవులకు ఉండవలసిన లక్షణాలతో విరాజిల్లాడు. ఒక్క మాటలో చెప్పాలంటే.. మంచి పరిపాలన గల ప్రాంతాలను రామరాజ్యంతో పోల్చడంలోనే ఆయన ఘనత వ్యక్తమవుతుంది. ఒక అద్భుత కావ్యాన్ని రాయాలని సంకల్పించిన వాల్మీకి మహర్షి, అటుగా వచ్చిన నారద మహర్షితో 'ఈ లోకంలో గుణవంతుడు, వీరుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యవాది, దృఢవ్రతుడు ఎవరైన ఉన్నారా' అని ప్రశ్నించగా, ఇక్ష్వాక వంశీయుడు రామునిలో ఆ శుభలక్షణాలు ఉన్నాయని సూచించాడట.

దశావతారాల్లో ఏడవది అయిన రామావతారం వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యం అలా విశేష ప్రాచుర్యం పొందింది. సనకసనందనుల శాపకారణంగా జయవిజయులు కృతయగంలో హిరణ్యాక్ష హిరణ్యకశిప సోదరులుగా పుట్టి విష్ణువు చేతిలో హతులైన తరువాత మరుజన్మలో రావణ కుంభకర్ణులుగా పుట్టారు.

దానవుల ఆగడాలు పెచ్చు పెరిగిపోతున్నాయి. దుష్టసంహారానికి సమయం ఆసన్నమైంది. శ్రీమహావిష్ణువు రాముడిగా, తన తల్పం ఆదిశేషువు, శంఖచక్రాలు సోదరులు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులనే సోదరులుగా దశరథ మహారాజుకు జన్మించారు. భూజానిగా (సీత) అవతరించిన శ్రీమహాలక్ష్మి జనక మహారాజు పుత్రికగా పెరుగుతోంది. దేవతా గణాలు వానరులుగా ఉద్భవించారు.

విశ్వామిత్రుడు తన యాగ సంరక్షణకు దశరథ తనయుల సహాయాన్ని అర్థించడం ద్వారా దానవ సంహారానికి నాంది పలికారు. రాక్షస సంహారం, సీతారాముల కల్యాణం ద్వారా లోకకల్యాణానికి ఆ మహర్షి పూనుకున్నాడు. తనకు తెలిసిన అస్త్రవిద్యలన్నింటిని రాముడికి ఉపదేశించి అస్త్రవిద్యా కోవిదుణ్ణిగా చేయవలసిన బాధ్యత తనదిగా గుర్తించాడు. రఘునందనలు తమ కులగురువు వశిష్ఠుడి వద్ద అభ్యసించిన లౌకిక విద్యలతో పాటు రాక్షస సమూహాన్ని ఎదుర్కొనేందుకు ధనుర్విద్య, అస్త్రశస్త్ర ప్రయోగమర్మాలు తెలియవలసి ఉంది. అందుకు విశ్వామిత్రుడు సమర్థుడు. ఆ సంగతి వశిష్ఠ మహర్షికీ తెలుసు. అందుకే యాగరక్షణకు కుమారులను పంపడానికి వెనుకాడుతున్న దశరథుడికి నచ్చచెప్పాడు. ఆ నేపథ్యంలోనే ఆ రాజర్షి రామలక్ష్మణులకు అమోఘమైన అస్త్రశస్త్ర విద్యలను ధారపోశాడు. యాగం నిర్విఘ్నంగా పరిసమాప్తమైంది. యజ్ఞకుండం నుంచి దివ్యకాంతులీనుతూ వచ్చిన అర్ధచంద్రాకారం మొనగల బాణాన్ని చూపి 'రామా! అది నీ బాణం. 'రామబాణం' అని పేరొందుతుంది. శత్రువు కంఠం నరికి తిరిగి నీ చేతికి వస్తుంది!' అని అందించాడు. 'నీ విశాల నయనారవిందాలు శాంతిచంద్రికలు వెదజల్లుతూ నా ఆశ్రమాన్ని శాంతి నిలయంగా చేయగా నీవు శాంతరాముడివి, సుందర రాముడివి. నీకు గురువునని అనిపించుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది!' అన్న మహర్షి మాటలకు 'గురుదేవా! మీ కృపకు పాత్రుడనైన నేను ధన్యుణ్ణి!' వినయంగా పలికాడు రాముడు.

గురువు,పెద్దల ఆజ్ఞను పాటించడమే తప్ప కారణాలు ప్రశ్నించని వినయశీలి రాముడు. అందుకే, తన వెంట రమ్మన్నట్లుగా మిథిలానగరం దారిపట్టిన విశ్వామిత్రుడిని తమ్ముడు సహా అనుసరించారు. గౌతమాశ్రమం మీదుగా వెళుతుండగా రాముడి పాదం తగిలిన ఒక బండరాయి నాతి(అహల్య)గా మారింది. 'రామచంద్రా! నీ పాద స్పర్శతో నా సతి శాపం తీరింది. నీవు పావన రాముడివి!' అని గౌతమమహర్షి శ్లాఘించగా, 'సమయం అనుకూలించిన ఆమెకు శాపవిమోచనమైంది తప్ప అందులో నా ఘనత ఏముంది?' అన్నట్లుగా తలపంకించి నిగర్వి కౌసల్యాసుతుడు.

మిథిలాధిపతి జనక మహారాజు ప్రకటించిన సీతా స్వయంవరానికి హాజరై శివచాపాన్ని అవలీలగా ఎక్కుపెట్టి కల్యాణ రాముడయ్యాడు. శివధనుర్భంగ మహాధ్వని తరంగాలు దిగంతాలకు వ్యాపించి దక్షిణ మహాసముద్రంలో మహేంద్ర పర్వతం మీద తపస్సులో ఉన్న పరశురాముడి చెవికి సోకాయి. అసలే క్షత్రియ జాతిపై ఆగ్రహంతో ఉన్న ఆయనకు ఆ సంఘటన మరింత ఆవేశం తెప్పించింది. మిథిలకు బయలు బయలుదేరగా, అయోధ్య ప్రయాణంలో ఉన్న రాముడు దారిలోనే తారసిల్లాడు. 'హరవిల్లు విరిచావుట. అంతటి ఉన్నతుడవైతే ఈ హరి వింటిని ఎక్కుపెట్టు!' అంటూ తన చేతినున్న

## ఆధ్యాత్మికం

# నిజాయతీ విలువెంత?

### ❄ తాత్త్విక 'కత' ❄

ఒక రాజు ఉండేవాడు. ఆయన దగ్గర పని చేస్తున్న చాలా మంది అధికారులు రాజుతో తమకు ఎంతో అనుబంధం ఉందని, ఆయన కోసం ప్రాణాలర్పిం చేందుకు సిద్ధమని చెప్పేవారు. ఒకరోజు ఒక సాధువు రాజభవనానికి రాగా, రాజు సాదర స్వాగతం పలికి, తన అధికారుల నిజాయతీ గురించి గొప్పగా చెప్పుకొచ్చాడు. ఆయన మాటలు విన్న సాధువు సిబ్బంది నిజాయతీని పరీక్షించాలనుకుని, అందుకు రాజు అనుమతిని పొందాడు.

సాధువు ఒక చిన్న పరీక్ష పెట్టాడు. రాజుగారి ఆయుష్షును పొడిగించి, ఎన్నో సంవత్సరాలు రాజ్యపాలన సాగించేలా యాగం చేయబోతున్నానని, దానికి చాలా పాలు అవసరం కనుక



రాజోద్యోగులంతా తలా గిన్నెడు పాలు తెచ్చి అక్కడ ఉంచిన పెద్ద పాత్రలో చూడకుండా పోయవలసిందిగా కోరాడు. 'ఇదేనా మీరు పెడుతున్న పరీక్షా?' రాజు ఎగతాళిగా నవ్వాడు.

అనంతరం రాజు తన అధికారులందరినీ పిలిచి, ఆ సాధువు చేయబోయే యాగం గురించి చెప్పాడు. ఆ ప్రతిపాదనకు వారంతా హృదయపూర్వకంగా సమ్మతించి అలాగే చేశారు. మరుసటి రోజు ఉదయం చూసేసరికి ఆ పాత్రలో నీళ్లే ఉన్నాయి. విస్తుపోయిన రాజు అధికారులందరినీ పిలిచి విచారించాడు. అందరూ పాలు పోస్తున్నప్పుడు ఒక్కడు నీరు పోస్తే ఏమిటిలే? అని ఎవరికి వారే అనుకుని అందరూ నీళ్లు పోశారని తేలిపోయింది. స్వామి వివేకానంద ఈ కథను చెబుతూ ప్రజల స్వార్థపూరిత మనస్సును ప్రస్తావించారు. కథలోని అధికారుల మాదిరిగానే కాకుండా నిబద్ధతతో వ్యవహరించాలని చెప్పేవారు. ★

# ఆదర్శపురుషుడు అయోధ్య రాముడు

దోర్బల పూర్ణిమాస్వాతి

కోదండాన్ని అందించాడు. రాముడు దానిని అందుకుంటున్నప్పుడే పరశురాముడిలోని విష్ణు అంశ రాముడికి చేరింది. తత్త్వం ఎరిగిన భార్గవరాముడు ‘రఘురామా! ఇకనుంచి క్షత్రియులపై పగ విడిచి ప్రశాంతంగా తపస్సు చేసుకుంటాను. నేను సమర్పించిన కోదండంతో కోదండరాముడివిగా కీర్తిపొందుతావు!’ అంటూ నిష్క్రమించాడు.

పినతల్లి కైకేయి కోరిక మేరకు మనస్ఫూర్తిగా వనవాసానికి బయలుదేరాడు రాముడు. రాజ్యం కన్నా వనవాసమే మిన్న అని పేర్కొన్నాడే కానీ, తన రాజయోగానికి అడ్డుపడ్డారని పినతల్లి కైకేయి, ఆమె ప్రియదాసి మంథరను దూషించలేదు. ఆయన కారణజన్ముడు. అవతార బాధ్యతగా రాక్షస సంహారానికి కానలకు వెళ్లక తప్పదు. ప్రాణప్రదంగా పెంచిన కైక అంతరాత్మలో ఏదో ఒక మూల ఆ భావన తట్టే ఉంటుంది. అందుకే ఆమె భర్త దశరథ మహారాజును అలా కోరరాని వరం కోరి ఉంటుంది. దానిని శిరోధార్యంగా భావించాడు రాముడు.

శ్రీరాముడు నాగరికుల నుంచి ఆటవికుల దాకా ఒకే భావం కలిగి ఉన్నాడు. అందరి అభిమానాన్ని చూరగొన్నాడు. మానవులను, వానరులును, పశు పక్ష్యాదులను సమానంగా ఆదరించి స్నేహభావం ప్రదర్శించాడు. ఈ విషయంలో ఎక్కువ తక్కువలు కనిపించవు. ‘అయోధ్య ఎలాంటిదో నా రాజ్యం కూడా నీకు అలాంటిదే. ఈ రాజ్యం నీది. నీకు సమస్తం సమకూర్చగలను. మమ్ము ఏలుకో రామా’ అన్న శృంగిభేరీ పురాధిపతి గుహుడి ప్రేమకు కరిగి పోయాడు. ‘మిత్రమా! నీ ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు. కాని తండ్రి మాట మేరకు వనవాస దీక్ష స్వీకరించిన నాకు అవన్నీ వద్దు.’ అని మృదువుగా తిరస్కరించాడు.

రావణుడు సీతాపహరణకు పాల్పడిన సమయంలో ఆతని ప్రయత్నాలు అడ్డగించ యత్నించి అసువులు బాసిన జటాయువుకు అంతిమ సంస్కారం నిర్వహించి కృతజ్ఞతను చాటాడు. జటాయువు పరోపకార బుద్ధికి ప్రీతిచెందాడు. ఆ పక్షిరాజు తన తండ్రికి స్నేహితుడని ఎరిగి, దానికి అంతిమ సంస్కారాలు నిర్వహించడం ద్వారా తండ్రికే నిర్వర్తించినట్లు తృప్తిపొందాడు. ఉపకారులకు ప్రత్యుపకారం చేయాలనే సందేశం ఇందులో ఇమిడి ఉంది.

సీతాపహరణతో శ్రీరాముడు సామాన్యుడిలానే కలత చెందాడు. ఆమె జాడ తెలుసుకోవడం ఎలా అని బాధపడ్డాడు. ‘శోకం ధైర్యాన్ని పోగొడుతుందని, దానివల్ల ఎన్నో అనర్థాలకు అవకాశం ఉంటుందని, నీ లాంటి మహాత్ములు దిగులుతో కుంగిపోవడం తగదని లక్ష్మణ, సుగ్రీవ, హనుమ లాంటి వారి సాంత్వన వచనాలతో ఊరట చెందాడు. పిన్నలు చెప్పినప్పటికీ ఆలకించాడు. సాంత్వన చెందాడు. అలా నిరుత్సాహ పడితే భావి కార్యక్రమాలకు



అంతరాయం కలుగుతుందని, దుఃఖం సమస్యలకు పరిష్కారం కాదనే సందేశం ఇచ్చాడు.

‘ఆపదలో ఉన్నవాడు, శరణుకోరినవాడు పగవాడైనా అభయానికి అర్హుడు అన్నది రామతత్త్వం. లంకాధిపతి రావణుడి సోదరుడు విభీషణుడు శ్రీరాముని శరణుకోరినప్పుడు వానర ప్రముఖులు వారించినప్పటికీ అభయం ఇవ్వడంలో రాముడు వెనుకాడలేదు. పైగా ‘శరణుకోరినది విభీషణుడా, సుగ్రీవుడా.. చివరికి రావణుడా? అని కాదు. మిత్ర భావంతో నన్ను ఆశ్రయించిన వారిని నేనెన్నడు వదలను’ అని సమాధానిమిచ్చాడు. రావణ వధానంతరం ఆయనకు అంత్యక్రియలు నిర్వహించే విషయంలోనూ ఉన్నతంగా వ్యవహరించాడు. ‘వ్యక్తులు జీవించి ఉన్నంతవరకే వైరాలు. అనంతరం వాటిని త్యజించాలి. కనుక అతనికి అంత్యక్రియలు చేయి. అతను నీకులానే నాకూ గౌరవనీయుడు’ అని విభీషణుడికి సూచించాడు. ఎన్నో విషయాలలో శ్రీరాముడు శాంతమూర్తి అయినా, యుద్ధరంగంలో మాత్రం అత్యంత భయంకరుడని రామదాసు ‘భండన భీముడార్తజన బాంధవుడు...’ అని కొనియాడాడు.

రాముడు ప్రతిజ్ఞా బద్ధుడు కూడా. రాక్షసుల బారి నుంచి తమను కాపాడాలని వనవాస కాలంలో మునులు చేసిన అభ్యర్థనకు అలాగే అని అభయమిచ్చాడు. అయితే రాక్షసులతో అకారణ వైరం తగదని సీతాదేవి నచ్చచెప్పిచూడగా, తన ప్రాణాన్నైనా విడుస్తానని, అవసరమైతే నిన్ను లక్ష్మణుడినైనా త్యజిస్తాను కానీ ప్రతిజ్ఞను మాత్రం విడువనంటాడు. ‘ఒకే మాట’కు అది ఒక నిదర్శనం. శత్రువులోని ఉన్నతిని గుర్తించి శ్లాఘించగలిగిన విశాల హృదయుడు. ‘కొన్ని బలహీనతలు, లోపాలు లేకపోతే రావణుడు ఎంతో ఉన్నతుడు’ అని ఆతనిని యుద్ధరంగంలో చూసినప్పుడు అనుకున్నాడట. నిజమే అతను అంత గొప్పవాడేనని చెబుతారు. రావణుడిది వైరిభక్తి అని ఆయన తన సతీమణి మండోదరితో జరిపిన సంభాషణను బట్టి తెలుస్తుంది. ‘రాముడు అవతార పురుషుడు. ఇప్పటికే ఆరు అవతారాలు ఎత్తి లోకాన్ని ఉద్ధరిస్తున్న శ్రీమహావిష్ణువు ఇప్పుడు ఈ అవతారంలో వచ్చాడు’ అని మండోదరి అన్నప్పుడు ‘ఆ సంగతి తెలుసు. జానకీ లక్ష్మీదేవి అనీ ఎరుగుదును. అది తెలిసే ఆమెను చెఱపట్టాను. రాముని చేతిలో హతుడనై పరమపదం చేరాలనే ఈ పని చేశాను’ అని సమాధానమిచ్చాడు.

రావణ సంహారం అనివార్యం, అందుకోసమే శ్రీమహావిష్ణువు శ్రీరాముడిగా అవతరించాడనే విషయాన్ని పక్కనపెట్టి ఆలోచిస్తే, కొన్ని బలహీనతలు ఎంతటి బలవంతులనైనా బలహీనపరుస్తాయనే సందేశం రావణ వృత్తాంతంలో దాగి ఉంది.

‘జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ’ అని మాతృదేశభక్తిని ఎలుగెత్తి చాటాడు శ్రీరాముడు. లంకానగరం సౌందర్యాన్ని చూసి మురిసిన లక్ష్మణుడు కొంతకాలం అక్కడ ఉండిపోదామన్నప్పుడు, ఆయన చెప్పిన ఈ హితవాక్యంలో పుట్టినగడ్డ పట్ల మాతృభక్తితో కూడిన ఆరాధనాభావం ఇమిడి ఉంది. ఎవరైనా ఎదురైనప్పుడు నవ్వుతో పలకరించడం సంస్కార మనుకుంటే దానికి స్ఫూర్తి రాముడు. ఎదుటి వారిని ముందుగా పలకరించడం ఆయన సహజ లక్షణం. రాముడు కరుణా సముద్రుడు. ఎవరైనా ఆపదలు చిక్కుకుంటే సంబంధిత కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా బాధపడే వాడట. ‘పౌరాన్ స్వజనవన్నిత్యం కుశలం పరిపృచ్ఛతి’ అన్నట్లు పురప్రజలను స్వజనులుగా భావించి వారి బాగోగులను స్వయంగా అడిగి తెలుసుకునేవాడట. ప్రజల ఇళ్లలో శుభకార్యాలు జరిగితే కన్నతండ్రిలా సంతోషించి కానుకలు పంపేవాడట. అందుకే ఆయన ప్రజారంజకుడయ్యాడు. ధర్మసంరక్షణార్థం, లోకసంరక్షణార్థం అవతరించిన ఆయనను ‘రామ’ అంటే చాలు సమస్త పాపాలు తొలగి, శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ★




మహేంద్రుడు "చూస్తున్నాను" అన్నాడు.

''విష్ణువు అంకంలో ఎవరున్నారో గమనించావా?"

"ఎవరో ఉన్నారు. ఎవరు ఆమె?"

"అమ్మ!"

"ఎవరు ఆ అమ్మ?"

"మేమంతా ఆమె సంతానం!"

"ఇంతకూ ఎవరామె?"

"నింపాదిగా తెలుస్తుంది. ముందు 'వందే మాతరం' అను. వెళ్లిపోదాం."

ఆ తరువాత బ్రహ్మచారి మహేంద్రుడిని మరొక గదిలోనికి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లేసరికి అపురూప సర్వాంగ సంపన్న సర్వాభరణ భూషిత జగద్ధాత్రి మూర్తి విరాజితమై అగుపిస్తోంది.

'ఈ మూర్తి ఎవరిది?' మహేంద్రుడు అడిగాడు.

"అమ్మ!"

"ఎవరు?"

"బాలసూర్య ప్రభాది ఐశ్వర్య అధిష్ఠాత్రి ఈమె! ఈమెకు ప్రణామం చేయి!"

మహేంద్రుడు భక్తిభావంచేత జగద్ధాత్రి రూపిణి మాతృభూమికి ప్రణామం చేశాడు. తరువాత బ్రహ్మచారి అతడికి అంధకారమైన సొరంగం ఒకటి చూపి "ఈ దారి వెంట నడువు" అన్నాడు.

బ్రహ్మచారి మెల్లి మెల్లిగా నడుస్తున్నాడు. మహేంద్రుడు భయభీతచిత్తంతో మెల్లిగా వెనకాల నడుస్తున్నాడు. భూగర్భ అంధకార కోణంలో ఎక్కడ నుండోగాని నన్నటి కాంతిరేఖ ప్రసరించి వెలుగువస్తోంది. ఈ స్వల్ప కాంతిలో ఒక కాళీ మూర్తి అగుపిస్తోంది.

బ్రహ్మచారి "చూచావా? ఇప్పుడు అమ్మ ఏ రూపంలో ఉన్నదో!"

"కాళి!"

''కాళి నగ్నంగా ఉంది. ఇప్పుడు దేశం నలుమూలలా శ్మశానంలా ఉంది. అందుకనే ఆమె కంకాళమాలిని అయి ఉంది. తన శివుడిని తన పాదతలంలోనే ఇముడ్చుకుంది. హా! మాతా!" ఈ మాటలు అంటూ ఉండగా బ్రహ్మచారి కళ్లలో నీళ్లు తిరుగసాగాయి. మహేంద్రుడు "చేతిలో కలీ, కపాలమూ ఎందుకు?" అన్నాడు.

"మేమందరము సంతానులం. అమ్మ చేతులలో అస్త్రం ఉన్నది. ఆమె మాకు దీనిని ప్రసాదించింది! చెప్పు, 'వందేమాతరం' అని!"

"వందేమాతరం!" అని మహేంద్రుడు కాళికి ప్రణామం చేశాడు.

బ్రహ్మచారి "ఈ దారిగుండా రా" అంటూ



రెండవ సొరంగంవైపు తీసుకు వెళ్లాడు. అకస్మాత్తుగా వారికెదురుగా సూర్యోదయకాంతి ప్రసరించసాగింది. నాలుగు పక్కల నుండి మధురస్వరంలో పక్షుల కిలకిలారావాలు వినవస్తున్నాయి. మర్మర ప్రస్తర నిర్మిత ప్రశాంత మందిరం వెనుక సువర్ణ నిర్మిత దశ భుజ ప్రతిమ నవారుణకిరణములలో జ్యోతిర్మయమై మందహాసం చేస్తూ ఉంది.

బ్రహ్మచారి ప్రణామం చేసి “ఈమె అమ్మ! భవిష్యత్తులో అమ్మరూపం ఇలా వుంటుంది. దశభుజాలు దశ దిక్కులా వ్యాపించి వున్నాయి. వాటిలో నానావిధ ఆయుధాలు వున్నాయి. అనేక శక్తులతో ఆమె విరాజిల్లుతూ వుంది. దిక్కుజ...”

చెబుతూ చెబుతూనే ఆయన కంఠం గద్గదమైంది.

“దిక్కుజ... నానా ప్రహారణ ధారిణీ శత్రువిమని, వీరేంద్ర పృష్టవిహారిణి! దక్షిణపువైపు లక్ష్మీభయ రూపిణి. ఎడమవైపు సరస్వతీదేవి! దగ్గర బలవంతు లైన కార్తికేయుడు, కార్యసిద్ధరూపుడైన గణపతి! రా, మనమిద్దరం దేవికి నమస్కారం చేద్దాం.”

ఇద్దరూ చేతులు జోడించి నమస్కరించి ఈ విధంగా ప్రార్థన చేశారు.

“సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధకే
శరణ్యే త్రయంబకే గౌరీ నారాయణి నమోస్తుతే!”

ప్రార్థన అయిన మీదట మహేంద్రుడు అడిగాడు “అమ్మను ఈ రూపం ఎప్పటికి దర్శించగలుగు తాము?”

“ఎప్పుడైతే అమ్మ సంతానం అందరూ ఏకకంఠంతో ఆమెను ఆహ్వానిస్తారో అప్పుడు ఆమె ఇలా ప్రసన్న రూపంలో సాక్షాత్కరిస్తుంది.”

“నా భార్య, పిల్ల ఎక్కడున్నారు?” అనడిగాడు మహేంద్రుడు ఉన్నట్లుండి.

“పద, చూపిస్తాను.”

“వారిని ఒక్క మారుమాత్రం కలుసుకోవాలను కుంటున్నాను. ఆ తరువాత వారిని వదిలి వేస్తాను.”

“ఎందుకోసం వదిలివేయడం?”

“నేనీ మహామంత్రం స్వీకరిస్తాను”

“వారిని ఎక్కడ వదులుతావు?”

మహేంద్రుడు కొద్దిసేపు ఆలోచించి “నా ఇంటిలో ఎవరూ లేరు. నాకు వేరే చోటు కూడా లేదు. ఈ మహామ్మారి సమయంలో ఇంకొక చోటు ఎక్కడ దొరుకుతుంది?” అన్నాడు.

“ఏ రహదారిలో ఇటు వచ్చావో, అలాగే మందిరం బయటకు నడువు. మందిర ద్వారం వద్ద నీ భార్యా సుతులు అగుపిస్తారు. కల్యాణి ఇప్పటివరకు నిరాహారంగా ఉంది. వారు కూర్చుని ఉన్నచోట భోజన సామగ్రి అంతా ఉంది. వారికి భోజనం పెట్టు. నీ ఇష్టం వచ్చినంత సేపు కులాసా కబుర్లు చెప్పు. నేను వీలువెంట నిన్ను తరువాత కలుసుకుంటాను.”

మహేంద్రుడు పూర్వ పరిచితమైన రహదారి వెంట వెళ్లాడు. భూగర్భంలో ఉన్న ఒక గదిలోనికి వెళ్లాడు. అక్కడ జీవానందుడు, భవానందుడు కూర్చుని రూపాయలు లెక్కబెట్టుకుంటున్నారు. ఆ గదిలో బంగారు, వెండి, రాగి, రత్నాలు, ముత్యాలు – రాసులుగా పోసి ఉన్నాయి. సత్యానందుడు ఈ గదిలో ప్రవేశించి ఇలా అన్నాడు.

“జీవానందా! మహేంద్రుడు వచ్చాడు. ఆయన వచ్చిన తరువాత సంతానులకు విశేషమైన శుభం జరుగుతుంది. కారణం, ఆయన రావడంతోటే ఆయనకు సంచితంగా ప్రాప్తించిన ధనమంతా సంతానుల మాతృసేవకు అంకితం అవుతుంది. అయితే మనోవాక్కాయ కర్మలలోను అతడు మాతృభక్తి కలిగివుంటే తప్ప దీక్ష తీసుకోలేదు. మీరందరూ చేతిలోని పనులు అయిపోయిన మీదట అతనికి ఈ భక్తి భావం హృదయంలో పాతుకుపోయేందుకు తగిన పనులు చేయండి. సమయం చూచి అతడిని విష్ణుమండపంలో ప్రవేశపెట్టండి. అతడిని కనిపెట్టి ఉండండి.”

**12**

అనేక కష్టాలు గడిచి మహేంద్రుడు, కల్యాణి తిరిగి కలుసుకోగలిగారు. కల్యాణి ఏడుపుతో గిరగిర చుట్టుకుపోయి దొర్లుతోంది. మహేంద్రుడు కూడా ఏడుస్తున్నాడు. ఎన్నిమార్లు కళ్లు తుడుచుకున్నారో లెక్కలేదు. కన్నీళ్లు ఆపే ఉద్దేశంతో కల్యాణి భోజన విషయం ప్రస్తావించింది. బ్రహ్మచారి అనుచరులు అక్కడ ఉంచి వెళ్లిన భోజన పదార్థాలను కల్యాణి మహేంద్రుని ముందు ఉంచింది. దుర్భిక్షం మూలంగా దేశంలో ఎక్కడా కడుపుకు సరిపడిన తిండిలేదు. దేశంలో పరిస్థితి ఎలా ఉన్నా సంతానులకు భోజన విషయంలో ఏమీ భయం లేదు. ఎందుకంటే ఈ అరణ్యం ఎవరూ జొరబడలేని చోట ఉంది. ఈ అరణ్యంలోని ఫలాలు లెక్కకు మిక్కిలి. సంతానులు ఈ ఫలాలను కోసుకువచ్చి తృప్తిగా ఆరగిస్తున్నారు. అదీగాక సంతానుల బలగంలో మేలుజాతికి చెందిన గేదెలు ఉన్నాయి. వాటి పాలు సంతానులకు ఆహారం. కల్యాణి బలవంతం మీద మహేంద్రుడు ముందు భోజనం చేశాడు. తరువాత కల్యాణి చేసింది. ఆపైన ఇద్దరూ సమాలోచించుకొన సాగారు. “ఇప్పుడు ఎక్కడికి వెళదాము, ఏం చేద్దాము?” అని.

కల్యాణి “ఇంటి దగ్గర ఆపదలు సంప్రాప్తం అవుతాయని ఇల్లువిడిచి బయలుదేరాంగదా! ఇల్లు విడిచిన తరువాతనే మనకు ఆపదలు అధికం అయినాయి. అందుచేత తిన్నగా ఇంటికి వెళ్లిపోదాం” అంది. మహేంద్రుడికి కూడా ఇంటికి వెళ్లిపోవడమే మంచిదనిపిస్తోంది. మహేంద్రుడి ఆలోచన ఏమిటంటే కల్యాణిని ఇంటిదగ్గర దిగవిడిచి, నమ్మకమైన నౌకరును ఒకడిని ఏర్పాటుచేసి తాను ఇక్కడకు తిరిగి వచ్చి మాతృసేవా వ్రతంలో పాల్గొనాలని! అందుచేత ఇంటికి వెడదామని భార్య



*బంకించంద్ర చటర్జీ*

ప్రతిపాదించడంతోటే అతడు వెంటనే అంగీక రించాడు. అమ్మాయి నిద్ర నుండి మేలుకోగానే వారు పదచిహ్న గ్రామంవైపు ప్రయాణం సాగించారు.

అయితే ఈ అరణ్య ప్రాంతం నుండి పదచిహ్న గ్రామానికి రహదారి ఎటువైపు ఉన్నదో వారికి తెలియకుండా అయిపోయింది. ఈ అరణ్యం దాటి బయటపడితే పదచిహ్న గ్రామానికి దారి దొరుకు తుంది. కాని ఇది దాటటం ఎట్లా? ఎటు తిరిగి ఎటు వచ్చినా వారికి మరమే అగుపిస్తూ వచ్చింది. ఎవరినైనా అడిగి తెలుసుకుందామన్నా మానవమాత్రుడెవరూ అగుపించడం లేదు. వారు అలా వేచివుండి చూస్తూ ఉండగా ఒక వైష్ణవ వేషధారి నవ్వుతూ ఎదురుగా నిలబడి అగుపించాడు. అతడి నవ్వు చూచి మహేంద్రుడు కోపంతో మండి పోయాడు.

“ఎందుకలా నవ్వుతున్నారు గోస్వామీ?” అని అడిగాడు మహేంద్రుడు అంత కోపంలోనూ.

“మీరు ఈ వనంలోనికి ఎలా రాగలిగారు?”

“ఎలా వస్తేనేం, వచ్చాం.”

“రాగలిగినప్పుడు బయటకు ఎందుకు వెళ్లలేకపోతున్నారు?” ఈ ప్రశ్న వేసి, వైష్ణవ వేషధారి మొదటి కంటె ఎక్కువగా నవ్వసాగాడు.

మహేంద్రుడు ఇందాకటికంటే ఎక్కువగా రెచ్చిపోయి “నవ్వుతున్నారుగాని మీరు మాత్రం ఇక్కడి నుండి బయటకు వెళ్లగలరా?” అన్నాడు.

“నాతోరండి. నేను దారిచూపిస్తాను. బహుశ మీరు బ్రహ్మచారితోనో, అతని అనుయాయులతోనో వచ్చి ఉంటారు. లేకపోతే ఈ అరణ్యంలోనికి రావడం సాధ్యం కాదు. అపరిచితులకు ఇదంతా దుర్గమంగా ఉంటుంది.”

ఈ మాటలు విని మహేంద్రుడు “మీరు కూడా సంతానులేనా?” అని అడిగాడు.

“అవును. నేనూ సంతానుడనే! నాతో రండి. మీకు దారి చూపించడంకోసమే! నేనిక్కడ నిలువ బడ్డాను.”

“తమ పేరు ఏమిటి?”

“నా పేరు ధీరానందస్వామి.”

ధీరానందస్వామి ముందు నడుస్తున్నాడు. ఆయన

వెనుక కల్యాణితో కలసి మహేంద్రుడు నడుస్తున్నాడు. ధీరానందుడు వారిని దుర్గమమైన దారివెంట నడిపించి బయటకు తీసుకువచ్చాడు. బయటికి వెళ్లేందుకు రహదారి చూపి, తాను తిరిగి అరణ్యంలో ప్రవేశించాడు.

మహేంద్రుడు గాఢమైన నిట్టూర్పు విడిచి ఇలా అన్నాడు "నేనిప్పుడు స్వాస్థ్యంలో లేను. నేనేం చేయాలో నాకు తెలియకుండా పోతోంది." "ఎందు వలన?" "మిమ్మల్ని పోగొట్టుకున్న తరువాత నేను ఎన్ని కష్టాలకు గురి అయినానో తెలుసా?" అంటూ మహేంద్రుడు పూసగుచ్చినట్లు సమాచారం అంతా చెప్పాడు.

కల్యాణి అంతా విని ఇలా అంది. "నేనూ ఎన్నో ఆపదలు పడవలసి వచ్చింది. అవన్నీ ఏకరువు పెట్టి ఏం ప్రయోజనం? అయినా విచిత్రం, ఇన్ని కష్టాల లోను నాకు ఎలా పట్టిందో తెలియదుగాని నిద్ర పట్టింది. నిన్న రాత్రి తెల్లవారుజామున నిద్ర పోయాను. ఆ నిద్రలోనే ఒక కల కన్నాను. ఎలా జరిగిందో తెలియదుగాని నేను అపూర్వస్థానంలో చేరివున్నాను. అది నా పుణ్య విశేషమే! అక్కడ మట్టిలేదు. అంతటా వెలుగు, వెన్నెల. అక్కడ ఎవరూ మనుషులు లేరు. ప్రకాశమైన మూర్తులు మటుకు ఉన్నాయి. అక్కడ ఏమీ శబ్దాలు కూడా వినరావడం లేదు. చాలాదూరం నుండి అపూర్వమైన సంగీత నాదాలు వినవస్తున్నాయి. అక్కడ అన్నిటికీ ఎత్తున ఎవరో కూర్చుని ఉన్నారు. ఆయన శరీర కాంతి నీలవర్ణంతో అగ్నిశిఖలాగ వెలిగిపోతోంది. ఆయన తలమీద సూర్యునివలె వెలిగిపోతున్న కిరీటం ఉన్నది. ఆయనకు నాలుగు చేతులు. ఇరువైపులా ఏమేమి ఉన్నాయో నేను గమనించ లేకపోయాను. కాని ఒక స్త్రీమూర్తి ఉన్నట్లు మాత్రం అనిపించింది. ఆ రూపం, ఆ సౌరభం, ఆ సౌందర్యం చూసి నేను విహ్వాలనై పోయాను. ఆయన ఎవరో, ఆ వైభవాన్నంతటిని

మహేంద్రుడు గాఢమైన నిట్టూర్పు విడిచి ఇలా అన్నాడు "నేనిప్పుడు స్వాస్థ్యంలో లేను. నేనేం చేయాలో నాకు తెలియకుండా పోతోంది." "ఎందు వలన?" "మిమ్మల్ని పోగొట్టుకున్న తరువాత నేను ఎన్ని కష్టాలకు గురి అయినానో తెలుసా?" అంటూ మహేంద్రుడు పూసగుచ్చినట్లు సమాచారం అంతా చెప్పాడు.



ఎలా అర్థం చేసుకోవాలో నాకు అర్థం కాలేదు. ఆ చతుర్భుజ మూర్తికి ఎదురుగా ఒక స్త్రీమూర్తి ఉన్నది. ఆమె కూడా జ్యోతిర్మయి వలె ఉన్నది. నాలుగుపక్కలా మేఘాలు ఆవరించినట్టు ఉంది. నేను ఆసాంతం విరామంగా చూడలేక పోయాను. అస్పష్టరూపంగా నాకు తెలియవచ్చిన దేమిటంటే ఆ నారీమూర్తి దుర్బల మర్మ పీడిత, అనన్యరూప అయివుండి, దుఃఖిస్తున్నదని! అక్కడి మంద సుగంధ పవనాలు నన్ను ఆ చతుర్భుజుని పాద సన్నిధికి తీసుకు పోయినాయి. ఆ స్త్రీమూర్తి నన్ను చూపుతూ 'ఇదుగో – ఈమె! ఈమె కారణంగానే మహేంద్రుడు నా ఒడిలోనికి రాకుండా ఉన్నాడు' అని చెప్పింది.

ఈ మాటల తరువాత అపూర్వమైన వేణునాదం వినవచ్చింది. ఆ నాదం చతుర్భుజునినుండి వచ్చింది. ఆయన నాతో ఇలా అన్నాడు :

'నీవు నీ భర్తను వదిలి, నా దగ్గరకురా! ఈమె మీ కందరికీ మాత! మహేంద్రుడు ఈమె సేవ చేస్తూ ఉండిపోతాడు. నీవు నీ భర్త దగ్గరే ఉండిపోయేట్ల యితే, అతడు ఆ సేవలో పాల్గొనడం కష్టమయి పోతుంది. నీవు నా దగ్గరకు వచ్చివేయి!'

నేను ఏడుస్తూ ఇలా బదులు చెప్పాను : 'భర్తను వదిలి ఎలారాను?"

పూర్వపు అపూర్వ స్వరంలోనే చతుర్భుజమూర్తి ఇలా అన్నాడు : 'నేనే భర్తను. నేను పుత్రుడను. నేనే తల్లిని. నేనే తండ్రిని. నేను పుత్రికను. అన్నీ నేనే! నా దగ్గరకు వచ్చివేయి!' అని. నేను ఏం జవాబు చెప్పానో నాకు గుర్తులేదు. ఇంతలోనే నాకు నిద్ర మెలుకువ వచ్చేసింది" ఈ మాటలతో కల్యాణి తిరిగి నిశ్శబ్దంలో మునిగిపోయింది.

మహేంద్రుడు విస్మితుడైనాడు. స్థంభించి పోయాడు. కొంతసేపు తరువాత కల్యాణి ఇలా అంది. "ఏమిటి ఆలోచిస్తున్నారు?"

"అంతా కల. మనసులో పుట్టి మనసులో అంతరి స్తుంది. పద, ఇంటికి వెడదాం'' అన్నాడు మహేంద్రుడు.

"చతుర్భుజుడు మిమ్ము ఎక్కడకు వెళ్లమని ఆదేశించారో, అక్కడకు వెళ్లండి!'' కల్యాణి సుకుమారిని భర్తకు అందించింది. "అయితే మరి మీరు ఎక్కడికి వెడతారు?'' అని అడిగాడు మహేంద్రుడు అమ్మాయిని అందుకుంటూనే.

''నాకు కూడా చతుర్భుజుడు మార్గం చూపించాడు కదా! అక్కడికే వెడతాను" అంది కల్యాణి కళ్లనీళ్లు తుడుచుకుని, దుఃఖం దిగమింగుకోవటానికి ప్రయత్నం చేస్తూ.

మహేంద్రుడు నివ్వెరపోయాడు. "ఎక్కడికి? ఎక్కడికి? ఎలా వెడతావు?" అన్నాడు.

కల్యాణి అతనికి సమీపంగా వెళ్లి తన చెంగున దాచుకున్న విషపు డబ్బా చూపించింది.

మహేంద్రుడు భయపడిపోయాడు. "ఇదేమిటి, విషం తింటావా?" అన్నాడు.

"తినాలనే అనుకుంటున్నాను. కాని..." ఆమె వాక్యం పూర్తి చేయలేకపోయింది.

మహేంద్రుడు కొన్ని క్షణాలు వేచివుండి, తరువాత "చెప్పు! ఏమిటో!" అన్నాడు.

"విషం తిందామనే ఉంది. కాని మిమ్ము, సుకుమారిని వదలి, వైకుంఠానికి వెళ్లడానికి కూడా మనస్కరించడం లేదు. నేను మరణానికి చేరువ కాలేకపోతున్నాను" అంది.

ఈ మాట అంటూ ఆమె విషపుడబ్బాను నేలమీద ఉంచింది. మాటల సందర్భంలో ఇద్దరూ అన్య మనస్కులు అయినారు. ఈ సమయంలో ఆడుతూ ఉన్న సుకుమారి ఆ విషపుడబ్బాను తీసుకుంది. ఆ సంగతి ఆ ఇద్దరిలో ఎవరూ గమనించలేదు.

(సశేషం)



లంకా దినకర్

# ఆర్థిక వ్యవస్థకు 'ఉచిత' గుదిబండ

**ఉచిత పథకాల ప్రభావంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిళ్లపై చర్చలు ఊపందుకున్నాయి. ఈ పథకాలపై కింది స్థాయి నుంచి అత్యున్నత న్యాయస్థానాల వరకు ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలు దాఖలు కావడం, వాటికి రాష్ట్ర ప్రభుత్వాలు కౌండర్ అఫిడవిట్‌లు వేయవలసి రావడం, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎర్రకోటపై నుంచి చేసిన ప్రసంగంలో ఉచితాల వల్ల కలుగుతున్న అనర్థాలను ప్రస్తావించడం చర్చోపచర్చలకు దారితీసింది. కేజ్రీవాల్, కపిల్ సిబాల్ వంటి వారు, వామపక్ష నేపథ్య మేధావులు ఉచిత పథకాలపై చర్చను పక్కదారి పట్టించేందుకు కార్పొరేట్ సంస్థల పన్ను రాయితీలను ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు.**

ఓటు బ్యాంకు రాజకీయాల కింద 2004 తరువాత నుంచి అనేక రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో ఉచిత పథకాల హామీలనిస్తూ, అమలుకు దిగడం వల్ల ప్రభుత్వాలు ఆర్థిక అనిశ్చితిని ఎదుర్కొంటూ అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ విషయమై రిజర్వ్ బ్యాంకు ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఉచిత పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వాల ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసేలా ఉండకూడదని, ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలకు విఘాతం వాటిల్లకుండా ఉత్పాదకను పెంచేలా ఉండాలని పదిహేనవ ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఎన్.కె.సింగ్, ప్రముఖ ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. 'ఉచితాలు, ఆర్థిక అస్థిరత్వం, దీర్ఘకాలిక ప్రభావాలు' అనే అంశంపై ఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తమ అభిప్రాయాలను స్పష్టంగా చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆయా రాష్ట్రాల బడ్జెట్ అంచనాల ప్రకారం వాటి స్థూలఉత్పత్తిలో ఉచిత, సంక్షేమ పథకాల వ్యయం నిష్పత్తులను వివరిస్తూ రిజర్వ్ బ్యాంకు రాష్ట్రాల వారీగా సమాచారాన్ని విడుదల చేసింది. ఉచితాలను గరిష్ఠంగా అందించే రాష్ట్రాలను గుర్తించి విశ్లేషించింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో సంక్షేమ వ్యయం నిష్పత్తి ఎక్కువ ఉన్న రాష్ట్రాలు భారీ రెవెన్యూ లోటు, ఆర్థిక లోటు, అనియంత్రిత అప్పులతో ప్రాథమిక లోటు ఎదుర్కొంటున్నట్లు ఆ విశ్లేషణలో తేలింది. ఈ క్రమంలో పంజాబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు స్థూల ఉత్పత్తిలో సంక్షేమ వ్యయ నిష్పత్తి వరుసగా 2.7, 2.1 శాతాలుగా తేలింది. ఈ రెండు రాష్ట్రాలు రెవిన్యూ వసూళ్లలో సంక్షేమం వ్యయం కింద వరుసగా 17.8, 14.1 శాతాలు; సొంత ఆదాయం నుంచి వరుసగా 45.40, 30.30 శాతాలు ఖర్చు చేస్తున్నాయని ఆర్బీఐ ఆర్థిక సూచికలను విశ్లేషించింది. ఆయా వ్యయాలను తట్టుకునేందుకు ఆ రెండు రాష్ట్రాలు స్థూల ఉత్పత్తిలో 53.30, 32.50 శాతాలు ఖర్చు చేస్తున్నాయని, దేశంలోనే భారీగా అప్పులు చేస్తున్న రాష్ట్రాలుగా గుర్తించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల స్థూల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హామీలు (గ్యారంటీలు ) 9.1 శాతంగా ఉన్నాయి. ఇది దేశంలోనే అత్యధికం.




రుణాల సేకరణలో ఆంధ్రప్రదేశ్ విషయాన్నే పరిశీలిస్తే, ఆర్టికల్ 293 (3), 293(4)లకు వ్యతిరేకంగా కార్పొరేషన్ల ద్వారా రుణాలను సమీకరించడంగానీ, లేనిఆదాయాన్ని బడ్జెట్ నుంచి మళ్లించడం ఒకఎత్తు కాగా, 2021- 22 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి-మార్చి మధ్య లేని ఆదాయాన్ని ఎక్కువగా అంచనా వేయడం, అప్పులు తక్కువగా చూపడం వంటి లెక్కల సర్దుబాటును చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో పంజాబ్‌తో సమానంగానో, లేదా అంతకన్నా ఎక్కువగానో ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నదనేది స్పష్టమవుతుంది. ఈ సర్దుబాట్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ఖాతాలను ఆర్బీఐ విశ్లేషిస్తే, ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మేడిపండు చందం గోచరిస్తుంది.

ఆర్థిక పరిమితుల నేపథ్యంలో ఉచిత, సంక్షేమ కార్యక్రమాల పట్ల తీవ్రమైన ఆక్షేపణలు ఉన్నప్పటికీ, దారిద్ర్యరేఖ దిగువన ఉన్నకుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు వాటిని కొనసాగించాలనే వాదన ఇప్పటికీ ఉంది. ఆరోపణలు, ప్రత్యారోపణలు, ఓటుబ్యాంకు రాజకీయాలు కాకుండా, వాస్తవాలపై నిష్పక్షపాతంగా చర్చ జరగాలి. కేజ్రీవాల్, కపిల్‌సిబాల్ వంటివారు, కొందరు వామపక్ష ప్రముఖులు 'కార్పొరేట్ పన్నులు 30 శాతం నుంచి 22 శాతానికి ఎందుకు తగ్గాయి? కొత్త కంపెనీలకు 15శాతం మాత్రమే ఏందుకు? కార్పొరేట్లకు బ్యాంకు రుణాలు ఎందుకు రద్దయ్యాయి? కార్పొరేట్లు తమ సంపదను ఎలా పెంచుకుంటున్నారు? వంటి ప్రశ్నలను బట్టి ఉచితాలపై అసలు చర్చను పక్కదోవ పట్టించే ప్రయత్నం గా కనబడుతోంది. ఈ అంశాలలో వాస్తవాలు వేరుగా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టేందుకు ఈ వాదనలు రేపుతున్నారు. జాతి ప్రయోజనాలను కాపాడేందుకు, భావితరాలను ఆర్థిక భారం నుంచి కాపాడేందుకు వాస్తవాలను వివరించవలసిన సమయమిది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు సంకేమ కార్యక్రమాలు తప్పనిసరే. అయితే అవి జాతీయ ఉపాధి హామీ పథకం వంటి ఉత్పాదతకు ఉపకరించేలా ఉండాలి. మార్గదర్శకాల మేరకు పనిలో నాణ్యత, సక్రమ చెల్లింపుల మదింపు కోసం సమర్థ వ్యవస్థలు ఉండాలి.

కార్పొరేట్ పన్నులు 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గడం, 2019 అక్టోబర్ 1వ తేదీ లేదా ఆ తర్వాత ఏర్పడిన కొత్త కంపెనీల పన్నును 15 శాతానికి తగ్గించడాన్ని కొందరు ఆరోపిస్తున్నట్లుగా అవాంఛిత ఉచితాల కింద పరిగణించడం సహేతుకం కాదు. 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహిం చేందుకు, వస్తు తయారీ రంగంలో తాజా పెట్టు బడులను ఆకర్షించేందుకు ఇచ్చిన ప్రోత్సాకాలుగా



**ఉచిత పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు అవుతున్న ఖర్చులను తట్టుకునేందుకు పంజాబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు స్థూల ఉత్పత్తిలో 53.30, 32.50 శాతాలు ఖర్చు చేస్తున్నాయని, దేశంలోనే భారీగా అప్పులు చేస్తున్న రాష్ట్రాలుగా ఆర్‌బిఐ గుర్తించింది. ఆర్థిక పరిమితుల నేపథ్యంలో ఉచిత, సంక్షేమ కార్యక్రమాల పట్ల తీవ్రమైన ఆక్షేపణలు ఉన్నప్పటికీ, దారిద్ర్యరేఖ దిగువున ఉన్నకుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు వాటిని కొనసాగించాలనే వాదన ఉంది. కార్పొరేట్ సంస్థల పన్నుల విషయంలో ఓటుబ్యాంకు రాజకీయాలకు బదులు వాస్తవాలపై నిష్పక్షపాతంగా చర్చ జరగాలి.**

పరిగణించకుండా వాటిని ఉచితాలతో ఎలా పోలుస్తారు? 2019 సెప్టెంబర్ రూ.400 కోట్ల వరకు టర్నోవర్ ఉన్న కంపెనీలకు మాత్రమే 30 శాతంనుండి 22శాతానికి తగ్గించి బేసిక్ బేసిక్ కార్పొరేట్ టాక్స్ రేటుకు మారడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. అయితే సెస్సు, సర్ చార్జీలను పరిగణనలోకి తీసుకుంటే ఈ పన్నురేటు 25.17% అవుతుందని, ఆ కంపెనీలు ఎలాంటి పన్ను మినహాయింపులను వినియోగించు కోరాదనే నిబంధన కూడా ఉంది. మరోవంక, రాయితీ పన్ను విధానాన్ని ఎంపిక చేసుకోని కంపెనీలు పాత పన్ను 30 శాతం చెల్లించే విధానం కొనసాగుతుంది. ఈ కంపెనీలకు పన్ను మినహా యింపులను వినియోగించుకునే వెసులుబాటు ఉంటుంది. వీటికి ప్రస్తుతం ఉన్న కనిష్ఠ ప్రత్యామ్నాయ పన్ను (మినిమం ఆల్టర్నే టివ్ టాక్స్) ప్రస్తుత 18.5 శాతం నుంచి 15 శాతానికి తగ్గింది. 2019 అక్టోబర్ 1న లేదా ఆ తర్వాత, కొత్త పెట్టుబడులతో ఏర్పాటు చేసి 2023 మార్చి 31 లోగా ఉత్పత్తిని ప్రారంభించే దేశీయ సంస్థలకు 15 శాతం ఆదాయపు పన్ను చెల్లించే వెసులుబాటును కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఈ కంపెనీలకు కూడా మినహాయింపులు/ప్రోత్సాహకాలు పొందే అవకాశం ఉండదు. పన్ను రేటు సర్ చార్జీతో కలపి 17.01 శాతంగా ఉంటుంది. ఈ కంపెనీలు మినిమం ఆల్టర్నేటివ్ టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ మార్పుల తర్వాత 2019-20లో రూ. 5.57 లక్షల కోట్లకు కార్పొరేట్ పన్ను వసూళ్లలో 16 శాతం క్షీణతకు దారితీసింది. ఈ కొత్తకార్పొరేట్ పన్నుల విధానంలో దాదాపు రూ.లక్ష కోట్ల వసూళ్లు క్షీణించింది. అయితే 2021-22లో ఆ పన్ను వసూళ్లు రూ.7.23 లక్షల కోట్లకు, అంతకు ముందు ఆర్థిక సంవత్సరం కంటే 58 శాతం ఎక్కువగా నమోదైది. కోవిడ్‌కు ముందు (2018-19) వసూళ్లతో పోల్చినప్పుడు 2021-22లో పన్ను వసూళ్లు 9 శాతానికి మించి ఉంది. ఈ విశ్లేషణను బట్టి, తక్కువ పన్ను రేట్లు, మినహాయింపులు లేని సరళీకృత పన్ను విధానంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం విజయవంతమైనదని అర్థమవుతోంది.

గణాంకాల ప్రకారం, మొత్తం ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో కార్పొరేట్ వాటా 53 శాతం కాగా, వ్యక్తిగత ఆదాయపు పన్నులు, సెక్యూరిటీల లావా దేవీల ద్వారా మిగిలిన 47 శాతం సమకూరింది. ఈ పరిస్థితులలో కొత్తగా ఏర్పాటైన కంపెనీలు రాయితీల ఎంపిక గురించి కొత్త,పాత పన్ను విధానాలలో దేనినైన ఎంచుకోవచ్చు. ఈ నేపథ్యంలో, ప్రతికూల ప్రచారంతో ప్రజలను రెచ్చగొడుతున్న వారు, కార్పొరేట్ పన్నుల వసూళ్లలో సానుకూలవృద్ధి ఎలా సాధ్యమైందనే దానిని విశ్లేషించి వివరణ ఇవ్వవలసి ఉంటుంది. 2019-20లో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23) మొదటి నాలుగు నెలల్లో కంపెనీల ఆదాయంపై పన్ను వసూళ్లు 34 శాతం పెరిగాయి. తక్కువ, సరళీకృత పన్ను విధానం సానుకూల ఫలితాలను ఇవ్వడంతో పాటు కేంద్ర ప్రభుత్వ ఆదాయం పెరిగి సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన వనరులను తన వాటాగా అందించడంలో కీలకపాత్ర పోషిస్తోంది.

భారతదేశంలోని కార్పొరేట్ల సంపద గరిష్ఠీకరణపై చర్చ జరిగింది. అందరికీ ఒకేవిధమైన వాతావరణం అందుబాటులోఉన్నట్లయితే ప్రభుత్వం వారి విస్తరణలపై ఏసంస్థను ఎలా నిరోధించగలదు?

దేశంలో కార్పొరేట్లు గత 8 సంవత్సరాల్లోనే పుట్టారా? 75 సంవత్సరాల స్వతంత్రదేశంలో 20-75 సంవత్సరాలుగా స్థిరంగా అభివృద్ధి చెందుతున్న సంస్థల మాటేమిటి? టాటా, బిర్లా, అంబానీ తదితర పెద్ద సమూహాల వయస్సు ఎంత? ఒకవైపు అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్, శాంసంగ్ మొదలైన వాటి విజయాలను ఆదరిస్తున్నాం, అభినందిస్తున్నాం. కానీ ఇవేవి మనదేశ సొంత బ్రాండ్లు కావు. ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఏ కంపెనీకి మద్దతు ఇవ్వడంలేదు, లేదా వ్యతిరేకించడం లేదు. రిస్క్ తీసుకోవడంలో ఆయా కంపెనీలు చూపుతున్న ధైర్య సాహసాలు, తగిన సమయంలో తగు నిర్ణయాలు తీసుకోవడంతో కాలం కలిసివచ్చే, రాకో పెరగడం లేదా తగ్గడం ఉంటుంది. ఈ క్రమంలో చట్టవ్యతిరేక పద్ధతులకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుపోతుంది.

రాజకీయలబ్ధి కోసం మన కార్పొరేట్ సంస్థలను అణగదొక్కడం మంచిది కాదు. అలాచేస్తే ఆ స్థానంలో మరో అంతర్జాతీయ సంస్థ చేరవచ్చు.ఆయా సంస్థలు పార్టీలు, ప్రభుత్వాలతో సంబంధం లేకుండా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉంటాయి. కమ్యూనిస్ట్ దేశంగా చెప్పుకునే చైనానే కార్పొరేట్‌మయమైంది. రాజకీయ అవసరాల కోసం ఉచితాలపై చర్చని పక్కదోవ పట్టించడానికి కార్పొరేట్



బూచిని చూపే ప్రయత్నం జరుగుతోంది.

అన్ని సంక్షేమ పథకాలు, సబ్సిడీలు సాధారణ 'ఉచితాలు'గా పరగణించడానికి వీలులేదని ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి. జాతీయ ఆహార భద్రతాచట్టం ప్రకారం ఆహార ధాన్యాలు, జాతీయ జల్ జీవం మిషన్ ద్వారా సురక్షిత తాగునీటి సరఫరా, పేదలకు గృహాల సబ్సిడీ, ఆరోగ్యసేవలు, పిల్లలకు విద్య, అర్హమైన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉపాధి అవకాశాలను అందించడం తప్పనసరి. అయితే అవి దేశానికి ఉత్పాదక సాధనాలుగా, పేద, అణగారిన ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడేందుకు ఉపయోగపడాలి. కరోనా మహమ్మారి సమయంలో నరేంద్రమోదీ ప్రభుత్వం దేశంలో దారిద్ర్యరేఖ దిగువన ఉన్న 80 కోట్ల ప్రజలకు గరీబ్ కల్యాణ్ యోజనను అమలు చేసింది. లాక్ డౌన్ ప్రభావం ఉన్నందున ఈ కార్యక్రమం ఇప్పటికీ కొనసాగు తోంది. ఇలాంటి వాటిని ఉచితాలుగా పరిగణించలేం. కరోనా మహమ్మారితో ఏర్పడిన అనిశ్చితి నుంచి దేశాన్ని కాపాడేందుకు ప్రవేశపెట్టిన ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీని ఉచితంగా పరిగణించరాదు.

రాష్ట్రాల పాలకులు సంక్షేమ చర్యల అమలును సొంతగా అంచనావేయాలి. ఈ అంశంపై ప్రజలకు అవగాహనకల్పించాలి. సుప్రీంకోర్టు లేదా ఎన్నికల కమిషన్‌కు ఎటువంటి చట్టబద్ధమైన దిశానిర్దేశం చేసే అధికారం లేదు. రాజకీయ



ఎన్.కె. సింఘ్

పార్టీలు మాత్రమే స్వీయనియంత్రణతో ప్రజలకు బాధ్యత కలిగి ఉంటాయి కాబట్టి భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని అవే సరైన రీతిలో ఆలోచన చేయాలి. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు, ఉచితాల వల్ల ఎదురవు తున్న ప్రతికూలతను వివరిస్తూ, తమ త్యాగాలు, వనరులు ఉచితాల పేరిట నిరుపయోగం కాకుండా దేశ ఉత్పాతకతకు ఉపకరించేలా చర్య తీసుకోవల సిందిగా కోరుతూ పన్ను చెల్లింపుదారులు సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడం గమనార్హం.

ప్రభుత్వాలు తెస్తున్న రుణాలను ఉచితాలు, సంక్షేమ పథకాల పేరిట విచ్చల విడిగా ఖర్చు చేసే సందర్భాలలో ప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు మార్గదర్శకాలను గుర్తెరగవలసిన అవసరాన్ని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎఫ్ఆర్‌బీఎం నిర్దేశించిన పరిమితుల మేరకే రాష్ట్రాలు రుణాలను వ్యయం చేయడానికి, సద్వినియోగ పరచుకునేందుకు, ఆదాయాన్ని ఉత్పాదక, సంక్షేమ కార్యక్రమాలకు సక్రమంగా వినియోగించేలా సెంట్రల్ రెగ్యులేటరీ అథారిటీ వంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం అత్యవసరం. ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు మాత్రమే ఉచిత పథకాలను ప్రవేశపెట్టకుండా సంక్షేమ కార్యక్రమాలు సహేతుకంగా ఉండేటట్లు చూడాలి. ఉచితాలకు చేసే ఆర్థికభారం భావితరాలపై పడకుండా ఉండేలా ఆదాయ వనరులు పెంచుకునేందుకు ఆయా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. అప్పుడే సంక్షేమ పథకాలుతో పాటు ప్రగతి సాధ్యమవుతుంది. ★

## ప్రోత్సాహక బహుమతి పొందిన కార్టూన్‌లు









## ప్రత్యేక వ్యాసం

**దేశంలోని అష్టాదశ పీఠాలు సహా అనేకానేక శక్తిక్షేత్రాలలో శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి (సెప్టెంబర్ 26) నుంచి దేవీ నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి. లోకకంటకుల పట్ల రౌద్రం ప్రదర్శించిన జగన్మాత నమ్మిన వారికి కొంగు బంగారమై 'అమ్మలగన్న అమ్మ'గా పూజలందుకుంటున్నారు. అపరాజితాదేవిగా విజయదశమి నాడు భక్తకోటిని అనుగ్రహిస్తుంది. దసరా సంతోషానికి పర్యాయపదం. ఆనందానికి ప్రతీక. చికూ చింత లేకుండా, ఆనందోత్సాహాలు ప్రదర్శించే సరదా బాబులను 'దసరాబుల్లోళ్లు'గా వ్యవహరించడం తెలుగునాట పరిపాటి.**



# అపరాజి
# ప్రణమా

విజయ దశమి దుష్ట శిక్షణకు, శిష్ట రక్షణకు ప్రతీక. రాక్షసత్వం మీద దైవత్వం, చెడు మీద మంచి సాధించిన ఫలితమే విజయదశమి. ఆనాడు చేపట్టిన పనులు విజయవంతం అవుతాయని పురాణాలూ పేర్కొంటున్నాయి. ఈ పండుగ వెనుక ఎన్నో విశేషాలు ఉన్నాయి. శత్రువులపై విజయం సాధించేం దుకు శక్తి అనుగ్రహం కావాలి. ఆ శక్తే అపరాజిత. ఆ శక్తి ఆశ్వీయజ శుక్ల దశమి తిథిన నక్షత్రోదయ సమయంలో ప్రకృతిలో ఆవహించి ఉండి, సకల సుఖాలు ప్రసాదిస్తుందని శాస్త్రం. ఆ సాయంత్రం విజయకాలమని, ఆ సమయంలో పూజాదికాలు నిర్వహించేవారు సమస్త కార్యాలలో విజయులవు తారని విశ్వాసం. శ్రవణానక్షత్రంతో కూడిన ఆశ్వీయుజ శుక్ల దశమినాడే 'విజయ' ముహూర్తం వస్తుందని, ఆ రోజునే క్షీరసాగర మథనం జరిగి అమృతం ఉద్భవించిందని పురాణాలు చెబుతు న్నాయి. తిమిరంతో సమరం చేసేవారు వెలుగుల కోసం తపించినట్లు విజయాలను కాంక్షించే వారికి విజయదశమి వేగుచుక్కలా దారి చూపుతుందట.

విజయదశమిని 'దసరా' అనీ వ్యవహరిస్తారు. దశవిధ పాపాలను హరించేది కనుక 'దశహరా'అని, కాలక్రమంలో 'దసరా'గా వాడుకలోకి వచ్చిందని పెద్దలు చెబుతారు. 'దశ(కంఠ)హర' అనే పేరే దసరాగా పరిణమించిందని మరికొందరి వ్యాఖ్యానం.

వినాయక చవితి పండుగ మాదిరిగానే పిన్నలు, పెద్దలు విజయదశమిని ఇష్టంగా జరుపుకుంటారు. పిల్లలు పుస్తకాలను, పెద్దలు తమ వృత్తులకు సంబంధించిన వస్తువులను (ఆయుధ) పూజిస్తారు. రైతులు పలుగు, పార లాంటి వ్యవసాయ సామగ్రిని పసుపు కుంకుమలతో అలంకరించి పూజలో ఉంచుతారు. వ్యాపారులు కొందరు దీపావళితో లెక్కలు ప్రారంభిస్తే, మరికొందరు దసరా నాడే మొదలుపెడతారు. ఆనాడు చేసే ఆయుధ, శమీపూజలు, గ్రామపొలిమేరలను కోలాహలంగా దాటి రావడం (పార్వేట) ఒకప్పుడు రాజులు యుద్ధానికి వెళ్లే ముందు చేసిన సన్నాహాలకు సంకేతాలే.

**అపరాజిత అర్చన**

దుర్గామాతకు గల అనేక పేర్లలో అపరాజిత ఒకటి. ఆమె రాజరాజేశ్వరీదేవి. అపరాజిత అంటే పరాజయం లేనిది. విజయాలకు అధిదేవత. 'సర్వకామార్థ సాధనం అపరాజిత పూజనం' అని చింతామణి గ్రంథకారుడు పేర్కొన్నాడు.

***'యాదేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా***
***నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః'***

(అపరాజితాదేవి అన్ని జీవుల్లోనూ శక్తి రూపంలో కొలువై ఉంటుంది) అని అపరాజిత స్తుతి పేర్కొంటోంది. జీవుల కర్మలు గమనిస్తూ, సత్కర్మలను ఆచరించే వారిని కటాక్షిస్తుంది. అపరాజితాదేవి శమీ వృక్షంలో కొలువై ఉంటుందని విశ్వాసం. శత్రువులపై విజయం సాధించేందుకు శక్తి అనుగ్రహం కావాలి. ఆ శక్తే అపరాజిత. ఆమె ఆశ్వీయుజ శుద్ధ దశమి సాయంకాలం ప్రకృతిలో ఆవహించి ఉంటుందని, ఆమెను అర్చించిన వారికి విజయాలను అనుగ్ర హిస్తుందని నమ్మకం. ముఖ్యంగా రావణవధకు ముందు రామచంద్రుడు ఈ దేవిని అర్చించారని పురాణ కథనం.

పరమ శాంత స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూ కుడిచేతితో అభయమిస్తూ, ఎడమచేతితో చెరకుగడ ధరించిన రాజరాజేశ్వరీదేవి షోడశ మహామంత్ర స్వరూపిణి. అనంతశక్తి స్వరూపమైన శ్రీచక్రానికి ఈ తల్లి అధిదేవత. మహాత్రిపుర సుందరిగా కూడా పూజలందుకుంటోంది. మణిద్వీపంలోని శ్రీపురంలో నివాసం ఉండే ఆమెను 'చింతామణి'గా పిలుస్తారని ప్రతీతి.

**శమీపూజ**

చెట్లను దేవతా స్వరూపాలుగా భావించి, అర్చించడం మన సంస్కృతీ సంప్రదాయం. అందునా దేవతా వృక్షాలది మరింత ప్రత్యేకత స్థానం అలాంటిది శమీ (జమ్మి)వృక్షం. క్షీరసాగర మథనంలో పుట్టిన దేవతావృక్ష జాలంలో ఇదీ ఒకటి. దీనిని 'అగ్నిగర్భ' అంటారు. అగ్ని స్వరూపంగా పరిగణించే శమీ వృక్షదారువునే యజ్ఞ యాగాదులలో అగ్ని మథనానికి (నిప్పు రాజేయడానికి) ఉపయోగించే వారు.

***'శమీ శమయతే పాపం శమీ శత్రువినాశినీ***
***అర్జునస్య ధనుర్ధారీ/రామస్య ప్రియదర్శినీ'***

(పాపాలను పోగొట్టి శత్రువులను పరాజయం పాలుచేయగలవు. అర్జునుడు ధనుస్సును నీ దగ్గరే (జమ్మిచెట్టుపైన) రాముడికి ప్రియం చేకూర్చావు..) శ్లోకాన్ని పఠిస్తూ, ఆ చెట్టుకు ప్రదక్షిణలు చేయడం వల్ల శనిదోషాలు తొలగిపోతాయని చెబుతారు. 'శమీ' అంటే శమింప చేసేది అని అర్థం. రావణ సంహారానికి ముందు శ్రీరాముడు శమీ వృక్షాన్ని ఆరాధించారని, పాండవులు… ప్రధానంగా అర్జునుడు అపరాజితను, శమీవృక్షాన్ని అర్చించడం వల్లనే ఉత్తరగోగ్రహణం, కురుక్షేత్రంలో విజయుడయ్యాడని ఇతిహాసం. దశమినాడు జమ్మి చెట్టు వద్దకు వెళ్లి పార్వేట జరుపుకుంటారు. పూర్వం రఘుమహారాజు కోసం కుబేరుడు జమ్మి చెట్టుపై 'బంగారు వాన' కురిపించాడట. అందుకే వృక్షానికి పూజ చేసిన తరువాత ఆకులను




# ...తాదేవీ!
# ...వ్యోహామ్

బంగారంగా భావించి బంధుమిత్రుల చేతికి ఇవ్వడం, పెద్దల చేతికి ఇచ్చి ఆశీస్సులు అందుకోవడం ఆనవాయితీగా వస్తోంది. 'ఇతరుల సొత్తును ఆశించకు. నీకున్నదానిలో అవసరమైనంత ఉంచుకుని మిగిలినది అవసరార్థులకు అర్పించు' అనే సామాజిక నీతి దాగుందని చెబుతారు.

**పాలపిట్ట సందర్శనం**

దసరా ఉత్సవంలో శమీవృక్షంతో పాటు పాలపిట్ట దర్శనానికి విశేష ప్రాధాన్యం ఉంది. విజయదశమి నాడు శరన్నవరాత్రి దీక్షను ముగించి ఊరికి ఉత్తర దిక్కుగా పొలిమేరలు దాటి (సీమోల్లంఘన) వెళతారు. ఆ సమయంలో పాలపిట్ట దర్శనం శుభసూచకమని, మేలు కలుగుతుందని భావిస్తారు. ఇది అన్ని పక్షుల మాదిరిగా తరచూ కనిపించదట. దానికి నీరంటే బెరుకనీ, అందుకు వానలు వెనుకబడిన తరవాత బయటికి వస్తుందని చెబుతారు.పాండవులు అరణ్య, అజ్ఞాతవాసాలు ముగించుకొని వస్తూ పాలపిట్టను చూశారని, అప్పటి నుంచి వారికి అన్నీ జయాలేనని జానపదులు పాడుకుంటుంటారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో దానిని భక్తిప్రపత్తులతో చూస్తారు. సమైక్యాంధ్రప్రదేశ్ నుంచి విడిపోయిన తరువాత తెలంగాణ ప్రభుత్వం పాలపిట్టనే రాష్ట్ర పక్షిగా నిర్ణయించింది. కర్ణాటక, ఒడిశా, బిహార్‌లకూ అదే రాష్ట్ర పక్షి. పాండవులు అరణ్య,అజ్ఞాతవాసాలు ముగించుకొని వస్తూ పాలపిట్టను చూశారని, అప్పటి నుంచి వారికి అన్నీ జయాలేనని జానపదులు పాడుకుంటుంటారు.

దసరా వేడుకలకు ఘన చరిత్ర ఉంది. విజయ నగరం రాజులు హంపీలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేవారట. ఆ సామ్రాజ్య పతనం తరువాత మైసూర్ మహారాజులు (వడయార్ రాజవంశీయులు) వీటిని అందిపుచ్చుకున్నారు. వారు 17వ శతాబ్ది తొలినాళ్లలో ఈ ఉత్సవాలను శ్రీరంగపట్టణంలో నిర్వహించేవారట. మూడవ కృష్ణరాజ వడయార్ హయాంలో (1805 నుంచి) ఇవి మైసూరుకు మారాయి. ఈ నవవరాత్రుల సందర్భంగా రాజవంశీయుల ఇలవేల్పు చాముండేశ్వరీ దేవిని 750 కిలోల బంగారంతో నిర్మించిన మండపంపై ఉంచి అర్చిస్తారు.

**అయ్యవారికి...**

దసరా అంటే పిల్లలకు సరదాయే కాదు. ఉపాధ్యాయులకూ ఆనందమే. ఇప్పుడది అరుదైన సందర్భమనే చెప్పాలి. 'బతకలేక బడిపంతులు' అనిపించుకునే వీధిబడుల కాలంలో అయ్యవార్లు శిష్యులతో పూలబాణాలు పట్టించి ఊరిలోని ఇంటింటికి వెళ్లేవారు. విద్యార్థులు భక్తిపూర్వక పద్యాలు చెబుతూనే ***'దసరాకు వస్తిమని విసవిసలు పడక/ బహుమానాలు ఇచ్చి పంపండి వేగం'*** అని గడుసుగా అడిగేవారు. తమకు పాఠం చెబుతున్నం దుకు గురుదక్షిణ సమర్పించుకోలేక మిమ్మల్ని అర్థిస్తున్నాం అనే భావంతో ***'గురునకు దక్షిణల్ కోరి యాదలచి/వెరపు తోడుత మిమ్ము వేడవచ్చితిమి'*** అని పిల్లలు పాట రూపంలో తమ అశక్తను, గురుభక్తిని చాటిచెప్పేవారు. పెద్దలకు కోపం తెప్పించడం ఇష్టంలేక, వినయంగా ***'అయ్యవారికి చాలు ఐదు వరహాలు.. పిల్లవాండ్రకు చాలు పప్పు బెల్లాలు'*** అని తమకు తాము మినహాయింపునిచ్చుకునేవారు. తల్లిదండ్రులు కూడా ఆనందంగా తోచినంత ఇచ్చేవారు. అరవయ్యోపడిలో ఉన్న వారికి ఆ మధురిమల జ్ఞప్తికి రావచ్చు. ఇక్కడ 'దసరా దక్షిణ' సమర్పణలేనిదే గురువుకు గడవదని అర్థం కాదు.



## డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి

పిల్లలకు లోకజ్ఞానం, దాతృత్వాన్ని నేర్పడం, పదిమందితో కలివిడిగా ఉండేలా చేయడం దీనికి నేపథ్యం. 'బతకలేక బడి పంతులు' అన్న నానుడి ఉన్నప్పుడూ విద్యార్థుల ఉన్నతిని కాంక్షిస్తూ, 'నేటి బాలలే రేపటి పౌరులు' అనే నినాదాన్ని నిజం చేసేందుకు తాపత్రయపడుతూ తృప్తిగా వెళ్లదీసిన కాలం అది.

**దేవరగట్టు ఉత్సవం**

విజయదశమి పండుగలో భాగంగా వివిధ ప్రాంతాలలో జరుపుకునే ఉత్సవాలలో విలక్షణమైనది ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో 'దేవరగట్టు కర్రల సమరం' (దేవరగట్టు ఉత్సవం)ఆ రోజు రాత్రి కాగడాల కాంతుల్లో జరుపుకునే దీనినే 'బన్ని ఉత్సవం' అంటారు. ప్రచారంలో ఉన్న కథనం ప్రకారం, 'త్రేతాయుగంలో మణి, మల్లాసురులనే రాక్షసుల బాధలు భరించలేని మునులు పార్వతీ పరమేశ్వరులను శరణుకోరారు. వారికి అభయ మిచ్చిన ఆదిదంపతులు రాక్షస సంహారానికి మాల, మల్లేశ్వరులుగా అవతరించారు. అయితే దేవ మానవుల వల్ల పొంచిఉన్న ముప్పునుంచి తమను కాపాడవలసిందిగా రాక్షసులు అప్పటికే శివుడిని ఆశ్రయించి వరం పొందారు. దీనితో శివపార్వతులు దేవమానవులుగా కాకుండా భైరవరూపంలో తొమ్మిది రోజులు పోరాడి దానవులను సంహరించారు. భైరవమూర్తులను తమ ఆరాధ్య దైవాలుగా గుర్తించిన రాక్షసులు, తమకు ముక్తిని ప్రసాదించాలని, విజయదశమి నాడు పిడికెడు మానవ రక్తమైనా సమర్పించేలా చూడాలని వేడుకున్నారట. అప్పటి నుంచి ఈ 'సమరం' సాగుతూ వస్తోందని కథనం. ఆ ప్రాంత చుట్టుపక్కల గ్రామాలు కొత్తపేట, నెరిణికి, నెరిణికి తండా తదితర గ్రామాల వారు ఇనుప వృత్తాలు తొడిగిన కర్రలు చేతబూని 'స్వామి ఉత్సవం తమదంటే తమదం'టూ పరస్పరం అడ్డుకుంటారు. ఈ క్రమంలో తలలు పగిలినా వెనుకంజ వేయరు. ఉత్సవ విగ్రహాలను ఊరేగించిన తరువాత ఒక భక్తుడు తొడకోసి పిడికెటు రక్తాన్ని ధారపోసి, అనంతరం ఆలయానికి చేరుకుని భవిష్యవాణి చెబుతారు. ఈ కాలంలో ఇది వింతగా అనిపించినా, 'ఇది ఆచారంగా వస్తున్న ఆరాధనే కానీ ఆటవికం కాదు' అని స్థానికులు చెబుతారు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

# సమాజ సంఘటనే ఆర్‌ఎస్‌ఎస్

దేశం యావత్తును ఉల్లాసానందాలలో నింపే విజయదశమి పర్వదినం మళ్లీ వచ్చింది. శ్రీరాముడు దుష్టరావణుని చంపి అధర్మంపై ధర్మ విజయం సాధించిన రోజు ఇది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రారంభం 1925లో విజయదశమి సుముహూర్తాననే జరిగింది. ఆ సంఘటన జరిగి ఇప్పటికి 97 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఆనాడు డాక్టర్ హెడ్గేవార్ నాటిన బీజం ఈనాడు మహా వటవృక్షంగా మారి నుంచున్నది. దేశంలోని అన్ని తాలూకాలలోనూ ఇది విస్తరించింది. అంతేకాదు, ప్రపంచంలో మానవ మనుగడ ఉన్న అన్ని భూఖండాలలో సంఘకార్యం ఏదో ఒక పేరుతో నడుస్తోంది. సంఘ్ ఈ విధంగా విస్తరించడం చాలామందిని సంభ్రమాశ్చర్యాలకు లోను చేస్తుంది. వంద సంవత్సరాల ఈ కాలఖండంలో సంఘ్ అఖండంగా పెరిగింది. అంతేతప్ప ఇతర సామాజిక, రాజకీయ సంస్థల వలె చీలి ముక్కలవలేదు. పలు రకాల మేనేజ్‌మెంట్ కోర్సుల్లో విద్యనభ్యసిస్తున్న ఎంతోమందికి ఈ విషయం మిక్కిలి కుతూహలాన్నిస్తుంది. అందుకే దేశ, విదేశాల్లోని అనేక విశ్వవిద్యాలయాల్లో సంఘకార్యం నేడు ఒక అధ్యయన విషయంగా కూడా మారింది.



ఇన్ని సంవత్సరాల నిరంతర కృషి కారణంగా సంఘం(ఆర్‌ఎస్‌ఎస్) కార్యం పట్ల సమాజంలో ఒక ఉత్తమ ప్రతిబింబం ఏర్పడింది. ఏ సమస్యనైనా సంఘం పరిష్కరించగలదనే విశ్వాసం సమాజంలో బలపడుతోంది. రోజూ వందలాది యువకులు 'జాయిన్ ఆర్‌ఎస్‌ఎస్' (join rss registration form - Rashtriya Swayamsevak Sanghhttps:// www.rss.org) వెబ్‌సైట్ ద్వారా సంఘకార్యంలో పాలుపంచు కోవడానికి తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారు.

**ఆర్‌ఎస్‌ఎస్ అంటే ఒక ఆశాకిరణం**

సామాన్య వ్యక్తులే కాదు, దేశంలోని ప్రముఖులు, సమాజ చింతకులు, ప్రతిష్ఠిత వ్యక్తులు కూడా ఆర్‌ఎస్‌ఎస్ ఒక ఆశాకిరణం అనే అభిప్రాయానికి వస్తున్నారు. సంఘ భావాలను గట్టిగా విరోధించిన లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ కూడా 1970 దశకంలో 'సంఘ సిద్ధాంతం'లో ఏదో ఔన్నత్యం ఉంది' అని అన్నారు. అప్పటి సర్ కార్యవాహ మాననీయ రజ్జూ భయ్యా బెంగళూరులోని వైట్ ఫీల్డ్‌లో ఉండే పూజ్య సాయిబాబా ఆశ్రమానికి వెళ్లినపుడు.. మాటల సందర్భంలో పూజ్య బాబా 'సమర్పిత కార్యకర్తలను కేవలం సంఘంలో మాత్రమే చూడవచ్చు' (we can see dedicated workers only in RSS) అని పొగిడారట. ఈ మధ్యకాలంలో 'విశేష సంపర్క యోజన కార్యక్రమం'లో భాగంగా సమాజంలోని గొప్ప వ్యక్తులను కలిసినపుడు సర్వసాధారణంగా అందరూ ఇవే భావాలను వ్యక్తం చేస్తున్నారు. సమాజంలో ఎంతో పలుకుబడి ఉన్న వ్యక్తులు కూడా ఎలాంటి సంకోచం లేకుండా సంఘం వేదికలపైన, కార్యక్రమాల్లోనూ పాల్గొనడమే కాక మనకు కావలసిన సహకారాన్ని అందిస్తున్నారు. 2015లో ఢిల్లీలో జరిగిన జాతీయ సేవాభారతి కార్యక్రమానికి ప్రఖ్యాత పారిశ్రామికవేత్త అజీమ్ ప్రేమ్‌జీ ముఖ్యఅతిథిగా రావటమే ఇందుకు ఉదాహరణ.

**విశిష్ట కార్యపద్ధతి**

దైనందిన శాఖయే సంఘ కార్య విశేషత. 'ఈ దేశం నాది, ఈ సమాజం నాది. నేను దీనికి రుణపడి ఉన్నాను' అనే భావనను సామాన్య వ్యక్తుల అంతఃకరణాలలో అంకితం చేయటంతో, మన దైనిక శాఖా పద్ధతి యశస్సును పొందింది. ఇప్పటివరకు వేల కార్యకర్తలు ఈ విధంగా తయారైన వారే. ఆటల ఆకర్షణవల్ల ఒకగంటసేపు శాఖకివచ్చేవాళ్లు క్రమంగా దేశం కోసం తమ జీవితాలను అంకితం చేయటానికి సిద్ధమయ్యేటట్టుగా మార్చేది ఈ పద్ధతియే.

2016లో నాగపూర్ కేంద్ర కార్యాలయంలో పరమ పూజనీయ సర్ సంఘచాలక్ మోహన్‌జీని కలవటానికి వచ్చిన రతన్‌టాటా, 'మీరు చేస్తున్న ఈ వ్యక్తి నిర్మాణ కార్యం అత్యద్భుతంగా ఉంద'ని ముక్త కంఠంతో పొగిడారు. ఈ కార్యపద్ధతిలో నిరంతరం కార్యకర్తల నిర్మాణం జరుగుతూ ఉండడం వల్ల ఇక్కడ కార్యకర్తల కొరతే లేదు. శిశువు మొదలు ప్రౌఢుల వరకు అందరికీ ప్రవేశ అవకాశం ఉంది. అజీమ్ ప్రేమ్‌జీ ఒకసారి మోహన్‌జీతో 'మీరు చాలా అదృష్టవంతులు. మీ వద్ద మీ తరువాతి తరం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది' అని అన్నప్పుడు.. మోహన్‌జీ నవ్వుతూ 'కేవలం నా తరువాత తరమే కాదు, తరువాతి నాలుగు తరాల కార్యకర్తలను నేను దేశంలోని అన్ని ప్రాంతాలలో చూడగలుగుతున్నాను' అని సమాధానం చెప్పారు. ఎంతటి అర్థగర్భిత మాటలు కదా అవి!

**కార్యకర్తే ఆధారం**

సంఘకార్యానికి కార్యకర్తలే ఆధారం. ఈ కార్యానికి శక్తి–గౌరవం కార్యకర్తల వల్లే లభిస్తుంది. కార్య విస్తరణకు కూడా కార్యకర్తే మాధ్యమం. సంఘ కార్యానికి గల అవసరాలన్నీ స్వయంసేవకుడే పూరిస్తాడు. సంఘటనా కార్యం సాగడానికి డబ్బు అవసరం. సంఘం ప్రారంభం నుండి 'గురుదక్షిణ' రూపంలో స్వయంసేవకులే దాన్ని పూరిస్తున్నారు. దానివల్ల సంఘానికి ఏ ధనికుడి హంగుల ముందు తలవంచాల్సిన అవసరం రాలేదు. ఆరంభ దశలో సంఘకార్యాన్ని దేశంలోని అన్ని ప్రాంతాలకు తీసుకుని వెళ్లే అవసరం ఉండింది. అప్పుడు కూడా స్వయంసేవకులే ముందుకు వచ్చారు. భాపూరావు దేవరస్ బి.కాం. చదివేందుకు లక్నో వెళ్లారు. అదేవిధంగా భయ్యాజీ దాణీ వారణాసికి, రాజాభావూ పాతూర్‌కర్ లాహోర్‌కి, బాబా కల్యాణ్ రావల్పిండికి వెళ్లారు. ఈ యువకులు తాము వెళ్లిన చోటల్లా శాఖలను ప్రారంభించారు. ఆ విధంగా సంఘకార్యం

సుధీర్

విస్తరించింది. వీరందరి కర్తృత్వం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వారణాసికి చదువుకోవటానికి వెళ్లిన భయ్యాజీ దాణీ తమ అధ్యాపకులైన గురూజీని సంఘ శాఖకి తీసుకుని వచ్చారు. అటల్‌బిహారీ వాజపేయి, సుందర్‌సింగ్ భండారి, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వంటి వారు భావూరావ్ దేవరస్ కార్యసాధన ఫలితంగా లభించిన వారే. స్వయంసేవక్ తాను వెళ్లిన చోటల్లా సంఘాన్ని వెంటబెట్టుకుని వెళ్లాలి అన్న భావన డాక్టర్జీ ద్వారా లభించిన వారసత్వం. ఈ దృష్టియే సంఘకార్య విస్తరణకు ముఖ్య కారణం. సంఘ కార్యం విశ్వవ్యాప్తం కావటానికి కూడా ఇదే




కారణం. 1948లో ఆఫ్రికా, కెన్యాకి వెళ్లిన గుజరాత్ వ్యాపారస్తులు అక్కడ సంఘకార్యాన్ని ప్రారంభించారు. విదేశంలో ప్రారంభమైన మొట్టమొదటి శాఖ అదే. ఈ రోజు 40కి మించి దేశాలలో సంఘకార్యం నడుస్తోంది.

**దేశ సేవే ప్రథమ కర్తవ్యం**

సంఘకార్యం అంటేనే సమాజ సంఘటన అని అర్థం. సామాజిక వ్యవస్థలో అనేక కోణాలున్నాయి. శిక్షణ, కృషి, వ్యాపారం, ధార్మిక రంగం, రాజకీయ రంగం మొదలైనవి. అంతేకాకుండా సమాజంలో అనేక ఘటకాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు విద్యార్థులు, కార్మికులు, మహిళలు, మఠాధిపతులు, గిరిజనులు, న్యాయవాదులు మొదలైనవాళ్లు. సమాజ సంఘటన అంటే ఈ అన్ని ఘటకాల సంఘటన అని అర్థం. ప్రతి క్షేత్రం ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలూ వేరువేరుగా ఉంటాయి. కాబట్టి వాటి కార్యపద్ధతి కూడా వాటికనుగుణంగా ఉండాలి. కానీ మూలతత్త్వం మాత్రం ఒకటే 'దేశ సేవే ప్రథమ కర్తవ్యం' (nation first) అనే భావనతో పనిచేయాలి.

సమాజంలోని అన్ని ఘటకాలలోకి స్వయంసేవకులు వెళ్లారు. అక్కడ సంఘటనా కార్యాన్ని ప్రారంభించారు. ఆయా క్షేత్రాలనూ ప్రభావితం చేశారు. అలా ఉద్భవించిన మొదటి సంఘటన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్. దేశంలో అతిపెద్ద విద్యార్థి సంస్థ ఇది. దత్తోపంత్‌జీ భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్)ని స్థాపించి, పెంచి పోషించారు. అది ఇప్పుడు అతిపెద్ద కార్మిక సంస్థ. అంతేకాదు, భారతీయ కిసాన్ సంఘ్, స్వదేశీ జాగరణ మంచ్, సామాజిక సమరసతా మంచ్ కూడా ఆయన ప్రేరణతో ప్రారంభమైనవే. శిక్షణ క్షేత్రంలో మొట్టమొదట ఉత్తరప్రదేశ్‌లో సరస్వతీ శిశుమందిర్ ప్రారంభించారు. ఈనాడు విద్యాభారతి సంస్థ ఆధ్వర్యంలో కొన్నివేల పాఠశాలలు నిర్వహిస్తున్నారు. వనవాసీ క్షేత్రంలో వనవాసీ కల్యాణ ఆశ్రమం సక్రియంగా ఉంది. ధార్మిక క్షేత్రంలో గురూజీ స్వతహాగా ముందుండి స్థాపింపచేసిన సంస్థ విశ్వహిందూ పరిషత్. కానీ గురూజీ ఎప్పుడూ విశ్వహిందూ పరిషత్ పదాధికారిగా లేరు. న్యాయవాద రంగంలో అధివక్త పరిషత్, వైద్యరంగంలో ఆరోగ్య భారతి పనిచేస్తున్నాయి. సేవాభారతి పేర నడుస్తున్న సేవా కార్యక్రమాలు లక్షన్నర వరకు ఉన్నాయి. ఇలా 35 కన్నా ఎక్కువ క్షేత్రాలలో స్వయంసేవకులు పనిచేస్తున్నారు. అంతేకాకుండా 40కి మించి దేశాలలో 'హిందూ స్వయంసేవక్ సంఘ్' పేరుతో సంఘకార్యం నడుస్తోంది.

**దేశభక్తికి ప్రతీక-ఆర్‌ఎస్‌ఎస్**

'భారత భవిష్యత్తు దివ్యంగా ఉండాలంటే, జాతీయతలో ఆధ్యాత్మిక భావన, వ్యక్తిలో జాతీయ భావనతో జాగృతం చేయాల్సి ఉంటుంది.' (spiritualise the nation and nationalise the person) అని భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అనేవారు. ధార్మిక, ఆధ్యాత్మిక భావ జాగరణ కార్యాన్ని అనాదిగా సాధుసంతులు, కథాకారులు, హరిదాసులు, కవులు చేస్తూ వచ్చారు. వర్తమానంలో కూడా పూజ్య శ్రీ సత్యసాయిబాబా, పండిట్ రవిశంకర్ గురూజీ, మాతా అమృతానందమయి వంటివారు తమ తమ ఆశ్రమాల ద్వారా లక్షలాది ప్రజలకు ఈ మార్గాన్నే బోధించారు, బోధిస్తున్నారు. సామాన్య ప్రజలలో జాతీయతా భావాన్ని జాగృతం చేసే మహత్తర కార్యాన్ని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చేపట్టింది. అందుకే సంఘం దేశభక్తికి పర్యాయ పదంగా మారింది. స్వయంసేవక్ అంటే ఒక నికార్సైన దేశభక్తుడని సంఘ విరోధులు కూడా ఒప్పుకుంటారు.

**నిరంతర పరివర్తన**

వేల కార్యకర్తల నిరంతర పరిశ్రమ పరిణామంగా దేశం యావత్తూ నవ హిందూ చైతన్య జాగృతి మనకు కనిపిస్తుంది. దీని ఫలితమే రామమందిర నిర్మాణం, ప్రపంచ యోగా దినం, స్వదేశీ జీవన శైలి, గోహత్య నిషేధం వంటివి సాధ్యం కాసాగాయి. దీనివల్ల ప్రపంచ దేశాల్లో భారత ప్రతిష్ఠ పెరిగింది. అమెరికా లాంటి దేశాలు భారతదేశాన్ని గౌరవభావంతో చూడసాగాయి. అయితే ఇదంతా మన సిద్ధాంత విరోధులకు మాత్రం మింగుడు పడటంలేదు.

**విశ్వకల్యాణం కోసమే..**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే ఒక అద్వితీయమైన ప్రయోగం. తన అస్తిత్వం, చరిత్ర వల్ల ప్రపంచ గమనాన్ని ప్రభావితం చేస్తున్న ఒక గొప్ప సంఘటన అంటే అతిశయోక్తి కాదేమో. వేల మందిని సమాజ సంఘటన కార్యానికి జోడిస్తూ, జీవన రంగాలన్నిటినీ ప్రభావితం చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ దిగ్విజయ గమనాన్ని చూస్తుంటే ఎవరికైనా ఆశ్చర్యం, అభిమానం కలుగుతాయి. భారతదేశం పరమ వైభవంతోపాటు విశ్వకల్యాణం కూడా ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం. ఈ మహత్తర కార్యంలో అందరూ తమవంతు చేయూతనిచ్చి, సంపూర్ణ శక్తితో పని చేయాల్సిన సమయం ఇది. అలా చేస్తారు, చేయాలన్నదే ఈ విజయదశమి సందేశం.

వ్యాసకర్త: క్షేత్ర ప్రచారక్

అను: పరిమళ




**దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందంతో 1947 ఆగస్టు 15న దేశమంతా బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకుంటే హైదరాబాద్ నిజాం మాత్రం తపంచాలు పేల్పించి ప్రజల ప్రాణాలు తీశాడు. ఇది ఒక వైపరీత్యం. ఆ విపరీత, విషాద ఘట్టాలపై నైజాంలో 'రణరక్కసి కరాళ నృత్యం రాల్చిన పసి ప్రాణాలెన్నో, ధనవంతుల అకృత్యాలకు దబలైన బతుకులెన్నో, ఒక రాజును గెలిపించుటలో ఒరిగిన కంఠాలెన్నో' అని దాశరథి కృష్ణమాచార్యులు అన్నారు.**

# అక్కడ మోదం.. ఇక్కడ ఖేదం

# రజాకార్ పోషకుడి బేష

మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాదు సంస్థానానికి చివరి నిజాం. బ్రిటిష్ పాలకులకు విశ్వాసపాత్రుడైన మిత్రుడిగా వలస వ్యతిరేకులపై సైన్యాలను నడిపి, వలస పాలకులకు కొమ్ము కాసి ప్రజ జీవనాన్ని అల్లకల్లోలం చేశాడు. ప్రజల నుండి వంద రకాల పన్నులు వసూలు చేసుకునే అధికారం దొరలకి దఖలు పరచాడు. ఆ దొరల గడీల్లో జరిగిన అకృత్యాలు అన్నీ ఇన్నీ కావు. వారి నుంచి తనకు క్రమం తప్పకుండా నజరానాలు, కప్పాలు వస్తే చాలు అన్నట్లుండే వాడు. అలా ప్రపంచంలోనే రెండవ పెద్ద ధనవంతుడిగా పేరు మోశాడు. ప్రజల నెత్తుటితో పోగుపడిన ధనంలో 10వ వంతు సొంత ఖర్చులకే ఉపయోగించేవాడు. ప్రపంచ విహారం చేయడానికి దక్కన్ ఎయిర్‌లైన్స్‌ను ఖరీదు చేశాడు.

'ప్రాణములొడ్డి ఘోర అడవులను పడగొట్టి మంచి మాగాణములన్ సృజించి, ఎముకలు నుసిజేసి పొలాలు దున్ని భోషాణముల నిండా నవాబుకు స్వర్ణము నింపిన రైతులదీ తెలంగాణము' అన్నారు దాశరథి.

పంద్రాగస్టున మౌంట్ బాటెన్ ప్రణాళిక ప్రకారం భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినా దేశం రెండు ముక్కలైంది. అవి ఇండియన్ యూనియన్, పాకిస్థాన్. స్థానిక సంస్థానాలు రెండు దేశాలలో దేనిలోనైనా చేరవచ్చు. కానీ తాను స్వతంత్ర రాజ్యంగా కొనసాగడానికే మొగ్గు చూపాడు నిజాం. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ భారత్‌కు అనుకూలంగా ఉండే సంస్థానాలన్నిటినీ భారత్‌లో చేర్చారు. దక్షిణ భారత్ నడిబొడ్డున గల హైదరాబాద్ మాత్రం విలీనానికి అంగీకరించలేదు. అమెరికా అధ్యక్షుడు ట్రూమెన్‌ను కలిశాడు. ఐక్యరాజ్య సమితిలో కేసు వేశాడు, 85 శాతం హిందూ ప్రజలను భయభ్రాంతులను చేసి తనకు అనుకూలంగా మార్చుకోవడానికి నరరూప రాక్షసుడిగా చెప్పదగిన కాసిం రజ్వీని రప్పించాడు. అతని అనుయాయులే రజాకారులు. హిందూ ప్రజలపై పెద్ద ఎత్తున దురాగతాలకు పాల్పడ్డారు.

'మా నిజాం నవాబు జన్మ జన్మల బూజు' అని దాశరథి నిప్పులు చెరిగారు. 'గోల్కొండ ఖిల్లా కింద గోరీ కడతాం' అని యాదగిరి పాటెత్తుకున్నాడు. 'తూ కిషన్ పర్షాద్ హైతో మై ఖుదా పర్షాద్'..' పర్షాద్' అంటే ప్రసాదం. నువ్వు కృష్ణుడి ప్రసాదమైతే, నేను ఖుదా ప్రసాదాన్ని అంటూ దాడులకు తెగబడి హిందువుల గుర్తుల మీద బొట్లపైన మతద్వేషాన్ని వెళ్లగక్కడంతో ఆ దాష్టీకాన్ని భరించలేకే గిరిజన నాయకుడు కొమరం భీం, చాకలి ఐలమ్మ తిరగబడ్డారు. అబీద్ రోడ్డులో నారాయణరావు పవర్ నిజాంపై బాంబు విసిరాడు.

రజాకారులు బలవంతంగా పన్నులు వసూలు చేసేవారు. చెల్లించలేని వారి గోళ్ల కింద మాంసం కత్తిరించి, గోళ్లు ఊడబీకేవారు. భర్తల ముందే భార్యలపై అత్యాచారం చేయడం, రజాకారులకు భయపడి ఎవరైనా పారిపోతే వారి ఆచూకీ చెప్పాలంటూ వారి భార్యలను వేధించేవారు. లేకపోతే ఇంట్లో పిల్లల్ని పైకి ఎగరవేసి కత్తికి గుచ్చి చంపేవారు. రజాకార్ల దండు గుర్రాలపై వెళుతూంటే ప్రజలు ఇళ్ల తలుపులు మూసుకుని వాటి సందుల్లోంచి చూసేవారట. వాళ్లు వెళ్తున్నప్పుడు పొరపాటున ఎవరైనా ఎదురైతే గుర్రాలకు కట్టి పాశవికంగా చచ్చేదాకా ఈడ్చుకు వెళ్లేవారట. భారత ప్రభుత్వానికి సహకరించే వారిని చంపుతామని బెదిరించేవారు. ఆ సమయంలో 32 వేల మంది స్థానికులు మిలిటరీ కంటోన్మెంట్‌లో దాక్కున్నారు. ప్రజల భాష తెలుగును నిజాం నిషేధించాడు. తెలుగు పత్రికలను దొంగతనంగా చదువుకోవాల్సి వచ్చేది. హిందూ పండుగలు నిషేధించి, బొట్టు పెట్టుకుంటే రజాకారులు తమ నాలుకతో నాకేసేవారు.

హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర్య రాజ్యంగా ఉంచాలని కాసింను నిజాం తన ప్రతినిధిగా ఢిల్లీకి పంపాడు. హైదరాబాద్‌ను ఇండియన్ యూనియన్‌లో కలిపితే మేము ఒప్పుకోబోమని, అలా జరిగితే అక్కడి కోటిమందిని ఊచకోత కోస్తామన్న కాసిం బెదిరింపులను సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఏ మాత్రం లక్ష్యపెట్టలేదు. 'నీకు ఇద్దరు భార్యలు ఆరుగురు పిల్లలు మాత్రమే ఉన్నారు. కానీ మీ నిజాంకు పదుల సంఖ్యలో భార్యలు, వందల సంఖ్యలో పిల్లలున్నారు. వారంతా క్షేమంగా ఉండాలన్నదే మా కోరిక' అని సమాధానమిచ్చారు. దానితో కాసిం దౌత్యం బెడిసికొట్టింది. అమెరికా అధ్యక్షుడు ట్రూమెన్ ద్వారా



మీర్ ఉస్మాన్
అలీఖాన్

చివరి ప్రయత్నంగా ఐక్యరాజ్య సమితికి కూడా విన్నవించుకున్నాడు.

హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేయడానికే మొగ్గుచూపిన షోయబ్ ఉల్లాఖాన్ వంటి దేశభక్తులను హత్య చేశారు. రజాకార్లు కాసిం రజ్వీ నాయకత్వంలో హిందూ జనాభాపై హింసాత్మక దాడులు ప్రారంభించారు. దానితో పోలీసు చర్య ద్వారా రజాకార్లను, నైజాం సైన్యాన్ని ఓడించి హైదరాబాద్‌ను భారత్‌లో విలీనం చేశారు. రజాకార్లు హిందువులపై చేసిన హింసాకాండ, మారణకాండ వర్ణనాతీతం.

ఇనుగుర్తిలో ఒద్దిరాజు సోదరులు ఓ గ్రంథాలయాన్ని, ఓ పత్రికను నడుపుతూ తమకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారనే కారణంతో 1922 దాడి చేసి వాటిని తగులబెట్టారు. షోయబ్ ఉల్లాఖాన్ 'ఇమ్రోజ్'

## ...రతు రాజీ

అనే పత్రిక ద్వారా నిరంకుశ నిజాం పాలనను ఎండగట్టాడు. మత దురహంకారాన్ని నిలదీశాడు. రజాకారుల చర్యలను నిష్పక్ష పాతంగా, నిర్భయంగా రాశాడు. అతను పత్రిక ఆఫీసు నుంచి ఇంటికి వెళుతుండగా (1948 ఆగస్టు 22న) హత్య చేశారు. సురవరం ప్రతాపరెడ్డి 'గోలకొండ' పత్రిక ద్వారా నిజాంకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు. అనేక గ్రామాల ప్రజలు గ్రామ రక్షక దళాలుగా సంఘటితమై రజాకార్లను ఎదుర్కొన్నారు. వీర భైరాన్‌పల్లి, పెనుమానూరు, పరకాల, నెల్లికుదురు, కుటిగల్, లింగాపూర్, దూల్మిట్ట సంఘటనలు వాటిలో ప్రధానమైనవి. భైరాన్‌పల్లిని కేంద్రంగా చేసుకుని రజాకార్ల దాడులను తిప్పికొట్టారు. వీరిలో దువ్వూరి రామిరెడ్డి, మురళీధరరావు, ముకుందరెడ్డి నాయకత్వంలో కాపుకాసి గెరిల్లా దాడులు చేశారు. లింగాపూర్, దుల్మిట్ట గ్రామాల్లో దోచుకున్న సంపదను ఎత్తుకెళుతుండగా, స్వాధీనం చేసుకున్నారు. భైరాన్‌పల్లి రక్షక దళంపై రజాకార్లు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. అయితే వారు బురుజులో ఉండుట వలన ప్రాణాలతో బయట పడ్డారు. బురుజుపై మూడుసార్లు దాడి చేసి విఫలమయ్యారు కానీ 1948 ఆగస్టు 27 అర్ధరాత్రి 1200 మంది సైన్యంతో ఖాసీలద్నూర్ గ్రామానికి చేరుకొని 96 మందిని కాల్చి చంపి స్త్రీలను వివస్త్రాలను చేసి బతుకమ్మ ఆడించారు. ఆ అవమానాన్ని తట్టుకోలేక కొందరు మహిళలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఓజమ్మ అనే భైరాన్‌పల్లె సమరయోధురాలు చెప్పారు. ఇక్కడ పోరు జరుగుతుండగా కొందరు రజాకార్లు కూటిగల్



కాసిం రజ్వీ

గ్రామంపై దాడి చేసి అనేక మందిని చంపారు. ఆ మారణహోమం నుంచి తప్పించుకున్నానని వంగపల్లి బాలయ్య అనే గ్రామస్థుడు చెప్పారు.

నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన మరో పోరుగడ్డ 'పరకాల' ఇది సూర్యాపేట దగ్గరలో ఉంది. సెప్టెంబర్ 2వ తేదీన పరకాల తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని నిర్ణయించుకున్న ఉద్యమ నేతలు ప్రతి గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. పోలీసులు వరంగల్ జిల్లాలో అన్ని సమావేశాలను నిషేధించారు. అయినప్పటికీ సమీప గ్రామాల నుంచి దాదాపు 1500 మంది కార్యకర్తలు జెండావిష్కరణకు బయలుదేరారు. వారు చాపలబండ వద్దకు వచ్చేసరికి రజాకార్లు విచక్షణారహితంగా కాల్పులు జరపగా 22 మంది అక్కడికక్కడే మరణించారు. 10 మంది గాయపడ్డారు. పరకాల వీరుల్లో వడ్డేపల్లి వీరయ్య, ఆకుతోట మల్లయ్య మొదలైన వారి చరిత్ర ముందు



సర్దార్ పటేల్ ముందు లొంగిపోయిన నిజాం

తరాలకు తెలిసేలా అక్కడ అమరధామం నిర్మించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2వ తేదీన దానికి నివాళులర్పిస్తారు.

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని 'పెరుమాండ్ల సంకీస' పల్లెవాసులు రజాకారులతో పోరాడడానికి సైనిక శిక్షణ తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రజాకార్లు ఓ రోజు రాత్రి ఊరుపైబడి మహిళలపై అత్యాచారాలకు పాల్పడి, రైతులను బంధించి కాల్పులు జరిపారు. కొన ఊపిరితో ఉన్న మరికొందరిని గడ్డివాముల్లో వేసి సజీవ దహనం చేశారు. ఆ సంఘటనలో 21 మంది అమరులయ్యారు. కూరపాటి సత్తయ్య, గుండా ముత్తయ్య, కాశం లక్ష్మీ నరసయ్య, బీరెడ్డి నరసయ్య, దేశబోయిన వీర వెంకటయ్య, కనకం కిష్టయ్య, కనకం సర్వయ్య, గుండ్రాతి రామయ్య, తీరాలా గురవయ్య, రామయ్య, బాలయ్య నాయిని అప్పయ్య, సోమన బోయిన రాములు, శెట్టి పేద నరసయ్య, రామయ్య చైనా నరసయ్య, దాసరి కిష్టయ్య మొదలైనవారు అగ్నికి ఆహుతయ్యారు.

ప్రజలు ఓ రోజు రాత్రి కత్తులు, కర్రలు, కారం పొడి, బాంబులతో నెల్లికుదురు ఠాణాపై దాడి చేసి విజయం సాధించారు. ఆనపకాయ బుర్రలో ఎండుమిర్చి నింపి అందులో నిప్పులు వేసి బాగా పొగ వచ్చేటట్లు చేసి దాన్ని ఠాణాపై విసిరారు. మూడు రోజుల పాటు కాల్పులు జరిగాయి. చివరకు నాలుగో రోజు నిజాం సైనికులు, రజాకార్లు లొంగిపోయారు.

నిజాం ఎన్ని పన్నాగాలు పన్నినా, దురాగతాలు చేసినా చివరకు సర్దార్ పటేల్ చొరవ, పట్టుదల మేరకు సైనిక చర్య ద్వారా భారత సైన్యం 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్‌ను చుట్టుముట్టడించి (ఆపరేషన్ పోలో) నిజాంను 1948 సెప్టెంబర్ 17న లొంగదీసుకోగలిగింది.

**'దగాకోరు బటాచోర్ రజాకారు పోషకుడవు. దిగిపొమ్మని జగత్తంత నగరాలు కొడుతున్నది. దిగిపోవోయ్, తెగిపోవోయ్'** అన్న దాశరథి నినాదం ఫలించినట్లయింది.

కాసిం రజ్వీ పాకిస్థాన్ పారిపోయాడు. చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 24 ఫిబ్రవరి 1967లో మరణించాడు. ★



**కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు

కథ

# బైరేగి బావాజీ

## పొత్తూరు రాజేంద్ర ప్రసాద్‌వర్మ

"బావాజీ" జయ నెమ్మదిగా పిలిచింది. తండ్రికి ఎదురుగా రాకుండా గొడ్లసావిడిలో వాల్చిన మంచం పక్కన నిల్చుని.

కూర్చుని దూడ వెయ్యికు గడ్డి తినిపిస్తున్న రామచంద్రరాజు తలెత్తి కూతురు వైపు చూసాడు.

"మా రాజు గారు.. అదే మీ అల్లుడు గారు.. కొత్తగా మనింట్లో పుట్టిన దూడను నాతో పంపించమని మిమ్మల్ని అడగమన్నారు..." జయ మాటలు నెమ్మదిగా అన్నా ఆయనకు ములుకుల్లా గుచ్చుకున్నాయి

గడ్డి పరకలు మేస్తున్న దూడను, దానిని ఆనుకుని కర్రకు కట్టిన తల్లి ఆవును మార్చిమార్చి చూసాడు. తర్వాత కూతురు వైపు తిరిగి. "ఈ దూడంటే నాకు ఎంతో ఇష్టమమ్మా." అన్నాడు దానిని దగ్గరకు తీసుకుంటూ...

"ఎందుకో ఆయన గారికి ఈ లేగ దూడ మీద మనసయ్యింది. ఇది కాస్త పెరిగి పెద్దయితే ఇంట్లో పాలకు కూడా ఇబ్బంది ఉండదని చెప్పమన్నారు.."

రామచంద్రరాజు ఏమీ మాట్లాడలేదు. గోధుమ రంగులో ముద్దొస్తున్న దూడను తల్లి పక్కన పడుకోబెట్టి మంచం వెనుక నిల్చున్న కూతురు వైపు చూసి.." కొత్తగా పుట్టిన ఈ ఆవు దూడే అల్లుడు గారికి కావల్సి వచ్చిందా? పాడి ఆవు కావాలంటే సంతలో కొనుక్కోవచ్చు కదా?" పాకలోంచి ఇంటిలోకి నడిచారు.

కూతురు జయ కూడా తండ్రి వెంటే నడుస్తూ.. "బావాజీ.. మీరు ఇస్తామన్న కట్నం డబ్బులు కూడా పూర్తిగా ఇవ్వలేదని అత్తయ్య గారు కూడా మూడు సార్లు అన్నారు. ఎలాగైనా ఆవుదూడను పంపించమన్నారు.."

అల్లుడు ఏటుకూరి కుమారరాజు పట్టుదల రామచంద్రరాజుకు తెలుసు. తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అనే రకమన్న విషయం చిన్నతనం నుంచీ చూస్తున్నాడు. బంధుత్వాలు కొనసాగాలని మేనమామ పదే పదే బతిమిలాడ బట్టి ఈ సంబంధానికి ఒప్పుకున్నాడు. కానీ జూట్ మిల్లులో కార్మికుడిగా పని చేసేవాడికి తన ముద్దుల కూతుర్ని ఇవ్వాలని ఎప్పుడూ అనుకోలేదు.

"బావాజీ.. మా రాజుగారి పట్టుదల మీకు తెలియంది కాదు. దూడను తీసుకుని రాకపోతే నన్ను కూడా వాళ్లింటికి రావద్దని కూడా చెప్పారు.."

రామచంద్రరాజు కూతురు వైపు చూసాడు. తలొంచుకుని ఓ వార నిల్చుంది. మాసిపోయిన చీర జాకెట్టు వేసుకుంది. పెళ్లయి నాలుగేళ్లయినా ఇంతవరకు పిల్లలు పుట్టలేదు. పెళ్లి చేసినా పెట్టింది పెద్దగా ఏమీ లేదు. కట్న కానుకల ఊసే లేదు. అమాయకంగా అడుగుతున్న కూతురు పట్ల జాలి కలిగింది..

"చూద్దాంలే.. జయమ్మా." అంటూ బైట గోలెంలో చెంబును ముంచి కాళ్లు కడుక్కుని ఇంటిలోకి వెళ్లిపోయాడు. జయ తండ్రి వెళ్లిన వైపే చూస్తుండిపోయింది.

అత్తవారింటి నుంచి వచ్చి రెండు వారాలు దాటిపోయింది. అత్తవారిది రాయినిపేట చిన్న పల్లెటూరు. రాజుల తాళ్లవలసను ఆనుకుని ఉంటుంది.. పెళ్లయినప్పుడు అందరు అమ్మాయిల్లాగా ఆమె కూడా ఎన్నో కలలుకంది. పేద క్షత్రియ కుటుంబంలో పుట్టిన తనకు అంతకన్నా మంచి సంబంధం తీసుకురావడం బావాజీకి కష్టమని తెలుసు. అందుకే తన అత్తవారిల్లు మేడిల్లు కాకపోయినా సరిపెట్టుకుంది. చిన్న పూరిపాకనే ఇంద్ర భవనంగా భావించింది. భర్త చేసే జూట్ మిల్లు ఉద్యోగానికి వచ్చే జీతం ఇంటిలో వారి పోషణకు సరిపోక పోయినా ప్రతినెలా పుట్టింటి నుంచి బావాజీ పంపించే పచారీ సామాన్లు, తిండి గింజలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. రోజువారీ జీవితం నిస్సారంగా గడుస్తున్నా తల్లి దండ్రుల వెన్ను దన్నులు జయకు ధైర్యాన్ని ఇచ్చేవి.

"జయమ్మా.. ఏమి చేస్తున్నావు?" ఇంటి లోపలి నుంచి అమ్మయ్య గట్టిగా పిలవడంతో జయ ఆలోచనల నుంచి బైటపడింది.

"వస్తున్నా అమ్మా." ఇంటి లోపలికి దారి తీసింది. బావాజీ అని పిలిచే తండ్రి అంటే చిన్నతనం నుంచి

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది



ఒక లాంటి భయం ఉండేది.

కానీ అమ్మయ్య వద్ద అటువంటిది ఏమీ ఉండేది కాదు. ఏ విషయమైనా తనతో నేరుగా చెప్పగలిగేది.

'ఫలహారం తినకుండా ఏమీ చేస్తున్నావమ్మా..'' అంది తల్లి లక్ష్మి

పీట వేసి దాని ముందు కంచంలో ఉప్మా పెట్టి...'' చాలా పొద్దు పోయింది. తిను తల్లి..'' అంది ప్రేమగా.

తల్లి చూపించిన ప్రేమకు జయకు ఏదోలా అయిపోయింది.

పెళ్లయి అత్తారింటికి వెళ్లాక ఎన్ని ఆనందాలు కోల్పోయిందో ఆమెకు గుర్తుకు వచ్చాయి... అప్రయత్నంగా పీట మీద కూర్చుంది

భర్త కోరికను తల్లితో చెప్పా లని అనుకుంది.

''అమ్మయ్యా.. ఇందాక బావాజీతో చెప్పాను. నువ్వు కూడా ఆయనతో చెప్పి ఒప్పించాలి..''

"ఏమిటి జయా.." ఆమె విస్మయంగా అడిగింది.

"మీ అల్లుడిగారి మొండి పట్టుదల గురించి తెలుసు కదా? మనింట్లో కొత్తగా పుట్టిన లేగదూడను తోలుకుని రమ్మని నన్ను ఇక్కడికి పంపేటప్పుడు చెప్పారు.

ఆవుదూడ కాస్త పెరిగి పెద్దయిన తర్వాత పాలకు ఉపయోగపడు తుందని ఆయన గారి ఆలోచన'' జయ నెమ్మదిగా తల్లితో చెప్పింది.

ఆమె కూతురు వైపు ఎగాదిగా చూస్తూ.. "అందుకా నువ్వు వచ్చావు? ఆవు ఈనిందని కబురు చేస్తే సరదా పడి వచ్చావనుకున్నాను... ఏకంగా పుట్టిన లేగ దూడ మీదే అల్లుడుగారు కన్నేసారన్నమాట. మీ బావాజీ ఈ ఆవు పాలను రెండు మూడిళ్లకు ఇస్తూ వచ్చిన దాంతో కొన్ని ఖర్చులను గట్టెక్కి స్తున్నారు. దూడ పుట్టింది కదా... అది కూడా కొంత ఉపయోగపడుతుందని ఎంతో ఆశ పడుతున్నారు. అల్లుడు గారు దూడను అడుగుతున్నారని నువ్వు చల్లగా చెబుతున్నావు..'' ఆమె కూతురు అమాయకపు మొహంవైపు సూటిగా చూస్తూ చెప్పింది.

జయ తల్లి మాటలకు ఏమీ సమాధానం చెప్పలేదు.

కుమార రాజు కోపం ఆమెకు గుర్తుకు వచ్చింది. అతని మాట చెల్లుబాటు కాకపోతే ఎంతలా పిచ్చెక్కి పోతాడో జయకు బాగా తెలుసు. దూడను తీసుకుని తాను అత్తారింటికి వెళ్లకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో...




తిన్న కంచాన్ని నీళ్ల కుండీ పక్కన పెట్టి జయ చేతులు కడుక్కుంది. తడి చేతుల్ని చీర చెంగుతో తుడుచుకుంటూ తల్లి దగ్గరకు వచ్చి. "లేగదూడతో రాయినిపేట రాకపోతే నన్ను కూడా వాళ్లింటికి రావద్దని అన్నారు.

పుట్టింట్లోనే ఆవుల్ని కాసుకుని ఉండిపోమని కోపంగా చెప్పారు. ఆవు పెయ్యి కోసం బావాజీ, నువ్వు ఎందుకిలా అయిపోతున్నారో అర్థం కావడం లేదు..'' జయ కూడా తల్లితో కాస్త ధైర్యం తెచ్చుకుని చెప్పింది.

"అమ్మా జయా... నీకు అర్థం కావడం లేదు. తల్లి పిల్లల్ని వేరు చేయగలమా చెప్పు? దూడ పెయ్యను వదిలి ఆవు ఇక్కడ ఉండగలదా?"

ఇంతలో వీధిలోకి ఎవరో రైతు వచ్చాడు.. "భైరేగి రాజు గారూ పశువుల డాక్టరు వచ్చాడండి. ఆవుల్ని, గేదెల్ని చూసి మందులిస్తున్నాడు." అన్నాడు

ఈ మాటలు విని ఇంటి లోపల ఉన్న రామ చంద్రరాజు బైటికి వచ్చాడు. అతని పేరు రామ చంద్రరాజు అయినా ఆ పేరు చాలామందికి తెలీదు. చిన్నప్పటి నుంచి భైరేగిరాజు గారూ! అంటూనే అందరూ పిలుస్తుంటారు.

"అందరూ పశువుల్ని చూపించుకుంటున్నారు.

మీ ఆవును కూడా తీసుకురండి" అంటూ వెళ్లిపోయాడు.

రామచంద్రరాజు గబగబా పశువుల దొడ్లోకి వెళ్లి తువ్వాలు చేతుల్లో పెట్టుకుని కింద నున్న లేగ దూడను ఎత్తుకుని దాని మీద పడుకోబెట్టుకున్నాడు. తల్లి ఆవు అతని వైపు అయోమయంగా చూసింది. తన పిల్లను ఎక్కడికో తీసుకుని వెళుతున్నారని దానికి అర్థం అయింది. లేచి నిల్చుంది.

రామచంద్రరాజు రాటకు ఆవును కట్టిన తాడును విప్పాడు. ఎత్తుకున్న దూడతో ఇంటిలో నుంచి బైటికి వచ్చాడు. తల్లి ఆవు అనుసరించింది. జయ వెళుతున్న తండ్రి వైపు చూస్తుండిపోయింది.

'చూసావా జయమ్మా... మీ బావాజీకి ఈ ఆవు అంటే ఎంతిష్టమో.. దానికి ఏ చిన్న కష్టం లేకుండా చిన్నప్పటి నుంచి పెంచారు. అది చూలుతో ఉన్నప్పుడు కూడా క్షణం వదిలి పెట్టేవారు కాదు. అందుకే పశువుల డాక్టరు వచ్చాడంటే పరుగెడుతున్నారు. దానికి ఏ ఇబ్బంది లేదు అయినా డాక్టరుకు చూపించాలన్న తపనతో వెళుతున్నారు.." అంది తల్లి లక్ష్మి.

"బావాజీకి ఈ దూడను ఇవ్వడం కష్టమైతే పాలిచ్చే ఆవును కొనిస్తే సరిపోతుంది కదా.."జయ తల్లితో యధాలాపంగా అంది. అలా అంటున్నప్పుడు తల్లి మొహం వైపు చూడలేకపోయింది

"నీ పెళ్లి కోసం చేసిన అప్పులను ఇంకా తీర్చ లేదు. అసలుకు వడ్డీలు కడుతున్నారు. రోజు గడవడమే కష్టంగా ఉంది. ఈ పరిస్థితుల్లో పాడి ఆవును కొనడం ఎంత కష్టమో తెలుసా?" తల్లి మాటలు జయకు కాస్త బాధ కలిగించాయి.

"బావాజీకి ఈ దూడను ఇవ్వడం కష్టమైతే పాలిచ్చే ఆవును కొనిస్తే సరిపోతుంది కదా.."జయ తల్లితో యధాలాపంగా అంది. అలా అంటున్నప్పుడు తల్లి మొహం వైపు చూడలేకపోయింది. "నీ పెళ్లి కోసం చేసిన అప్పులను ఇంకా తీర్చ లేదు. అసలుకు వడ్డీలు కడుతున్నారు. రోజు గడవడమే కష్టంగా ఉంది. ఈ పరిస్థితుల్లో పాడి ఆవును కొనడం ఎంత కష్టమో తెలుసా?" తల్లి మాటలు జయకు కాస్త బాధ కలిగించాయి.

బావాజీ మాటలు అమ్మయ్య మాటలు ఆమెకు చికాకును కూడా తెప్పించాయి. పుట్టింటిలో భర్త హుంకరింపులు, హెచ్చరికలు గుర్తుకువచ్చాయి.

తర్వాత తల్లి వైపు తిరిగి.. "పోనీలే అమ్మయ్యా... మరి రాయినిపేట వెళ్లనవరం లేదు ఇక్కడే బావాజీనీ నిన్నూ చూసుకుంటూ ఉండిపోతాను." అంటూ నెమ్మదిగా నడుచుకుని ఇంటిలోకి వెళ్లిపోయింది.

కూతురు నిష్ఠూరంగా ఆడిన మాటలు ఆమెకు బాధ కలిగించాయి. ఇంటిలో పరిస్థితులు చూస్తే దయనీయంగా ఉన్నాయి.

ముదునూరి వారి ఆడపడుచుగా పెళ్లి చేసుకుని అత్తింటికి... దండ కడియాలు, బంగారు కాలి పట్టీలు, ముక్కుపుడక, నాగరాలు ఎన్నో వస్తువులతో హుందాగా వచ్చింది. ఏడుగురు అన్నయ్యలకు ఒక్కర్తె చెల్లెలు కావడంతో వారంతా ఎంతో ఇష్టపడి కట్న కానుకలు భారీగా అందించారు. విజయనగరం అయ్యకోనేరు గట్టు కింద ఉన్న రాజుల వీధిలో ఉన్న పుట్టింటి నుంచి మేనాలో ఎక్కించి పంపించారు.

బంగారు వస్తువులన్నీ కాలక్రమంలో కలిసిపోయాయి. ఒంటి మీదనున్న బంగారు ఆభరణాలన్నీ ముందు తాకట్టుకు తర్వాత మార్వాడీ వద్దకు అమ్మకానికి వెళ్లిపోయాయి. రాజుల హోదాలు దర్జాలకు ఉన్నవన్ని కరిగిపోయాయి.

పెళ్లయిన పదేళ్లకు జయ పుట్టిన సమయానికి ఆస్తులన్నీ హారతి కర్పూరం అయిపోయాయి. జీవనానికి ఇబ్బందిగా ఉండేది.

## పోటీకీ ఎంపికైన కార్టూన్




జయకు దూరపు సంబంధం చేయాలంటే కట్న కానుకలు ఇవ్వాలని మేనమామ కొడుకు కుమార రాజుతో పెళ్లి జరిపించేసారు. కూతురు అత్త వారింటికి వెళ్లిపోయిన తర్వాత చాలా రోజులు బెంగ అనిపించింది. తర్వాత కొద్ది రోజుల్లోనే భార్యాభర్తలు సర్దుకున్నారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా? ఇప్పుడు మళ్లీ ఈ దూడ తంటా వచ్చి పడింది... ముదునూరి లక్ష్మిలో ఆలోచనల పరంపర.

* * *

"లక్ష్మీ.." రామచంద్రరాజు భార్యను పిలిచాడు.

మంచం మీద పడుకున్న భర్త వద్దకు వచ్చింది లక్ష్మి.

రామచంద్రరాజు కళ్లల్లో తడి చేరింది. "లక్ష్మీ. పెళ్లయినప్పుడు ఎన్నో నగలతో ఇంటికి వచ్చావు. నా అలవాట్లు వల్ల అవన్నీ నీ నుంచి మాయమైపోయాయి నా పేదరికంతో కలిసిపోయి నువ్వు కూడా నాతో సాధారణంగానే జీవిస్తున్నావు. ఇప్పుడు మనింటిలో పుట్టిన లేగదూడను అల్లుడుగారు తెమ్మంటున్నారని లేకపోతే అత్తింటికి రావద్దంటున్నారని జయ అంటున్నది.." ఆగాడు.

"ఏడుస్తున్నారా?"

"ఏడుపు నా కెప్పుడూ రాలేదు. మా బావాజీ చనిపోయినప్పుడు మొదటిసారి ఏడ్చాను. తర్వాత నాకు కంట్లో నుంచి ఎప్పుడూ చుక్క నీరు కూడా రాలేదు. కానీ ఇప్పుడు వస్తోంది" రెండు క్షణాలు ఏమీ మాట్లాడలేదు తర్వాత..

"గోమాతను చిన్నప్పటి నుంచి నా చేతులతో పెంచాను. నేను కుడితి కలిపి పెడితే కానీ తాగదు. నేను దగ్గరుంటే కాని పాలు తియ్యనివ్వదు. దానికి పుట్టిన బంగారు తల్లిని దాని నుంచి ఎలా దూరం చేయగలను"

భర్త మాటలు లక్ష్మిలో ఆలోచనలు రేపుతున్నాయి.

"అమ్మాయి నిద్ర పోయిందో లేదో తెలీదు. పక్క గదిలోకి మన మాటలు వినిపిస్తాయి నెమ్మదిగా మాట్లాడండి.." లక్ష్మి అనునయించింది.

"జయ చెప్పిన విషయం విన్న దగ్గర నుంచి నా మనసు మనసులో లేదు. లేగదూడను దాని తల్లి నుంచి విడదీయలేను కొత్త పాడిఆవును కొనాలంటే అంత స్తోమత మన దగ్గర లేదు. ఉన్న అప్పులకు తోడు కొత్తగా అప్పు చేయలేను. ఇప్పటికే చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఛస్తున్నాం. ఏమి చేయాలో

తెలియడం లేదు...” “అల్లుడు గారితో మాట్లాడి ఒప్పించవచ్చు కదా?”

‘లక్ష్మీ... మనం రాజులం. మనని మరొకరు అడిగారంటే మనం వారి కన్నా పదడుగులు పైన ఉన్నట్టు లెక్క. అడిగింది కూడా ఎవరు? నా మేనల్లుడే కదా! కుమారరాజు కూడా చాలా పౌరుషం కలిగిన మనిషి. తన మాట పోయిందని తెలిస్తే ఎంతో బాధపడిపోతాడు. ఇంకొకరికి అటువంటి బాధ కలిగించడం నాకు అసలు ఇష్టం లేదు... ”

“ఏనాడూ మీ మాటను కాదనలేదు. నా నగలన్నీ తాకట్టులోకి వెళ్లిపోయిన విషయం తెలుసుకుని మా అన్నయ్య జగన్నాథరాజు మీతో గొడవకు వద్దామని అనుకున్నారు. కానీ నేనే వారించాను. మీతో ఏడడుగులు నడిచిన తర్వాత అన్నీ మీతోనే. ఈ విషయంలో మీరే నిర్ణయం తీసుకున్నా పర్వాలేదు. మనకు పాలు లేకపోయినా ఆవువల్ల వస్తున్న ఆదాయం రాకపోయినా ఇబ్బంది లేదు. అమ్మాయి మాట పడకుండా చూసుకోవాలి...” లక్ష్మి ఒక్కో మాట భర్తతో చెబుతున్నప్పుడు ఆమె పెదవులు సన్నగా వణికాయి.

అయినా బైటికి కనిపించనివ్వలేదు.

✻ ✻ ✻

ఆవును అందంగా అలంకరించారు. కొమ్ములకు పసుపు రాసి కడుపు నిండా కుడితి పెట్టారు. లేగదూడను ఎత్తుకుని ముద్దులు పెట్టుకున్నారు. పాకను శుభ్రం చేసారు. జయ తండ్రి చేస్తున్న అన్ని పనులను గమనిస్తోంది. “జయమ్మా... అల్లుడుగారు ఎన్నింటికి వస్తారు?”

“వచ్చేస్తారు బావాజీ.. ఫోను కూడా చేసారు. ఏదో వ్యాన్ బెత్తాయించి తీసుకుని వస్తామని అన్నారు..”

“మధ్యాహ్నానికి అల్లుడు గారికి భోజనాలు సిద్ధం చేయమని అమ్మయ్యకు చెప్పు..” అలా చెబుతున్నప్పుడు రామచంద్రరాజు గొంతులో అదో లాంటి జీర...

“బావాజీ.. ఆయనతో పాటు నేను కూడా అత్తారింటికి వెళ్లిపోతాను అమ్మయ్యతో ఇందాకే చెప్పాను..” అంది జయ.

రామచంద్రరాజు కూతురు వైపు తలెత్తి చూసాడు అతని చూపుల్లో ఎటువంటి భావం కనిపించలేదు.

భోజనం టైం అయిపోయిన వరకు గొడ్ల శాలలోనే ఆవు, దాని లేగదూడ వద్దే ఉండిపోయాడు.. అల్లుడు కుమారరాజు వచ్చి... “రండి మామయ్యా! అత్తయ్య పిలుస్తున్నారు... భోజనానికి వెళదాం” అనడంతో ఈ లోకంలోకి వచ్చాడు

“ఎప్పుడు వచ్చారు? ఎలా ఉన్నారు” వంటి పరామర్శలు చేయడం మరిచి పోయి అతని వెనుకే వంట గదిలోకి వెళ్లి భోజనం చేసాడు.

భోజనం చేస్తున్నంత సేపూ అల్లుడు ఏవో కబుర్లు చెబుతూనే ఉన్నాడు. మీకు శ్రమ లేకుండా వ్యాన్



కూడా తీసుకుని వచ్చాను. లేగదూడను బాగా చూసుకుంటాను. మీకు వాటి మీదున్న ప్రేమ నాకు తెలియంది కాదు...”

భోజనం పూర్తి అయి చేతులు కడుక్కుంటుండగా అల్లుడి దగ్గరగా వచ్చి....” తల్లీబిడ్డల్ని విడదీయలేను కుమారరాజా. లేగ దూడను మాత్రమే మీకు ఇవ్వలేను. దాని తల్లిని కూడా పంపిస్తున్నాను...” అన్నాడు.. అలా అంటున్నప్పుడు అల్లుడి వైపు సూటిగా చూడలేకపోయాడు.

“నిజమా! బైరేగి మామయ్యా.. నేను గొప్ప అదృష్ట వంతుడ్ని.” అంటూ సంబరపడిపోయాడు. దూరంగా ఉన్న వ్యాన్ డ్రైవర్ని కేకేసి...” ఆవు దూడలు రెండింటిని అందులో ఎక్కించాలి ఎక్కడ బాగుంటుందో చూడు..” హుషారుగా అన్నాడు.

ఎత్తు ప్రదేశం కింద వ్యాన్‌ను ఉంచి ఆవును అతి కష్టం మీద ఎక్కించారు.. కిందనున్న పెయ్యి వైపు చూస్తూ తల్లి ఆవు గట్టిగా అరుస్తోంది.

జయ తన బట్టలు సర్దుకున్న పెట్టెను వ్యాన్ ముందు సీటులో పెట్టి ఎక్కడానికి సిద్ధంగా ఉంది

లక్ష్మీ ఇంటి అరుగులో నిల్చుని ఇదంతా చూస్తోంది

“లోపలున్న బొంత తీసుకుని రా... లేగ పిల్ల పడుకోవడానికి వ్యాన్ అనుకూలంగా లేదు..” భార్య లక్ష్మితో నెమ్మదిగా చెప్పాడు. అతని మాటల్లో ఆజ్ఞ లేదు. అభ్యర్ధన ఉంది. అది కూడా జాలిగా వినిపించింది. లక్ష్మి లోపలి నుంచి బొంత తీసుకుని వస్తే దాని పైన లేగ దూడను పడుకోబెట్టాడు రామచంద్రరాజు.

అప్పటివరకు అరుస్తున్న తల్లి ఆవు తన అరుపుల్ని ఆపి బొంత మీద పడుకున్న పిల్లని నాకడం ప్రారంభించింది.

“ఉదయాన్నే దీనికి కుడితి పెట్టాలి. తౌడు చిట్టు సిద్ధం చేసుకో. వెర్రి ముండకు నోరులేదు. అడగలేదు. ఆకలేస్తే గట్టిగా అరుస్తుంది అంతే! లేగపిల్లను కూడా జాగ్రత్తగా చూసుకో.. వీటినెప్పుడూ కొట్టొద్దు...” మరి మాటను పూర్తి చేయలేకపోయాడు.

రామచంద్రరాజు గొంతు గద్గదమైంది. అత్త మామల వద్ద సెలవు తీసుకుని కుమారరాజు వ్యాన్ ఎక్కాడు. అతనితో బాటు నవ్వుతూ జయ కూడా ఎక్కి కూర్చుంది. డ్రైవరు ఇంజను స్టార్టు చేసాడు.

ఆగమని డ్రైవరుకు సైగ చేసి గబగబా లోపలికి వెళ్లి గొడ్లశాలలో ఆవు కోసం ఎప్పుడో కొన్న గడ్డిని, చిట్టు బస్తాను తీసుకుని వ్యాన్‌లో పెట్టాడు.

వ్యాన్‌లో నిల్చున్న ఆవు గడ్డిని తింటూ.... రామచంద్రరాజు వైపు లక్ష్మి వైపు చూసింది.

దాని చూపు... ఎక్కడికి వెళ్లిపోతున్నానో.... ఎందుకు వెళ్లిపోతున్నానో తెలియనివిధంగా ఉంది.

రామచంద్రరాజు వ్యాన్ లోంచి చేతులు ఊపుతున్న కూతురు అల్లుడు వైపు చూశాడు. వారిద్దరి కళ్లల్లో ఆనందం తొణికిసలాడుతోంది.

వ్యాన్ ఉన్న ఆవు దూడల వైపు ఆశగా చూసాడు. ఆపుకున్న కన్నీళ్లు పొంగుకుని వచ్చాయి. ఆవు దూడలకు కన్నీటి పొర అడ్డంగా నిలిచింది. ★

## పోటీకీ ఎంపికైన కార్టూన్



# శాస్త్ర రంగంలో

శాస్త్రీయ విజ్ఞానం. ఈ రెండు పదాలకూ ఒకే ఒక శాశ్వత చిరునామా అసీమా చటర్జీ. అన్ని వాస్తవాలనూ ప్రయోగాలతో మాత్రమే నిర్ధారించడం ఆమె సహజ లక్షణం. ఫలితంగానే అనేకానేక ఉన్నత పురస్కారాలను సొంతం చేసుకుని, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సంపాదించారు. ఎంత ఉదాత్తురాలు కాకుంటే, సమాచార మాధ్యమాల్లో ఎంతగానో పేరొందిన సంస్థ వెబ్‌సైట్ కీలక లోగో (డూడుల్)గా చరిత్రకెక్కుతారు? ఐదేళ్ల క్రితం సెప్టెంబర్ 23వ తేదీన అంతటి అపురూప గౌరవానికి ఆమె పాత్రురాలయ్యారు. నాడు శతజయంతి మహోత్సవాల తరుణంలో అన్నింటా, అంతటా ఆమె సచిత్ర వివరాలు కనిపించాయి. తొలి నుంచి తుదివరకూ కోల్‌కతా ప్రాంతంలోనే ఉన్నప్పటికీ, తన కీర్తిచంద్రికలు దేశ విదేశాలకూ విస్తరించాయి. ప్రతి సమాజానికీ విద్య, వైద్యం- ఈ రెండే మూలాధారాలు. ఇవంటూ ఉన్నచోట పురోభివృద్ధి సాధ్యమైనట్లే! మరి విద్యలోని భాగాలే విజ్ఞానం, వికాసం. వీటిని వైద్య పరిజ్ఞానంతో మిళితం చేసి విస్తృత ప్రాచుర్యానికి తేవడమే ఆమె ఘనత. శాస్త్రీయత గురించి ప్రజలలో మరింత అవగాహన కలిగించి, అదే దృక్పథాన్ని పెంచి పోషించడం తనదైన ప్రత్యేకత. చాలామంది శాస్త్రం, శాస్త్రీయ దృక్పథం ఒకటే అనుకుంటారు కానీ అది సరికాదు. విజ్ఞానశాస్త్రం అభ్యసించగానే ఆ దృక్పథమూ అలవడిందని అనుకోరాదు. అలాగే శాస్త్రీయ దృక్పథమున్న అందరూ సర్వ సకలశాస్త్ర ప్రవీణులు అనేందుకూ వీల్లేదు. సంస్కృతిలో భాగంగా శాస్త్రీయత ఉండాలన్నదే అసీమా నిశ్చితాభిప్రాయం. ఆ నిరూపణకు జీవితమంతటినీ అంకితం చేసినందునే, 'పద్మభూషణు'లయ్యారు. రమారమి అర్ధశతాబ్ది కిందట అటువంటి విశిష్ట పురస్కృతిని అందుకున్న తొలి వనితా శాస్త్రవేత్త ఆమె ఒక్కరే.

ఎందుకు? ఏమిటి? అని ప్రశ్నించడం అసీమా చటర్జీకి మొదటి నుంచీ అలవాటు. తండ్రి శిక్షణలో బాగా రాటుతేలిన ఆమె కోల్‌కతాలో పట్టభద్రురాలై, కొన్ని రోజులు అమెరికాలోని విస్కనసిన్ విశ్వవిద్యాలయానికి వెళ్లి ప్రయోగాలూ, పరిశోధనలూ నిర్వర్తించారు. తిరిగి, స్వస్థలమైన కోల్‌కతా నగరానికే చేరుకుని శాస్త్ర అభ్యాస ప్రక్రియను ముమ్మరం చేశారు. అది మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన సమయం. స్వతంత్రత అనేది మన ఆలోచనల్లోనూ నెలకొనాలని, ఆచరణకు తెచ్చి ఉత్తమ ఫలితాలను జాతికి పంచాలని చెప్తుండేవారు. ఉదాహరణకు కర్బన రసాయనం. ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రధానంగా చెప్పేదేమిటి? కర్బనం మిగిలిన మూలకాలతో సంయోగీకరణ కావడంవల్ల రూపొందే రసాయనాల అధ్యయనం. పలు కట్టుబాట్లు, రసాయనిక ప్రక్రియల తీరు తెన్నులనూ ఇందులో ప్రయోగపూర్వకంగా పరిశీలిస్తారు. ఇదే శోధన సరికొత్త సృజనలకీ దారితీయాలన్నది ఆ శాస్త్రకారిణి అభిలాష. అందుకని సంబంధిత శాస్త్ర విజ్ఞానంలో మాస్టర్ అయ్యాక, డాక్టరేట్ పనులనూ ఫలప్రదంగా నిర్వహించారు. పరిశోధనాంశాన్ని ఇంకెంతగానో విస్తరించి, నిర్ణీత వృక్ష ఉత్పత్తుల గురించీ ప్రయోగాల పరంపర కొనసాగించారు. తన పరిశోధన గురువు మరెవ్వరో కారు...ఆయన ప్రఫుల్ల చంద్ర రాయ్. రసాయన శాస్త్రరంగంలో భారతీయ పరిశోధనాలయాన్ని మొట్టమొదటగా సంస్థాపించినవారు. భారత శాస్త్ర విజ్ఞానంతోపాటు ఆధ్యాత్మికత తిరుగులేనిదని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన వారు. మన దేశంలో రసాయన శాస్త్ర పితామహుడిగా వెలుగొందినవారు. ఆ మహనీయుని వద్ద శిష్యరికం ఆ మహిళామణి జీవితాన్ని పెద్దమలుపు తిప్పింది. కాలక్రమంలో తాను కోల్‌కతా వర్సిటీ కెమిస్ట్రీ విభాగ అధినేత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అటు తర్వాత నాలుగేళ్లకే డాక్టరేట్ అందుకున్న ప్రథమ వనితా శాస్త్రవేత్తగా మరో రికార్డు సృష్టించారు. దశాబ్దాలుగా బోధన, శోధన, సాధన, ఘన విజయాలతో విలక్షణతను సంతరించుకున్నారామె. వ్యాధులకు ఔషధాలు కనిపెట్టడంలో, వాటిని ప్రజాబాహుళ్యానికి అందుబాటులోకి తేవడంలో తనకు తానే సాటి. లేరెవరూ పోటీ!




**జంధ్యాల శరత్‌బాబు**

**సీనియర్ జర్నలిస్ట్**


**సామాజికతే కీలకం**

రసాయన ప్రయోగాలు నిర్వహించినా, మలేరియా వంటి జబ్బులకు మందులు కనిపెట్టినా, ఔషధ మొక్కల పరిశీలనలు కొనసాగించినా అసీమాది చక్కని పంథా. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్‌కు చాలాకాలం ఆమె అధ్యక్షురాలు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, అకాడమీల పేరు ప్రఖ్యాతులు ఆమె కృషి వల్లనే ఇనుమడించాయి. ఇండియన్ కెమికల్ సొసైటీ ప్రచురణ పత్రాల బాధ్యురాలు. వందలాది పరిశోధన పత్రాల సమర్పకురాలు. స్వర్ణపతక విజేత. తన విజయాల నేపథ్యాన్ని విపులీకరిస్తూ ఒక సభలో ఏమన్నారంటే. 'ఉన్నంతవరకు పనిచేయాలి. పని చేసినంతవరకే ఉండాలి. ఇదే నా కోరిక. పనిలోనే, పనితోనే నాకు విశ్రాంతి. నా పనిని, శ్రమను భారత ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు గుర్తించి గౌరవిస్తున్నాయి. అది చాలు నాకు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారం పొందాను. మన పరిశోధన శాలల పితామహులు ఆయనే కదా! ఏకంగా ఆంగ్ల ప్రభుత్వం నుంచే 'సర్' అనిపించుకున్నవారు. ఆ పేరున ఉన్న పురస్కృతి నాకు లభించడం కంటే మించిన సంతృప్తి ఇంకేముంటుంది? అవార్డు పొందిన తొలి వనిత నేనే కావడం గర్వకారణమే. సర్ సీ.వీ.రామన్ విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త. నోబెల్ విజేత. భారత రత్న. జాతీయ శాస్త్ర విజ్ఞాన దినోత్సవం ఆ మహనీయుని పేరునే ఉంది కదూ! మరో మాట. కోల్‌కతా వర్సిటీ నుంచి సైన్స్ డాక్టరేట్ ప్రథమ మహిళను నేనే. వీటితోపాటు మరికొన్ని సువర్ణ పతకాలు కూడా అందుకున్నాను. ఇదంతా గొప్పకోసం చెప్పటంలేదు. మన పనిని మనం చిత్తశుద్ధితో చేస్తే విజయాలు ఎన్ని వైపుల నుంచి ఎంతగా వరిస్తాయో చెప్పడానికే ఇవన్నీ ఉదాహరణలుగా ఇచ్చాను. బోధనతోనే ఏదీ ఆగకూడదు. నిరంతర సాధనగా సాగాలి. శోధనలకు దారితీయాలి. వాటి ఫలితాలు, ప్రయోజనాలు ప్రజలందరికీ చేరువయ్యేలా చూడాలి. ఇది ఏ ఒక్కరితోనో కాదు. శాస్త్రవేత్తలు, పరిశోధకులు దీక్షగా శ్రమిస్తే తప్ప ఆశయాలు ఫలించవు. నా జీవితాన్ని నేను తరచి చూసుకుంటే, నేర్చుకున్న పాఠాలు కొన్ని



# అసామాన్య 'అసీమా'

ఉన్నాయి. వాటి ఆధారంగా ముందుకు వెళ్తేనే, మన జీవితాలకు పరమార్థం లభిస్తుందని ఈ సందర్భంలో గట్టిగా చెప్పదలచుకున్నాను. ఈ మాటలు ఇక్కడి వారిలో ఏ కొందరినైనా ప్రభావితం చేస్తే చాలు' అంటూ ప్రసంగం సాగించారామె. అసీమా మూర్తి మత్వాన్ని పట్టి చూపే అక్షరాలే ఇవన్నీ.

**అంతరంగ వాహిని**

తొంభై ఏళ్ల జీవితకాలంలో మిట్ట పల్లాలెన్నో. కొన్ని సమస్యలు అసీమాను పట్టుబట్టి చుట్టు ముట్టాయి. అనారోగ్యాలూ వేధిస్తూ వచ్చాయి. అయినా ఆమె వెనుదిరగలేదు. పట్టుదలను ఏ దశలోనూ వదలుకోలేదు. బోధన, పుస్తకరచన, పరిశోధన పత్రాల సమర్పణ, ప్రయోగాల కొన సాగింపులోనే నిమగ్నమయ్యారు. పాఠశాల దశ నుంచే చదువులో తాను ఎప్పుడూ ముందు వరసన ఉండేవారు. తెలియని వాటిని తరగతి గదిలో అడిగి మరీ తెలుసుకొనే వారు. వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ వంటి అంశాలలోనూ పాల్గొని అనేకానేక బహు మతులు సాధించారు. తానే ఒక పరిశోధన సంస్థను స్థాపించి విజయవంతంగా నిర్వహిస్తూ వచ్చారు. ఎంతగా పేరు ప్రఖ్యాతులొచ్చినా, సదా నిరాడం బరంగా ఉంటుండే వారు. శాస్త్రం, సమాజం ఏ రీతిన ఉన్నాయో ఎప్పటికప్పుడు అంచనా వేయడాన్ని అలవాటుగా మార్చుకున్నారు. వాటిమీద తరచుగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసేవారు. లోలోపలి ఆలోచన లకు కొన్నిసార్లు అక్షర రూపమిచ్చేవారు. అవి సూటిగా ధాటిగా ఉండేవి. చదువరులను వెంట వెంటనే ఆకట్టుకునేవి. శాస్త్రవేత్తనే వివాహం చేసుకున్నారామె. ఆయన పేరు పరదానంద చటర్జీ. కూతురు జూలీ. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 62వ సదస్సులో అసీమా ఉపన్యాస అంశం 'భారత్‌లో శాస్త్రం, సాంకేతికత: నేటి రేపటి పరిస్థితి'. ఇందులో అనర్గళంగా ప్రసంగించిన ఆమె ఒక శాస్త్రజ్ఞురాలి అంతరంగాన్ని (తనకు సంబంధించి) ఇలా కవితాక్షర రూపంలో వినిపించారు.

*నాలో ఆలోచనల ప్రవాహం*
*అడ్డుకట్ట వేయటం ఎవరితరం?*
*ప్రయోగాలతోనే నా అనుదిన వ్యాసంగం*
*సాగిపోకుండా ఆపడం ఎవరికి సాధ్యం?*
*రెండు నేత్రాలూ ఉంటేనే చూపు*
*శాస్త్రం, సమాజం ఆ రెండూ అయితే*
*శాస్త్రవేత్త బాధ్యత సమగ్ర వీక్షణం.*
*సమతుల్యం పాటిస్తే, ప్రాధాన్యత గుర్తిస్తే,*
*ఆ చూపు నుంచే పురోగమనం ఆరంభం.*

**శోధించి సాధించాలి**

విద్యార్థినీ విద్యార్థులకు సూచనలిస్తూ పలు వ్యాసాలు రచించారు అసీమా. ఉపాధి, ఉద్యోగం అవసరమే అయినా వాటిల్లో శాస్త్ర ప్రాముఖ్యమెంతో గమనించా లనే వారు. శాస్త్రం చదవాల్సింది పిల్లలు. చదివించాల్సింది పెద్దలు. కేవలం పరీక్షలూ మార్కుల తోనే అంతా సాధించనట్లు కాదు. శాస్త్రీయత ఎంత అవసరమో గమనిస్తే, యువశక్తి అంతగా జాతికి ఉపయోగపడుతుందని వివరిస్తుండేవారు. మాటలతో కాదు, చేతలతోనే ఏదైనా సుసాధ్యమవుతుందని హితవు పలికేవారు. ఇంత బాధ్యతాయుత రీతి కాబట్టే, ఆమె వివరాలన్నీ కేంద్ర ప్రభుత్వ దరికి చేరాయి.

పెద్దలసభ (రాజ్యసభ)కు నామినేట్ అయ్యారు. అక్కడ ఉన్నప్పుడు కూడా శాస్త్ర, సాంకేతిక విషయాలమీదనే చర్చ రేకెత్తించేవారు. మహిళా శాస్త్రవేత్తల సంఖ్య పెరగాల్సిన అవసరాన్ని విశదీక రించారు. మొదటి నుంచీ ఆమె జీవితం తెరిచిన పుస్తకం. తరచి చూసిన కొద్దీ పుటపుటలోనూ ఎన్నెన్నో ఆసక్తికర వివరాలు. రెండేళ్ల నాడు సైన్స్‌డే ప్రచా రాంశం 'వైజ్ఞానిక రంగంలో అతివలు'. అప్పుడు ఇప్పుడు కూడా స్త్రీల ముందడుగు చూస్తూనే ఉన్నాం. అంత మాత్రానికే శాస్త్ర సాంకేతిక వ్యవస్థలో వారి పాత్ర, ప్రాధాన్యం పెరిగినట్లు పూర్తిగా భావించ కూడదు. ఎప్పుడైనా సరే– మనందరి నిత్య జీవితానికీ శాస్త్ర పురోగతికీ అవినాభావ సంబంధమే ఉంది. ప్రత్యక్షంగా సమాజానికి ఉపకరించే ఆ రంగానికి సంబంధించి, వనితల ప్రాతినిధ్యం బాగా పెరిగి తీరాలి. సైన్స్ పట్టభద్రత అనేది కేవలం బోధన రంగానికే పరిమితం కాకూడదు. అది శాస్త్ర పరిశోధనలకు బహుముఖంగా విస్తరించాలి. అప్పుడే అసీమా చటర్జీ వంటి మేటి శాస్త్రకారిణులు కన్న కలలు నెరవేరతాయి.

మహిళా పరిశోధకుల సంఖ్య పెరగడమంటే, శాస్త్ర విజ్ఞానం విస్తృతమైనట్లే. అందుకు ప్రభుత్వాలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు, విద్యాలయాలు; ప్రత్యేకించి విద్యార్థినుల తల్లి దండ్రులు నిర్వర్తించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందనాలి.

శాస్త్రీయ దృక్పథం విస్తరించిందంటే ఆ కుటుంబం, ఊరు, మొత్తం సమాజమే ఆరోగ్య వంతమవుతుంది. అసీమా మాటల్లోనే చెప్పాలంటే – సైన్సులో స్త్రీ ప్రాతినిధ్యం సామాజికంగా వెలుగు కిరణం. ★

**నెల్లూరు:** జిల్లా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23న బీవీ నగర్‌లోని జీవీఆర్‌ఆర్ కళాశాల ప్రాంగణంలో గుర్రం జాషువ, బోయి భీమన్నల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక సమరసత వైపు ప్రయాణించాలని, అందుకు కులమత భేదాలు అడ్డు కాకూడదని.. గుర్రం జాషువా, బోయి భీమన్నల సందేశం కూడా అదేనని అన్నారు. వారిద్దరూ తమ




# నెల్లూరులో ఘనంగా గుర్రం జాషువ, బోయి భీమన్నల జయంతి

రచనల ద్వారా సమాజ చైతన్యానికి పాటుపడ్డారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సామాజిక సమరసత వేదిక జిల్లా సంయోజక్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ముప్పిరాళ్ల సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి గోళ్ల కేశవులు, ప్రాంత మహిళా ప్రముఖ్ జయప్రద, వేదిక సాహిత్య ప్రముఖ్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**వెంగళరావునగర్‌లో..**

నెల్లూరులోని కార్పొరేషన్ హైస్కూలు (తాతయ్య బడి)లో బోయి భీమన్న, గుర్రం జాషువ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ విశ్రాంత అధికారి భాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా మహిళా ప్రముఖ్, న్యాయవాది రమాదేవి, కోడూరు సత్యం, హర్షవర్ధిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాషువా పద్యాలను ఆలపించి, మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**టౌన్‌హాల్‌లో..**

సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన గుర్రం జాషువ, బోయి భీమన్న జయంతి వేడుకల కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షుడు నేలనూతల శ్రీధర్ పాల్గొని ప్రసంగించారు.

**కవి సమ్మేళనం**

జాషువ, భీమన్నల జయంతి వేడుకల సందర్భంగా సామాజిక సమరసత వేదిక నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో టౌన్‌హాల్లో కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సాహిత్య ఉత్సవాలను నిర్వహించారు. జాషువ పద్యాలపై విద్యార్థులకు పోటీ నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని నేటి తరానికి అందించడానికి సమరసత వేదిక పూనుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా నారాయణరావు పాల్గొన్నారు. ఉత్తమ కవితలు రాసిన కవులను సన్మానించారు. వారికి జ్ఞాపికలు బహూకరించారు. జిల్లా కార్యదర్శి కేశవ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడూరు సత్యం, కవుల వేదిక సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి సరస్వతీ శిశుమందిర్‌లో..**

సామాజిక సమరసత వేదిక–శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో బోయి భీమన్న, గుర్రం జాషువల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేదిక–శ్రీకాళహస్తి అధ్యక్షుడు పసల వీరస్వామి మాట్లాడుతూ జాషువ, భీమన్న, అంబేద్కర్ ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా మనమంతా ముందుకు సాగాలని కోరారు. భీమన్న రాసిన 'పాలేరు' నాటకం ప్రజల్లో ఎంతగానో చైతన్యం నింపిందని పేర్కొన్నారు. ఆ స్ఫూర్తితో ఎందరో తమ పిల్లల చేత పాలేరు పని మాన్పించి చదివించారని చెప్పారు.

ఆ స్ఫూర్తిప్రదాతలు ఇద్దరూ వర్ణవ్యవస్థను వ్యతిరేకిస్తూ రాసిన అనేక రచనలు ప్రజలను ఎంతగానో చైతన్య పరిచాయని ప్రాంత ఉపాధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. జాషువ, భీమన్న వంటి మహనీయుల జీవితాలు అందరికీ ఆదర్శనీయమని, వారిచ్చిన స్ఫూర్తితో సమాజాన్ని జాగృతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేదిక కార్యవర్గ సభ్యులు చిలకా రంగయ్య అన్నారు.

సమరసత వేదిక కార్యదర్శి డీవీవీ శ్రీనివాస రావు, సహ కార్యదర్శి వాయిల తోట ఈశ్వరయ్య, మంగిరెడ్డి, సుబ్బు, దొరకుమార్, నాగరాజు, ఉమాశంకర్, సురేష్, జయచంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ★




**పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు గమనిక**

జాగృతి వార పత్రికలో ప్రచురణార్థం పంపే వార్తలు ఫోటోలు, మిగతా సమాచారం **jagritiweekly@gmail.com** కు మాత్రమే పంపాలి.

జాగృతి వారపత్రిక చందాకు సంబంధించిన అన్ని వివరాలు **jagritiweeklysub@gmail.com** కు మాత్రమే పంపాలి.

జాగృతి వారపత్రికలో ప్రచురణార్థం పంపే వాణిజ్య ప్రకటనలను **jagritiweeklyadvt@gmail.com** కు మాత్రమే పంపాలి.

# బాల స్వయంసేవకులే సంఘానికి బలం



**భాగ్యనగర్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్‌లోని వీరపట్నం నగరశాఖలో విజయదశమి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ భాగ్ పర్యావరణ సంరక్షణ సంయోజక్ రాజగోపాల్ పాల్గొని మార్గదర్శనం చేశారు.

వీరపట్నం నగర సంఘచాలక్ నరేడ్ల అంజన్ రెడ్డి, మహేశ్వరం భాగ్ కార్యవాహ బొగ్గవరపు రమేష్, నగర కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని నాలుగు శాఖలకు చెందిన 105 మంది బాల స్వయంసేవకులు చేసిన పథసంచలన్ అందరినీ ఆకట్టుకుంది. ★

నివాళి

# గుజ్జుల నరసయ్య లేని లోటు తీరనిది



**హనుమకొండ:** ప్రముఖ విద్యావేత్త, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మాజీ అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు గుజ్జుల నరసయ్య సెప్టెంబర్ 24న హనుమకొండలోని వారి స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.

నేటి జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని మండల గూడెం గ్రామంలో 1942లో నరసయ్య జన్మించారు. 1952లో ఆర్ఎస్ఎస్‌లో స్వయంసేవక్‌గా జీవితాన్ని ప్రారంభించారు. 1967లో ఏబీవీపీలో కార్యకర్తగా చేరిన ఆయన 1986లో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు. వామపక్ష భావజాలంతో పనిచేసే విద్యార్థి సంఘాలతో ఆయన అనేక పోరాటాలు చేశారు.

1992లో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులుగానూ వ్యవహరించారు. కొంతకాలం వరంగల్ విభాగ్ విద్యార్థి ప్రముఖ్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1981లో ఆంగ్ల ఉపన్యాసకునిగా ఉద్యోగ జీవితం మొదలుపెట్టి వడ్డేపల్లి, గోదావరిఖని, మంచిర్యాల, పెద్దపల్లి, హుజురాబాద్, హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో సేవలందించారు. 2001లో ఉద్యోగ విరమణ చేశారు. బిహార్ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్‌గానూ సేవలు అందించారు. 2007లో బీజేపీ తరపున ఎమ్మెల్సీగా పోటీ చేశారు. జాతీయవాద భావాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ అనేక సభలలో ఆయన అనర్గళంగా ప్రసంగించేవారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమకొండ చౌరస్తాలో వేదికలపై ఆయన చేసిన ప్రసంగాలు ప్రజలను ఆలోచింపజేశాయి. నరసయ్యకు భార్య రాజ్యలక్ష్మి, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

'ఆర్ఎస్ఎస్‌కి పూర్తిగా అంకితమై పనిచేసిన కార్యకర్త నరసయ్య. ఆయన కార్యక్షేత్రంలో సింహం వలె నిలిచేవారు. ఏ క్షేత్రంలో పనిచేసినా ఎంతో కష్టపడి దానిని ఉన్నత స్థానానికి తీసుకొచ్చేవారు. తుదిశ్వాస వరకు అనేక సంఘ కార్యక్రమాల్లో పాల్గొన్న కర్మయోగి నరసయ్య. వారి చరణాలకు ప్రణామాలు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి' అని ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు భాగయ్య నివాళి అర్పించారు. ★

## వార్తలు పంపేవారికి మనవి

**జాగృతిలో ప్రచురణ కొరకు వార్తలను పంపేవారు ఈ క్రింది సూచనలు గమనించగలరు**

★ వార్తను సంక్షిప్తంగా, అన్ని వివరాలతో, చక్కని తెలుగులో, వీలైతే డిటిపి చేసి పంపండి.

★ కార్యక్రమం గురించిన ఫోటో తప్పకుండా పంపాలి. వేదిక ఫోటోతో పాటు పాల్గొన్న ప్రజల ఫోటో కూడా పంపాలి.

★ కార్యక్రమం జరిగిన తేదీ ప్రదేశం పేరు, గ్రామం, మండలం, జిల్లా పేర్లను తప్పకుండా తెలపాలి.

★ వార్తను పంపినవారి పేరు, ఫోన్ నెంబరు తప్పక తెలియచేయాలి.

★ వార్తను **jagritiweekly@gmail.com** కు మాత్రమే పంపాలి.

**– సంపాదకుడు**

కథ

# ఇచ్చుటలో

గన్నవరపు

అతను ఆ ఊరి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఫిజిక్స్ మాష్టారు..

ఆ తరువాత ఇద్దరు విద్యార్థుల్ని పిలిచి ఇటువైపు అట్టకున్న రంధ్రం గుండా చూసి ఏం కనిపిస్తుందో చెప్పమని అడిగాడు.

వాళ్లు చూసి "వెలుగుతున్న కొవ్వొత్తి కనిపిస్తోంది, సర్" అని చెప్పారు.

అప్పుడు మహేష్ మధ్యలో అట్టని కొద్దిగా పక్కకి జరిపి "ఇప్పుడో?" అని అడిగితే వాళ్లు "కనిపించటం లేదు సర్" అని చెప్పారు. ఆ తరువాత మరో ముగ్గుర్ని పిలిచాడు, వాళ్లూ అదే చెప్పారు... అలా ఐదు నిమిషాల్లో క్లాసులోని యాభైమంది పిల్లలకి ఆ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా చూపించాడు..

"దీని ద్వారా మీరు ఏం తెలుసుకున్నారు?" ఆ ప్రయోగాన్ని అందరికీ చూపించిన తరువాత వాళ్లను ప్రశ్నించాడు మహేష్..

''కాంతి తిన్నగా ప్రయాణిస్తుంది.'' అని వాళ్లందరూ గట్టిగా చెప్పారు. "కరెక్ట్... దాన్నే కాంతి రుజుమార్గంలో ప్రయాణిస్తుంది అని చెప్పాలి."

ఇంతలో స్కూలు ముందర మారుతీ డిజైర్ కారాగింది.. అందులోంచి ఒక వ్యక్తి దిగి స్కూలు వైపు రావడాన్ని మహేష్ గమనించాడు.

నల్ల కళ్లద్దాలు, సూటూబూటుతో వస్తున్న వ్యక్తి ఎవరో అర్థం కాక గాబరాపడి క్లాసు నుంచి బయటకు వచ్చి "ఎవరు మీరు?" అని అడిగాడు.

ఆ వ్యక్తి నల్ల కళ్లజోడుని సవరించుకొని "ఏరా! అప్పుడే నన్ను పోల్చుకోలేనంత వాడివయ్యేవట్రా?" అంటూ కళ్లజోడు తీసాడు...

ఇప్పుడు ఆ వ్యక్తి ముఖం స్పష్టంగా కనిపించ సాగింది. అంతే మహేష్ ముఖంలో చిరునవ్వు...

"ఓరి నువ్వట్రా సూర్యం"... కళ్లజోడు పెట్టుకునే సరికి పోల్చుకోలేక పోయాన్రా... రా లోపలికి" అంటూ అతన్ని క్లాసులోకి తీసికెళ్లాడు మహేష్...

మాష్టారు మహేష్‌తో పాటు ఇంకో కొత్త వ్యక్తి లోపలికి రావటాన్ని చూసిన విద్యార్థులంతా "నమస్కారం" అంటూ లేచి నిలబడ్డారు..

"కూర్చోండర్రా... వీడు నా చిన్ననాటి స్నేహితుడు సూర్యనారాయణ... మేమిద్దరం ఈ స్కూల్లోనే చదువుకున్నాం... వాడు నా కన్నా పెద్ద చదువులు.. అంటే ఇంజనీరింగ్ చదివి అమెరికాలో పెద్ద ఇంజనీరుగా పనిచేస్తున్నాడు" అంటూ అతన్ని పరిచయం చేసాడు.

"ఏంట్రా! పిల్లలకి సైన్స్ పాఠాలు అదర గొట్టేస్తున్నావే... నీకింకా చిన్నప్పటి అలవాట్లు

**"కాంతి రుజుమార్గంలో ప్రయాణిస్తుంది" అని నిన్న చెప్పాను. అది నిజమో కాదో ఈ ప్రయోగం ద్వారా మీరు తెలుసుకుంటారు" అంటూ మూడు అట్టలతో తయారుచేసిన పరికరాలను, వాటి మధ్యలో ఉన్న రంధ్రాలతో ఒకే వరసలో ఉన్నట్లు పేర్చి ఒక చివర కొవ్వొత్తి వెలిగించాడు మహేష్.**



# ఉన్న ఊరు

నరసింహమూర్తి

పోలేదన్నమాట... చూడండి పిల్లలూ... మీ మాష్టారికి చిన్నప్పట్నుంచి సైన్స్ అన్నా, ప్రయోగాలన్నా మహా సరదా... వీడే కానీ అప్పుడు నాతో పాటు అమెరికా వస్తే నా కన్నా పెద్ద సైంటిస్ట్ అయ్యేవాడు" అనీ వాళ్లతో చెప్పాడు...

ఇంతలో పిరియడ్ ముగిసినట్లు బెల్ విని పించటంతో మహేష్ సూర్యాన్ని వెంటబెట్టుకొని స్టాఫ్ రూమ్‌కి వచ్చాడు.

అక్కడ నలుగురు ఉపాధ్యాయులు కూర్చొని ఉన్నారు. వాళ్లకి సూర్యాన్ని పరిచయం చేశాడు. ఆ తరువాత అక్కడికి దగ్గర్లోని టీస్టాల్ కి తీసికెళ్లాడు మహేష్. టీలు తెచ్చి ఇచ్చాడు కుర్రాడు.. చిన్నప్పుడు ఇదే టీస్టాల్లో టీ తాగుతూ చదువుకునే రోజులు మహేష్‌కి గుర్తుకు రాసాగాయి.. 15 సంవత్సరాల క్రితం ఇదే స్కూల్లో మహేష్, సూర్యం చదువు కున్నారు.

మొదట్నుంచీ మహేష్‌కి సైన్స్ అంటే చాలా ఇష్టం.. 8వ తరగతిలో ఉన్నప్పుడు అప్పల్నాయుడు అనే సైన్స్ ఉపాధ్యాయుడు ఉమ్మెత్త పువ్వు గురించి చెబుతూ బోర్డ్ మీద దాని బొమ్మ గీసి అన్ని భాగాలను ప్రత్యక్షంగా చూపిస్తూ చెప్పేవాడు. దాంతో మహేష్‌కి దాని గురించి బాగా తెలిసింది.

అలాగే భౌతిక శాస్త్రంలో న్యూటన్ వర్ణచక్రం గురించి చక్రాన్ని తిప్పుతూ సప్తవర్ణాలన్నీ తెలుపు వర్ణంగా కనిపించడానికి గల కారణాన్ని వివరించడం మహేష్ మనసులో ముద్రపడిపోయింది.

ఆ తరువాత భౌతిక శాస్త్రాన్ని ఔపాసన పట్టడం మొదలుపెట్టాడు. కాంతి, ధ్వని, విద్యుచ్ఛక్తి, అయస్కాంతం, ఘర్షణ (ఫ్రిక్షన్), వేగము, త్వరణము, అణుశక్తి, స్నిగ్ధత (విస్కాసిటి), రశ్యుధారత (రేడియో యాక్టివిటి) ఇవన్నీ పదవతరగతికి వచ్చేసరికి కరతలామలకం అయ్యాయి.

10వ తరగతి మహేష్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైతే సూర్యానికి ద్వితీయ శ్రేణి వచ్చింది. మహేష్ తండ్రి పేదరైతు కావడంతో ఇంటర్మీడియెట్ చదివించడానికి డబ్బులు లేక వ్యవసాయం చేసు కోమని చెప్పాడు. కానీ మహేష్ గొడవ పెట్టడంతో తల్లి గొలుసమ్మి అతన్ని ఇంటర్లో చేర్పించాడు.

సూర్యం వాళ్ల నాన్న ఆ ఊరి మోతుబరి కావటంతో అతను విశాఖలో కార్పొరేట్ కళాశాలలో చేరాడు.

ఇంటర్ తరువాత బీయస్సీలో మహేష్ చేరితే, సూర్యం డొనేషన్ కట్టి ఇంజనీరింగ్ చేసి అమెరికా వెళ్లి ఎమ్మెస్ చేసి అక్కడే పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు..

మహేష్ బీయస్సీ తరువాత బీఈడీ చేసిన తరువాత జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించాడు.

అప్పట్నుంచీ తన విద్యకు పదును పెట్టి విద్యా ర్థులకు సైన్స్ బోధించ సాగాడు. రెండు సంవత్స రాల్లో ఆ స్కూలు పేరు జిల్లాలో మారుమ్రోగి పోయింది. 50 మందిలో 40 మందికి ప్రథమ శ్రేణి రావడమే కాకుండా సైన్స్‌లో 80 శాతం మందికి 90 మార్కులు దాటడం ఆ స్కూలు ప్రతిష్ఠని మరింత పెంచింది. అనతి కాలంలోనే మహేష్ పేరు జిల్లాలో మారుమ్రోగిపోయి రెండు సంవత్సరాల తరువాత ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపికయ్యాడు.

ఆ తరువాత తను పనిచేస్తున్న పాఠశాలకి సరైన ప్రయోగశాల లేకపోవడంతో స్వంత డబ్బు ఖర్చు పెట్టి చాలా పరికరాలు కొనుగోలు చేసి పిల్లలకు పాఠ్యాంశాలు బోధించడం మొదలుపెట్టాడు. ఆ విషయం ఒక దినపత్రికలో రావడంతో కలెక్టర్ ఆ పాఠశాలని సందర్శించి ప్రయోగశాల కోసం రెండు లక్షల రూపాయలు మంజూరు చెయ్యడంతో అన్ని పరికరాలు అందుబాటులోకి వచ్చి మహేష్ పిల్లలకు సైన్స్‌ని మరింత సౌకర్యంగా బోధించడం మొదలు పెట్టాడు. ఆ సంవత్సరం.. ఆ స్కూల్లో పదవ తరగతి చదివిన 10 మంది విద్యార్థులకు ఐఐటీలో సీట్లు రావడంతో మహేష్ పేరు రాష్ట్రంలో మారుమ్రోగి పోయింది. ప్రభుత్వ ఆదేశాలతో ఇప్పుడతను చాలా పాఠశాలలకి వెళ్లి పదేసి రోజులపాటు సైన్స్ బోధించటంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం కూడా పెరగడం మొదలైంది.

ఆ సంవత్సరం 100 మంది రాష్ట్ర విద్యార్థులకు ఐఐటీల్లో సీట్లు రావడంతో జాతీయ స్థాయిలో మహేష్‌కి పేరొచ్చింది. ఎన్నో పత్రికలు, ఛానళ్లు అతని ఇంటర్వ్యూలను ప్రచురించి, ప్రసారం చేసాయి. అనేక కార్పొరేటు స్కూళ్లు అతన్ని తమ సంస్థల్లో చేరాలని కోరినా మహేష్ ఒప్పుకోలేదు.

* * *

మహేష్‌కి గతం అంతా ఒక్కసారిగా కళ్ల ముందు మెదిలింది.

"ఏంట్రా మహేష్... నువ్వు బాగా పాఠాలు చెబుతున్నావనీ, ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకున్నావని తెలిసింది. నీలాంటి తెలివైనవాడు అమెరికాలో ఉండాలి కానీ ఇలాంటి పల్లెల్లో ఉంటే ఎలా చెప్పు? నువ్వు ఊ.. అంటే నీకు అమెరికాలో ఉద్యోగం వచ్చే ఏర్పాట్లు ఇప్పుడే చేస్తాను." అన్నాడు సూర్యం.

"అవన్నీ ఇప్పుడెందుకురా. నువ్వు రావడం చాలా ఆనందంగా ఉంది. పద ఇంటికి వెళదాం" అన్నాడు మహేష్.

"ఏమిట్రా! నువ్వీ పల్లెటూళ్లోనే ఉంటున్నావా? దగ్గర్లోని పట్నంలో ఉండొచ్చు కదరా?"

"పాఠశాల ఉపాధ్యాయులందరూ అది ఉన్న ఊళ్లోనే ఉండాలన్నది ప్రభుత్వ నిబంధన... అయినా నాకు ఇక్కడే బాగుంది... పిల్లలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వాళ్లకి చదువు చెబుతుంటాను. అయినా నువ్వు అమెరికా వెళ్లిన తరువాత రావడమే మానేశావు.. మమ్మల్నందర్నీ మరిచిపోయిన ట్లున్నావు" అన్నాడు మహేష్.

"నేను అమెరికా వెళ్లిన నాలుగు సంవత్సరాలకు నాన్నగారు, అమ్మ చనిపోయారు. అప్పుడే నేను



**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది**

మొదటిసారిగా వచ్చాను. ఆ తరువాత మా పొలం అమ్మేసి వెళ్లిపోయాను. ఒకసారి అమెరికా జీవితానికి అలవాటు పడ్డ వాళ్లకి ఇక్కడికి తిరిగి రాబుద్ధి కాదురా…"

"మరిప్పుడు దేనికి వచ్చావురా? ఏదైనా పని పడిందా?"

"అవున్రా! మా బావమరిది కొడుక్కి పెళ్లి… అందుకే వచ్చాను. ఎలాగూ వచ్చాను కాబట్టి నిన్ను, మన ఊర్ని చూడాలని వచ్చాను."

"చాలా మంచి పనిచేసావురా… నువ్వొచ్చావని రమణని కూడా రమ్మంటాను అని అతనికి సూర్యం రాక గురించి సమాచారం ఇచ్చాను. వాడు పక్క ఊళ్లోనే నాలాగే లెక్కల మాష్టారుగా పనిచేస్తున్నాడు" అని చెప్పాడు మహేష్. రమణ కూడా వాళ్లతోపాటే ఆ ఊరి హైస్కూల్లో 10వ తరగతి దాకా చదివాడు. అతడి తండ్రి అదే స్కూల్లో సోషల్ మాష్టారుగా పనిచేసేవారు.

అలా వాళ్లిద్దరూ మాట్లాడుకుంటుండగానే మహేష్ ఇల్లు వచ్చింది.

అది ఆ ఊరి చివరలో ఉంది. కొత్తగా కట్టిన స్లాబ్ ఇల్లు. చుట్టూ పచ్చటి పొలాలు.. వెనకవైపు ఏరు.. చల్లటి గాలి వీస్తోంది..

ఇంటి ముందర మామిడి, కొబ్బరి చెట్లున్నాయి. వాళ్లిద్దర్ని చూడగానే మహేష్ భార్య బయటకొచ్చి మంచినీళ్లు ఇచ్చింది. "నా భార్య సులోచన" అని భార్యని సూర్యానికి పరిచయం చేసాడు.

"సులోచనా! ఎప్పుడూ చెబుతుంటానే అమెరికా సూర్యం వీడే…" అని చెప్పగానే ఆమె సూర్యానికి నమస్కారం చేసింది.

"నీ పిల్లలురా?" అని అడిగాడు. వాళ్లు మా స్కూల్లోనే చదువుతున్నారు.

భోజనానికి దూరమని ఇంటికి రారు. కేరేజ్ పట్టుకెళ్తారు" అని అతను చెబుతుండగానే రమణ మోటారు సైకిల్ మీద వచ్చాడు.

అతన్ని చూడగానే సూర్యం "ఎలా ఉన్నావురా రమణా?" అని అడిగాడు.

"బాగానే ఉన్నాము… నువ్వెలాగున్నావు? అయినా నీకేంటి అమెరికాలో ఉన్నావు" అన్నాడు నవ్వుతూ. అరగంట తరువాత ముగ్గురికీ భోజనాలు అరిటాకుల్లో వడ్డించింది సులోచన.

వేడి అన్నం, పప్పు, సాంబారు, పచ్చడితో చాలా రుచిగా ఉంది భోజనం. చాలా రోజులకి మంచి రుచికరమైన భోజనాన్ని ఆస్వాదిస్తూ తిన్నాడు సూర్యం.

భోజనం తరువాత ముగ్గురూ డాబా మీదకు వెళ్లారు…. కొబ్బరి చెట్టు నీడలో చాపమీద కూర్చున్నారు. చల్లటి మలయమారుతం వీస్తుంటే మనసు ఆహ్లాదకరంగా ఉంది.

"మహేష్! నువ్వేం మారలేదురా… ఎంత సేపూ పిల్లలూ, చదువూ, స్కూలూ తప్పా డబ్బు వెనకేసుకుందామన్న ధ్యాసే లేదు నీకు" ఈ వయసులో సంపాదించుకోకపోతే ఇంకెప్పుడు సంపాదించుకుంటాము చెప్పు? ఇంకా నువ్వు అద్దింట్లోనే ఉండటం చాలా బాధగా ఉంది. విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్న నువ్వు నీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించకపోవడం తప్పు.." అన్నాడు సూర్యం.

ఇంతలో ఓ ఆరుగురు విద్యార్థులు, వాళ్ల తల్లితండ్రులతో పాటు డాబా మీదకు వచ్చారు. వస్తూనే ఆ విద్యార్థులు మహేష్ కాళ్లకు దండం పెట్టారు. అందులో ఓ వ్యక్తి "మాష్టారూ! మీ వల్లే ఈ ఆరుగురికి ఐఐటీలో సీట్లొచ్చాయి. మీరు చెప్పిన విధానం, మూలాలు నేర్పించిన వైనం వీళ్లకు ఆ సీటు వచ్చేటట్లు చేశాయి. మీ వల్ల మన రాష్ట్రంలో ఈ సంవత్సరం వందమందికి పైగా ఐఐటీల్లో సీట్లు వచ్చాయి. ఇక వైద్య విద్యలో అయితే చెప్పక్కర్లేదు. ఒక దీపం వేవేల దివ్వెల్ని వెలిగిస్తుందన డానికి మీరే సాక్ష్యం" అని చెప్పి వాళ్ల ముగ్గురికి స్వీటు ఇచ్చాడు. ఆ తరువాత వాళ్లు వెళ్లిపోయారు.

"సూర్యం… డబ్బు అన్నది చంచలమైనది. అది స్థిరంగా ఒకరి దగ్గర




మహేష్! మొన్నగానీ నేను నీ దగ్గరికి రాకుండా ఉంటే మనిషి ఎలా బతకాలో తెలిసేది కాదు. అక్కడికి రావటం వల్ల నా అంతఃచక్షువులు తెరుచుకొన్నాయి. ఇతరులకు ఇవ్వటంలో ఉన్న గొప్పతనం తెలిసింది. ఇప్పుడు నా గమ్యం ఏమిటో తెలిసింది.

ఉండదు. మీ తాత ఈ ఊరి జమీందారు.. కానీ మీ నాన్నగారి సమయంలో అంతా పోయింది. మళ్లీ నువ్వు సంపాదిస్తున్నావు. అటువంటి డబ్బు వెనక మనం పడకూడదు. ధనం మనకు, మన కుటుంబాలకే సుఖ సంతోషాలనిస్తుంది కానీ పదిమందికి సాయం చేస్తే కొన్ని వందల కుటుంబాలు బాగుపడతాయి. నువ్వు అమెరికా వెళ్లి బాగా డబ్బు సంపాదించావు. కానీ నీ గురించి ఈ రాష్ట్రంలో ఎవరికీ తెలియదు. నీలాంటి వాళ్లు అమెరికాలో చాలామంది ఉన్నారు. కానీ పదిమందికి చదువు చెబుతూ వాళ్ల కోసం తాపత్రయం పడుతూ మహేష్ చేస్తున్న ఈ విద్యాయజ్ఞం చక్కని ఫలితాలనిస్తోంది. ఇప్పటికి వెయ్యిమందికి పైగా ఐఐటీల్లోనూ, ఇంకా మంచి విద్యాలయాల్లోనూ చదువుతూ మంచి మంచి ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. కొంతమంది ఐఏయస్, ఐపీయస్‌కి కూడా ఎంపికయ్యారు. మనం మనకోసం కాకుండా ఇతరుల కోసం బతికితే అందులో ఉన్న ఆనందం ఎంత డబ్బు సంపాదించినా రాదు. అధిక ధనం మనిషికి స్వార్థాన్నీ, అసూయనీ పెంచి దుఃఖాలకు కారణమవుతుంది. పేదలకి సహాయం చేస్తే వాళ్ల జీవితాల్లో వెలుగొస్తుంది" అని చెప్పాడు రమణ.

ఆ మాటలు సూర్యం గుండెని తాకాయి. ఆ తరువాత అతను చాలా సేపు మౌనం వహించాడు. సూర్యం వాళ్లతో రెండు రోజులు గడిపి అమెరికా వెళ్లిపోయాడు.

* * *

నెలరోజుల తరువాత మహేష్ పేరిట 50 లక్షల రూపాయల చెక్కు, ఒక ఉత్తరం సూర్యం నుంచి వచ్చాయి.

"మహేష్! మొన్నగానీ నేను నీ దగ్గరికి రాకుండా ఉంటే మనిషి ఎలా బతకాలో తెలిసేది కాదు. అక్కడికి రావటం వల్ల నా అంతఃచక్షువులు తెరుచుకొన్నాయి. ఇతరులకు ఇవ్వటంలో ఉన్న గొప్పతనం తెలిసింది. ఇప్పుడు నా గమ్యం ఏమిటో తెలిసింది. నేను పంపిన డబ్బు పాఠశాలల్లో ప్రయోగశాలలకు, గ్రంథాలయాల కోసం ఖర్చు పెట్టు.. ఇక నుంచి ప్రతి సంవత్సరం పంపిస్తుంటాను. కొన్నాళ్ల తరువాత నేను కూడా అక్కడికి వచ్చి నీ సేవలో పాలుపంచుకుంటాను. – సూర్యం" అని అందులో ఉంది. ఆ ఉత్తరాన్ని చూసి మహేష్ కళ్లు చెమర్చాయి. ★



మనలోని దుర్గుణాలే రాక్షసులు. మనలోని దైవాంశే మహాశక్తి.
ఆ శక్తిని గుర్తించి, ఆరాధించి మనలోని దుర్గుణాలను
తొలగించమని వేడుకోవడమే దుర్గా నవరాత్రుల
పూజలోని అంతరార్థం.
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు
సాయి ప్రసాద్
శాస్త్రవేత్త, భాగ్యనగర్




ముగ్గురమ్మల మూలపుటమ్మ మనలందరినీ తన ఒడిలో పెట్టుకుని
కాపాడాలని.. మనకు అన్నింట్లో విజయాలను ప్రసాదించాలని కోరుతూ...
హిందూ బంధువులందరికి....
విజయదశమి & దీపావళి
శుభాకాంక్షలు..
DEEPTHI TECHNICOLOR PRINTERS
WE PRINT ALL LANGUAGES BOOKS
# 1-1-562/1, Beside Sri Mata Web, Opp Balaji Towers, Gandhi Nagar, Hyderabad
e-mail : deepthiprinters2019@gmail.com




భారత్ ఫ్లాగ్స్ & కో.
N.H.16, శశి స్కూల్ ఎదురుగా, దువ్వ, తణుకు మండలం,
ప॥గో॥జిల్లా, ఆం.ప్ర.-534 156
సెల్: 9908776801, 9010280840
జై శ్రీరామ్
జై హనుమాన్
మావద్ద అన్ని రకముల ధ్వజములు ఆర్డరుపై తయారు చేయబడును.
జెండాలు, బైక్ స్టాండ్స్, బైక్ రిబ్బన్స్, లామినేషన్ ఫోటోస్, చేతి దారాలు, కండువాలు మొ॥నవి లభించును
మా కస్టమర్లు, శ్రేయోభిలాషులు, మిత్రులకు
విజయదశమి శుభాకాంక్షలు

సి ని మా

**అరుణ**

# రొటీన్ రొడ్డకొట్టుడుగా..




తెలుగు సినిమా దర్శక నిర్మాతలలో ఒక భావన బలంగా ఉంది. 'బ్రాహ్మణులు సంప్రదాయ వాదులు, ఆయా కుటుంబాలలోని నియమ నిష్ఠలను పాటించలేక వారిలో కొందరు దొంగచాటుగా తాము చేయాల్సిన పనులు చేసి జీవితాన్ని ఎంజాయ్ చేస్తుంటారు. ఎక్కడ పెద్దవాళ్లకు దొరికిపోతామో అని వారు భయపడుతూ ఉంటారు'. ఈ అంశాలను బేస్ చేసుకుని కామెడీ సన్నివేశాలు రాసుకుని, తద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తే విజయం ఖాయం అనే భ్రమలో ఉంటారు. చిత్రం ఏమంటే ఇవాళ అదే సామాజిక వర్గంలో ఎలాంటి భేషజాలకు పోకుండా ఆధునిక భావాలతో, ఆలోచనలతో, తమకు నచ్చినట్టుగా జీవిస్తున్న వారు ఎంతోమంది ఉన్నారు. కానీ కూపస్థ మండూకాల్లాంటి సినిమా దర్శక నిర్మాతలకు ఇవేవీ కనిపించవు. దాంతో వారు ఆ పాత భావజాలం నుండి బయటకు రావడం లేదు. ఆ తరహా రొడ్డకొట్టుడు కామెడీతో ఇప్పటికీ సినిమాలు తీయడంతో అవి పరాజయం పాలవుతున్నాయి. మొన్న వచ్చిన నాని 'అంటే సుందరానికీ' మూవీ, తాజాగా విడుదలైన 'కృష్ణ వ్రింద విహార'దీ అదే దారి. చిత్రం ఏమంటే ఈ రెండు సినిమాల కథాంశంలోనూ బోలెడంత సారూప్యం ఉంది.

కృష్ణమాచారి గోదావరి జిల్లాలోని సద్ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన వ్యక్తి. అతని తల్లి అంటే గ్రామం మొత్తానికీ గొప్ప గౌరవం. ఆమె ఏది చెబితే అది జరిగిపోతుందని వారంతా నమ్ముతుంటారు. అలా సంప్రదాయ కుటుంబంలో పుట్టిన కృష్ణ ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లోని బావ దగ్గరకు వస్తాడు. అతను చూడటానికి సంప్రదాయ వాదిలా కనిపిస్తాడు కానీ ఎవరూ లేనప్పుడు కట్టుబాట్లను పక్కన పెట్టి స్వేచ్ఛాజీవితం గడిపేస్తుంటాడు. కొత్తగా సాఫ్ట్‌వేర్ కంపెనీలో చేరిన కృష్ణ తన టీమ్ లీడర్ వ్రిందను చూసి చూడంగానే ప్రేమలో పడతాడు. ఆమె చొరవ, తెగువ అతనికి తెగ నచ్చేస్తాయి. 'మన ఇద్దరి అభిరుచులూ వేర్వేరు' అని ఆ అమ్మాయి చెప్పినా వినకుండా ప్రేమించానని, పెళ్లాడతానని వెంట పడతాడు.

అయితే... వైవాహిక జీవితానికి సంబంధించి, ఆమెకో సమస్య ఉంటుంది. దానిని ముందే కృష్ణకు చెబుతుంది. అయినా అతను వెనకడుగు వేయకుండా పెళ్లికి సై అంటాడు. మరి వీరిద్దరి ప్రేమను ఇరు కుటుంబాల వాళ్లు ఎలా అంగీకరించారు? పెళ్లి అయిన తర్వాత వాళ్లు ఎదుర్కొన్న సమస్యలు ఏమిటీ? వాటిని ఏ విధంగా అధిగమించారు? అన్నది మిగతా కథ.

పెళ్లి చేసుకోవడం కోసం తమలో లోపం ఉన్నట్టుగా పెద్దల ముందు అబద్ధం ఆడటం, ఆ తర్వాత జరిగే పర్యావసానాల నేపథ్యంలోనే 'అంటే సుందరానికీ' మూవీ వచ్చింది. ఇది కూడా అలాంటి కథే. కొన్ని సన్నివేశాలు కొత్తగా రాసుకున్నారు తప్పితే బేసిక్ పాయింట్ అదే. దాంతో సినిమా నడుస్తున్నంత సేపూ ఆ సినిమానే మదిలో మెదిలుతుంది. పోనీ.. కొత్తగా రాసుకున్న సన్నివేశాలేమైనా ఆకట్టుకునేలా ఉన్నాయా అంటే అదీ లేదు! ఓ రొటీన్ ప్రేమకథను, అంతే రొటీన్‌గా తీసేశారు. అసలు ఈ పాయింట్‌తో జనాలు కనెక్ట్ అవుతారని దర్శక నిర్మాతలు ఎలా భావించారో అర్థం కాదు!! పైగా ఈ సినిమాకు నిర్మాతలు నాగశౌర్య తల్లిదండ్రులే! సొంత సినిమా కావడంతో ఖర్చుకు ఎక్కడా వెనకాడలేదు, అవసరం లేకపోయినా రెండు పోరాట దృశ్యాలను బలవంతంగా చొప్పించారు. బ్రహ్మాజీని హీరో బ్లాక్ మెయిల్ చేయడం, అతను దాని నుండి ఓవర్ కమ్ కావాలని ప్రయత్నించడం ఇవేవీ ఆసక్తిని కలిగించవు. హీరో కొలిగ్స్‌గా నటించిన సత్య, రాహుల్ రామకృష్ణ కామెడీ కూడా పెద్దంతగా పండలేదు. ఉన్నంతలో డాక్టర్‌గా నటించిన 'వెన్నెల' కిశోరే కొంతలో కొంత వినోదం పంచాడు.

నాగశౌర్య ఈ పాత్రను చాలా ఈజ్‌తో చేశాడు. కొత్త అమ్మాయి అయినా హీరోయిన్ షర్లీ సేటియా తన పాత్రకు బాగానే న్యాయం చేకూర్చింది. ఆమె పోషించింది నార్త్ ఇండియన్ అమ్మాయి పాత్ర కావడంతో ఆమెనే డబ్బింగ్ చెప్పుకున్నా బాగానే ఉంది. ఇక రాధిక పాత్రను కాస్తంత ఓవర్ ఎగ్జాగరేట్ చేసి చూపారు. గ్రామ ప్రజలంతా గొప్పగా భావించే ఆవిడను కోడలి విషయంలో మూర్ఖంగా ఆలోచించే మహిళగా చూపించడం దారుణం. అదే సమయంలో కొడుకు చెప్పే ఒకే ఒక్క డైలాగ్‌కు ఆమెలో పరివర్తన వచ్చినట్టు చూపడంలోనూ అర్థం లేదు. అసలు హీరో... హీరోయిన్‌లోని ఏ గొప్ప గుణం చూసి ప్రేమలో పడతాడో అర్థమే కాదు. వారిద్దరికీ విడాకుల పత్రాలు పంపేది ఎవరనే విషయంలోనూ దర్శకుడు క్లారిటీ ఇవ్వలేదు.

హీరో తల్లి అందుకు కారకురాలైతే, ఆమెతో ఒక్క మాట అయినా దాని గురించి చెప్పించాల్సింది. అలా జరగలేదు. చాలా పాత్రలు ఇలా వచ్చి అలా వెళ్లిపోతాయి. క్లయిమాక్స్‌లో బ్రహ్మాజీ పాత్ర కూడా అలా రక్కున స్క్రీన్ మీదకు వచ్చేస్తుంది. తర్వాత చల్లగా జారుకుంటుంది. ఇలా తరచి చూస్తే చాలానే లోపాలు కనిపిస్తాయి.

అయితే దర్శకుడు అనీశ్ ఆర్ కృష్ణ రాసిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. అలానే సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ బాగుంది. మహతి స్వరసాగర్ స్వరాలు పెద్దంత గొప్పగానూ లేవు. నేపథ్య సంగీతం ఓకే. ఇలాంటి సినిమాలను ఓటీటీలో చూడగలం కానీ డబ్బులు పెట్టి థియేటర్లకు వెళితే మనసుకు కష్టంగా అనిపిస్తుంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్




# గుజరాత్ గడ్డపై జాతీయ క్రీడా సంరంభం!

భారత ఒలింపిక్స్‌గా పేరుపొందిన జాతీయ క్రీడలకు ఏడేళ్ల క్రితం పట్టిన గ్రహణం ఎట్టకేలకు వీడింది. క్రీడాభిమానులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న 36వ జాతీయ క్రీడలకు గుజరాత్ గడ్డపై తెరలేచింది. 28 రాష్ట్రాలు, సర్వీసెస్ లాంటి వ్యవస్థలకు చెందిన జట్లలో సభ్యులుగా మొత్తం 8వేల మంది క్రీడాకారులు 36 రకాల క్రీడాంశాలలో తలపడబోతున్నారు. ఏడేళ్ల క్రితం జరగాల్సిన ఈ క్రీడలు కరోనా మహమ్మారితో సహా పలు రకాల కారణాలతో వాయిదా పడుతూ వచ్చాయి. అయితే గుజరాత్ ప్రభుత్వం, భారత ఒలింపిక్ సంఘం చొరవ, పూనికతో అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం ప్రధాన వేదికగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 10 వరకు రెండు వారాల పాటు ఈ క్రీడాసంరంభం జరుగుతాయి.

అహ్మదాబాద్, గాంధీనగర్, సూరత్, వడోదర, రాజ్‌కోట్, భావ్‌నగర్ వేదికలుగా మొత్తం 36 రకాల క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తున్నారు. సైక్లింగ్ ట్రాక్ పోటీలను మాత్రమే ఢిల్లీలోని వెలోడ్రోమ్‌లో నిర్వహించనున్నారు. 2015లో చివరిసారిగా కేరళ వేదికగా జరిగిన 35వ జాతీయ క్రీడలు ముగిసిన ఏడు సంవత్సరాల విరామం తర్వాత జరుగుతున్న ఈ పోటీలలో భాగంగా విలువిద్య, ఖో-ఖో, మల్కంబ్, రగ్బీ సెవెన్స్, పురుషుల ఫుట్‌బాల్, మహిళల ఫుట్‌బాల్, కబడ్డీ, యోగాసనాలు, రోయింగ్, కనోయింగ్, స్కేట్ బోర్డింగ్, ఆర్టిస్టిక్ స్కేటింగ్, ఇన్‌లైన్ స్కేటింగ్, స్పీడ్ స్కేటింగ్, టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్, లాన్ బౌల్స్, గోల్ఫ్, షూటింగ్ (షాట్ గన్), సైక్లింగ్( రోడ్), వెయిట్ లిఫ్టింగ్, జూడో, ఫెన్సింగ్, ఉషు, బాక్సింగ్, కుస్తీ, ట్రయాథ్లాన్, స్క్వాష్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, బీచ్ హ్యాండ్ బాల్, బీచ్ వాలీబాల్, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, అక్వాటిక్స్, హాకీ, నెట్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ట్రాక్ సైక్లింగ్ క్రీడలు నిర్వహిస్తున్నారు.



**క్రీడా కృష్ణ, 84668 64969**
సీనియర్ జర్నలిస్ట్

1924 నుంచి ఇండియన్ ఒలింపిక్స్, 1940 నుంచి నేషనల్ గేమ్స్ పేరుతో జరుగుతున్న ఈ క్రీడాసంరంభంలో ఆతిథ్య ప్రాంతం లేదా రాష్ట్రాల జట్లే పతకాల పట్టిక మొదటి ఐదు స్థానాలలో చోటు దక్కించుకొంటూ వస్తున్నాయి. 1987 జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చిన కేరళ జట్టే ఓవరాల్ చాంపియన్‌గా నిలవడం విశేషం. 1997 క్రీడలు నిర్వహించిన కర్ణాటక అత్యధిక పతకాలు గెలుచు కొంది. 1997 క్రీడల పతకాల పట్టిక 9వ స్థానంలో నిలిచిన మణిపూర్.. 1999 క్రీడలకు ఆతిథ్యమిచ్చిన సమయంలో ఏకంగా ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. 2001 క్రీడలకు వేదికగా నిలిచిన పంజాబ్, 2002 జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చిన ఆంధ్రప్రదేశ్‌లు ఓవరాల్ చాంపియన్ ట్రోఫీలు అందుకొన్నాయి. 2001 జాతీయక్రీడల పతకాల పట్టికలో ఒకే ఒక్క స్వర్ణం సాధించిన అసోం 2007 జాతీయ క్రీడల్లో అత్యధిక పతకాలు సంపాదించ గలిగింది. ఆతిథ్య రాష్ట్రాలకు తమకు నచ్చిన అత్యధిక క్రీడాంశాలు నిర్వహించుకొనే వెసలుబాటుతో పాటు..అత్యధిక మంది క్రీడాకారులను బరిలో నిలిపే అవకాశం ఉండటమే దీనికి కారణంగా కనిపిస్తోంది.

2002 జాతీయక్రీడలు నిర్వహించిన సమయంలో ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ రికార్డు స్థాయిలో 94 బంగారు పతకాలతో ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. అయితే, కేరళ వేదికగా ముగిసిన 2015 జాతీయ క్రీడల పతకాల పట్టికలో ఆంధ్రప్రదేశ్ 18వ స్థానంలోనూ, తెలంగాణ 33 పతకాలతో 12వ స్థానంలోనూ నిలవడం గమనార్హం. జనాభా, వైశాల్యం పరంగా చిన్న రాష్ట్రాలైన కేరళ, హర్యానా, మణిపూర్, పంజాబ్, ఢిల్లీ అత్యధిక పతకాలతో సత్తాచాటుకొంటూ ఉంటే ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్య ప్రదేశ్ లాంటి పెద్దరాష్ట్రాలు వెలవెల బోతున్నాయి.

ప్రస్తుత 2022 జాతీయ క్రీడల్లో తెలంగాణ 302 మంది సభ్యుల భారీ బృందంతో 26 క్రీడాంశాలలో పోటీకి దిగుతోంది. మొత్తం 230 అథ్లెట్లలో 104 మంది పురుషులు, 126 మంది మహిళలు ఉన్నారు. 72 మంది శిక్షకులు బృందం వెంట ఉంటారు. తెలంగాణ అథ్లెట్ల శిక్షణ, సన్నాహాల కోసం 61 లక్షల రూపాయలు వ్యయం చేశారు. టెన్నిస్, స్విమ్మింగ్, రైఫిల్ షూటింగ్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, రోయింగ్, ట్రాక్ అండ్ ఫీల్డ్, బాక్సింగ్ అంశాలలో తెలంగాణ అథ్లెట్లు అత్యధిక పతకాలు సాధించే అవకాశం ఉంది.

2015 జాతీయ క్రీడల్లో మొత్తం 16 పతకాలతో పతకాల పట్టిక 18వ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత క్రీడల్లో 170 మంది అథ్లెట్ల బృందంతో 36 క్రీడాంశాలలో తన అదృష్టం పరీక్షించు కొంటోంది. అథ్లెట్ల శిక్షణ, సన్నాహాల కోసం 23 లక్షల 91 వేల రూపాయలను ప్రభుత్వం కేటా యించింది. బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్, కబడ్డీ, ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశాలలో ఆంధ్రప్రదేశ్ అథ్లెట్లు రాణించే అవకాశం ఉంది. మొత్తం 36 క్రీడాంశాల లోనూ భారీబృందంతో పోటీకి దిగుతున్న కారణంగా అత్యధిక పతకాలతో.. పతకాల పట్టిక మొదటి ఐదు స్థానాలలో నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

జాతీయక్రీడల చరిత్రలోనే తొలిసారిగా ఆతిథ్య మిస్తున్న గుజరాత్ రాష్ట్రం పోటీలను విజయ వంతంగా నిర్వహించాలని, క్రీడల ద్వారా జాతీయ సమైక్యత, సమగ్రతలను మరింతగా పెంపొందిం చాలని కోరుకొందాం! ★




## తెలుసుకుందాం

# ఆంజనేయస్వామి ఆలయం - కర్మన్‌ఘాట్



ఇది స్వయంభువుగా వెలిసిన శ్రీ ధ్యానాంజనేయస్వామి ఆలయం. రంగారెడ్డి జిల్లా కర్మన్‌ఘాట్‌లో ఉంది. పూర్వం ఈ అరణ్య ప్రాంతాన్ని లక్ష్మీపురం అని పిలిచేవారు. కాకతీయ ప్రతాపరుద్రుడు పులిని వేటాడుతూ ఈ అరణ్యానికి చేరుకున్నాడు. ఎంత వెతికినా పులి కనిపించలేదు. అలసిపోయిన ప్రతాపరుద్రుడు ఒక చెట్టు కింద విశ్రమించగా 'శ్రీరాం' అనే తారకమంత్రం వినిపించింది. ఆ శబ్దం వస్తున్న చోట వెతకగా ఆంజనేయస్వామి విగ్రహం కనిపించింది. అదే రోజు రాత్రి కలలో ఆంజనేయుడు ప్రత్యక్షమై విగ్రహం ఉన్నచోట ఆలయం నిర్మించాలని ఆయనను ఉపదేశించినట్లు, ప్రతాపరుద్రుడు ఆ కార్యాన్ని పూర్తి చేసినట్లు క్షేత్ర చరిత్ర వివరిస్తుంది. ఇక్కడికి పౌర్ణమిరోజున భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.

## కథ | ఏనుగుకు ఎలుక సాయం!

ఒక అడవిలో ఒక ఏనుగు, ఒక ఎలుక ఉండేవి. ఏనుగు ఉత్సాహంగా అడవంతా కలియ తిరుగుతుండేది.

అంతపెద్ద ఏనుగు ఆకారాన్ని చూస్తే ఎలుకకు ఆశ్చర్యంగా అనిపించేది.

ఒకరోజు ఎలుక.. ఏనుగు దగ్గరికి వెళ్లి "ఏనుగూ! ఏనుగూ! నాకు నీతో స్నేహం చేయాలని ఉంది" అని చెప్పింది.

ఆ మాటతో ఏనుగుకు బోలెడంత కోపం వచ్చింది.

"ఛీ! ఛీ! కాలిలో ముల్లంత లేవు. నీకు నాతో స్నేహం కావాలా, పో అవతలికి" అని కసిరింది.

దాంతో ఎలుకకు రోషం వచ్చింది. "నేను నీతో ఎందుకు స్నేహం చేయకూడదు? నువ్వు నల్లగానే ఉన్నావు, నేనూ నల్లగానే ఉన్నాను. నీకు తోక ఉంది. నాకూ ఉంది. నీకు కళ్లు, చెవులు ఉన్నాయి. నాకూ కళ్లూ, చెవులూ ఉన్నాయి. ఇద్దరికి తేడా ఏముంది?" అని అడిగింది.

"నేను నీకంటే ఎన్నో లక్షల రెట్లు పెద్దగా ఉన్నాను" నీవంటి అల్పజీవితో నేను స్నేహం చేయను" అని ఏనుగు అక్కడి నుంచి వెళ్లిపోయింది.

అయినా ఎలుక మాత్రం వదలకుండా ఏనుగు ఉన్న చోటనే తిరగసాగింది.

ఒకరోజు అడవిలో ఏనుగులను



## పద్యం

**ధనపతి సఖుడై యుండియు**
**నెనయంగా శివుడు భిక్షమెత్తగవలసెన్**
**దనవారి కెంతకలిగిన**
**దనభాగ్యమె తనకుగాగ తథ్యము సుమతీ!**

**భావం :** ఓ సుమతీ! ధనాధిపతి కుబే రుడు తనకు స్నేహితుడైనప్పటికినీ, శివుడు భిక్షము ఎత్తవలసి వచ్చినది కదా! అలాగే తనకు సంబం ధించిన వారికి ఎంత ధనమున్ననూ తనకు ఉప యోగపడదు. తన అదృష్ట ఫలమే తనకు లభించును. పరులకున్న ధనమెన్నటికినీ రాదని భావం.

## సూక్తిరత్నం

'ఉపమా కాళిదాసస్య...'

**'ఉపమా కాళిదాసస్య భారవే రర్థగౌరవం**
**దండినః పదలాలిత్యం మాఘేతి సంతి త్రయోగుణాః'**

**భావం :** కాళిదాసులోని ఉపమాలంకార ప్రయోగ చాతుర్యం, భారవిలోని అర్థగౌరవం, దండిలోని పాదలాలిత్యం–ఈ మూడూ మాఘ కవిలో చూడ గలం. వీరంతా ప్రఖ్యాత కవులు. మొదటి ముగ్గురు ఒక్కొక్క అంశంలో నిష్ణాతులు కాగా నాలుగవ కవిలో వారి ప్రత్యేకతలన్నీ ఇమిడి ఉన్నాయని లాక్షిణుకుల భావన.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| బ్రిటన్ | జిన్‌పింగ్ |
| అమెరికా | లిజ్ ట్రస్ |
| భారత్ | పుతిన్ |
| రష్యా | నరేంద్రమోదీ |
| చైనా | బైడెన్ |

**జవాబులు :** బ్రిటన్–లిజ్ ట్రస్; అమెరికా–బైడెన్; భారత్–నరేంద్రమోదీ; రష్యా–పుతిన్; చైనా–జిన్‌పింగ్.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### ఎల్లాప్రగడ సీతాకుమారి



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సేవకురాలు. **1911**, జనవరి 1న బాపట్లలో జన్మించారు. **1926**లో తన భర్త నారాయణరావుతో కలసి హైదరాబాద్‌కు తరలివచ్చారు. సీతాకుమారి నిజామాంధ్ర మహాసభలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆంధ్రమహిళా సభలనూ నిర్వహించారు. మూడవ, పదకొండవ ఆంధ్రమహిళా సభలకు నాయకత్వం కూడా వహించారు. స్త్రీ విద్య, వితంతు వివాహాలను ప్రోత్సహించారు. **1957**లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలో అతి పొడవైన నది ఏది?
2. కంప్యూటర్‌ను కనిపెట్టిన శాస్త్రవేత్త?
3. ఇటీవల భారత్ ఏ దేశాన్ని వెనక్కి నెట్టి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది?

సమాధానాలు : 1. గంగ; 2. చార్లెస్ బబేజ్; 3. బ్రిటన్.

## మెదడుకు మేత

ముళ్ల కంచెలో మిఠాయి పొట్లం?

జవాబు : తేనెపట్టులో తేనె



పట్టుకునేవాళ్లు వచ్చి పెద్ద వలవేసి ఏనుగును పట్టుకున్నారు.

"రాత్రికి రహస్యంగా వచ్చి ఏనుగును తీసుకుపోదాం" అనుకుని వాళ్లు వెళ్లిపోయారు.

"వలలో చిక్కిన ఏనుగు భోరున ఏడుస్తుండగా ఎలుక వచ్చి "అయ్యో! ఏడవకు. నేను నా మిత్రులను తీసుకువచ్చి నీకు బంధవిముక్తి కలిగిస్తాను" అని చెప్పి ఇంకా బోలెడు ఎలుకలను తీసుకువచ్చింది. అవన్నీ కలిసి వల మొత్తం కొరికి ఏనుగును విడిపించాయి.

ఆనాటి నుండి ఏనుగు ఎలుకతో స్నేహంగా ఉంటూ దాన్ని తన వీపు మీద ఎక్కించుకొని సరదాగా అడవి అంతా తిప్పేది. వేటగాళ్లు ఏనుగును పట్టుకున్నప్పుడల్లా ఎలుక వలను కొరికేసి ఏనుగును రక్షించేది. ★

## మంచిమాట

**స్వేచ్ఛ విలువైనది. దాన్ని మితంగా, లెక్కప్రకారం, అవసరమైనంత మేరకే వాడుకోవాలి.**



# వారఫలాలు

**03-09 అక్టోబర్ 2022**



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ముఖ్య కార్యక్రమాలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ఆదాయం మెరుగ్గా ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. కాంట్రాక్టర్లకు అనుకూల సమయం. వ్యాపారులకు ఊహించిన లాభాలు. ఉద్యోగులకు అనుకోని హోదాలు రావచ్చు. 3,4 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో సమస్యలు. నవగ్రహ స్తోత్రం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. దీర్ఘకాలిక సమస్య ఒకటి పరిష్కారమవుతుంది. వ్యాపారులు ఎంచుకున్న మార్గంలో పయనించి లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు పరిస్థితులు అనుకూలిస్తాయి. రాజకీయవేత్తలు పేరు ప్రతిష్ఠలు గడిస్తారు. క్రీడాకారులు, వైద్యులకు ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. 4,5 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. మానసిక ఆందోళన. విష్ణు సహస్రనామ పారాయణం చేయండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

కొన్ని వివాదాలు నుంచి వ్యూహాత్మకంగా బయటపడతారు. ఆదాయం బాగుంటుంది. ఖర్చులు అదుపులో ఉంచుకుంటారు. ఆస్తుల కొనుగోలు యత్నాలు కలసివస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. వ్యాపారులు కొత్త పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగుల ఉత్తమ పనితీరు ప్రదర్శిస్తారు. కళాకారులకు విదేశీ పర్యటనలు. 5,6 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో సమస్యలు. దుర్గాస్తోత్రం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఒక సమాచారం నిరుద్యోగులను ఉత్సాహపరుస్తుంది. మీపై వ్యతిరేకత చూపిన వారే ప్రశంసిస్తారు. సమాజసేవలో పాల్గొంటారు. పారిశ్రామికవేత్తలకు నూతనోత్సాహం. క్రీడాకారులు, శాస్త్రవేత్తలకు అనుకూల సమాచారం రావచ్చు. 8,9 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. కుటుంబంలో చికాకులు. ఆంజనేయ దండకం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

నిలిచిపోయిన కొన్ని కార్యక్రమాలు సైతం పూర్తి చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వాహనసౌఖ్యం. వివాదాల నుంచి బయటపడతారు. వ్యాపారులకు మెరుగైన లాభాలు. ఉద్యోగులకు ఊరట కలుగుతుంది. రాజకీయవేత్తలు శ్రమ ఫలితం ఇస్తుంది. కళాకారులు, వైద్యులు అనుకున్నది సాధిస్తారు. 4,5 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. స్థిరాస్తి వివాదాలు. హనుమాన్ చాలీసా పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న వివాదాలు పరిష్కారదశకు వస్తాయి. ప్రత్యర్థులు కూడా మీపట్ల స్నేహహస్తం అందిస్తారు. వ్యాపారులు లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు అన్ని విధాలా అనుకూల సమయం. పారిశ్రామికవేత్తలకు విదేశీ పర్యటనలు. కళాకారులు, క్రీడాకారులకు అవకాశాలు కొన్ని దక్కవచ్చు. 5,6 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ధనవ్యయం. ఆదిత్య హృదయం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ప్రారంభంలో కొన్ని సమస్యలు ఎదురైనా పరిష్కరించుకుంటారు. రాబడికి ఇబ్బంది ఉండదు. విద్యార్థులకు ఆశ్చర్యకరమైన ఫలితాలు. వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు సంతోషకరంగా, ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. రాజకీయవేత్తలకు ఊహించని పదవులు. కళాకారులు, రచయితల ఆశయాలు నెరవేరతాయి. 6, 7 తేదీల్లో మానసిక ఆందోళన. బంధువులతో వివాదాలు. శివాష్టకం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఆదాయానికి ఇబ్బందిపడతారు. అప్పుల మార్గం అన్వేషిస్తారు. బంధువులు, మిత్రులతో అకారణంగా వివాదాలు. కుటుంబంలో సమస్యలు కొంత చికాకు పరుస్తాయి. వ్యాపారులు కొద్దిపాటి లాభాలు అందుకుంటారు. కళాకారులకు విదేశీ పర్యటనలు వాయిదా. రచయితలు, క్రీడాకారులు ఒకే ఆలోచనలతో ఉండడం మంచిది. 5,6 తేదీల్లో శుభవార్తలు. స్వల్ప ధనలబ్ధి. హయగ్రీవస్తోత్రాలు పఠించండి..

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఆర్థిక పరిస్థితిలో పురోగతి. విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఇంటి నిర్మాణాలు వేగం పుంజుకుంటాయి. వ్యతిరేక పరిస్థితుల నుండి బయటపడతారు. కొంతకాలంగా పడుతున్న శ్రమ ఫలిస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగ లాభం. రాజకీయవేత్తల ఆశలు నెరవేరుతాయి. రచయితలు, వైద్యుల యత్నాలలో కొంత ముందడుగు పడుతుంది. 8, 9 తేదీల్లో వ్యయప్రయాసలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కార్యక్రమాలు కొంత నెమ్మదించినా పట్టుదలతో పూర్తిచేస్తారు. ఆదాయపరంగా మెరుగుదల ఉంటుంది. స్థిరాస్తి వివాదాల నుంచి బయటపడతారు. వాహనాలు కొంటారు. నిరుద్యోగులకు శుభవార్తలు. వ్యాపారులు సంస్థలను వికేంద్రీకరిస్తారు. ఉద్యోగులకు సంతోషకరమైన సమాచారం. రచయితలు, క్రీడాకారులు ఊహించని అవకాశాలు. 6,7 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. కనకధారా స్తోత్రం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. సమాజంలో విశేష ఆదరణ లభిస్తుంది. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనాలు కొంటారు. నిరుద్యోగుల కల ఫలిస్తుంది. వ్యాపారులకు తగినంత లాభాలు. కళాకారులు ఎంతటి కష్టసాధ్యమైన పనైనా పట్టుదలతో సాధిస్తారు. 5, 6 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ఒప్పందాలు వాయిదా. శివపంచాక్షరి పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఆదాయానికి కొంత ఇబ్బంది పడినా ఏదో విధంగా అవసరాలు తీరతాయి. ఇంతకాలం పడిన శ్రమ ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు పైస్థాయి నుంచి సహకారం అందుతుంది. కళాకారులకు సన్మానాలు. క్రీడాకారులు, వైద్యుల శ్రమ ఫలించే సమయం. 8, 9 తేదీల్లో దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. మానసిక ఆందోళన. గణపతి అర్చనలు చేయండి. ★

# పదరసం-386

## ఆధారాలు

**అడ్డం**

1. దుర్గా నవరాత్రుల పర్వం (3)
3. కృష్ణుని బోధ అర్జునునకు (2)
4. జమ్మి ఆకులు ఇది అంటూ పంచిపెట్టడం ఓ ఆచారం (3)
6. నసతో ఓ పండు (3)
7. సౌధము (2)
8. రసజ్ఞత (4)
10. వాజి (3)
12. శివుని వాహనము (2)
14. పాఠశాల (2)
15. వాహన చోదకునికి ప్రధానము (4)
18. జమ్మిచెట్టు (2)
20. స్నేహితుడు, సంగడి కాదు (3)
22. దండోరా, చాటింపు (3)
24. ఊపిరి (2)
27. శకటము (2)
28. బోడిమిద్దె, పంజాబీ హోటల్ (2)
30. వ్యాజ్యము (2)
32. మాట, అపప్రథ (2)
34. నువ్వులు (2)
36. వాయసము (2)
38. మూడుపదులు (3)
39. స్త్రీ (2)
40. శివపూజకు పనికిరాని పువ్వట! (3)

**నిలువు :**

1. పెంపకానికి తీసుకున్న పుత్రుడు (3)
2. ముళ్లకంపలు ఎత్తడానికి వాడే పంగలకర్ర (3)
3. ఓ రకం జింక (3)
4. మొరటుదనమే! (4)
5. కలర్స్ (3)
7. మేనక మధ్యలో పోతే ఓ జంతువు (2)
9. లజ్జతో అనే! (3)
10. ఆలయంలో పవిత్ర ధ్వని దీనిది (4)
11. యతి (2)
13. దిక్కు (2)
14. వాస స్థానము, ఉనికి పట్టు (2)
16. పరిచారిక, పనికత్తె (2)
17. తుంగ (2)
19. పైన, మత్స్యము (2)
21. చెదరిన బంధము (3)
23. పశువులకు పెట్టే నీరు (3)
25. ఎల్లప్పుడూ (2)
26. మహిషి (3)
29. కాహళ, వాద్యవిశేషం (2)
31. ఈ అక్టోబర్ 9 ఈయన జయంతి, రామాయణ కృతి కర్త (3)
33. తాబేలు పైభాగం (2)
35. తీగ, లలిత మధ్యలో పోయింది. (2)
37. తిరగబడ్డ నెమలి (2)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✠ | 3 | | ✠ | 4 | | 5 |
| | ✠ | 6 | | | ✠ | 7 | | ✠ | |
| | ✠ | | ✠ | 8 | 9 | | | ✠ | |
| ✠ | 10 | | 11 | ✠ | | ✠ | 12 | 13 | ✠ |
| 14 | | ✠ | 15 | 16 | | 17 | ✠ | 18 | 19 |
| 20 | | 21 | ✠ | | ✠ | | ✠ | ✠ | |
| ✠ | 22 | | 23 | ✠ | ✠ | ✠ | 24 | 25 | ✠ |
| 26 | ✠ | 27 | | ✠ | 28 | 29 | ✠ | 30 | 31 |
| 32 | 33 | ✠ | 34 | 35 | ✠ | 36 | 37 | ✠ | |
| 38 | | | ✠ | 39 | | ✠ | 40 | | |

**పదరసం – 386**

పేరు : ..................................................................................

చిరునామా:..................................................................................

..................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..........................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 అక్టోబర్ 17 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 382 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 ఆ | చా | 2 ర్య | దే | 3 వో | భ | 4 వ | ✠ | 5 క్ష |
| 6 జ | రిం | ✠ | ప | ✠ | డ్యా | ✠ | 7 సు | 8 మ | ము |
| 9 మ | దా | 10 లి | స | ✠ | ✠ | 11 అ | ధ | ర | ము |
| లి | ✠ | య | ✠ | 12 నా | 13 న | మ్మ | ✠ | ణం | ✠ |
| ✠ | 14 ఓం | కా | రం | ✠ | వ్వ | ✠ | 15 ప్ర | ✠ | 16 క |
| 17 పి | ✠ | రి | ✠ | 18 సో | ✠ | 19 గ | జ | మా | ల |
| 20 తృ | ణం | ✠ | 21 ఉ | పా | ధ్యా | యు | లు | ✠ | ము |
| ప | ✠ | 22 కు | లి | న | ✠ | డు | ✠ | 23 తా | ✠ |
| 24 క్ష | వ | రం | ✠ | 25 ము | 26 ది | ✠ | 27 దూ | ర | 28 ము |
| ము | ✠ | 29 గ | తి | ✠ | 30 వి | ధా | త | ✠ | క్క |

**విజేతలు:** టి.తులశమ్మ, ఎం.విజయలక్ష్మి, బి.ఇందుశేఖర్, జి.ఆనంద్–హైదరాబాద్, వి.రామలింగాచారి, టి.భరత్–యాదగిరిగుట్ట, సి.హెచ్.పల్లవీమహేశ్–జగిత్యాల, వి.పద్మారంగనాథ్–నిజామాబాద్, ఎస్.రాజు–కర్నూలు జి.ఆదినారాయణరెడ్డి–కడప, ఎన్.వి.ఎస్.శర్మ, టి.ఎస్.ఆర్.ఆంజనేయులు–కోనసీమ, జి.యశోదాప్రీతి–ఒంగోలు, టి.వి.ఎం.కృష్ణప్రసాద్–నెల్లూరు, వి.శ్యామలశ్రీ, వి.సరస్వతి–కాకినాడ, కె.ఎన్.స్వామి–భువనేశ్వర్.

**విజేత: టి.భరత్-యాదగిరిగుట్ట**


స్వర్గీయ ఎ. నరేంద్ర
మాజీ కేంద్రమంత్రి వర్యులు
యాదేవి సర్వ భూతేషు, శక్తి రూపేణ సంస్థిత నమస్తస్మై నమో నమ:
దుర్గా మాత ఆశీస్సులతో అందరు సుఖశాంతులతో
ఉండాలని కోరుకుంటూ
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు
ఎ. పావని వినయ్ కుమార్, బి.ఎస్‌సి. హార్టికల్చర్
గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్, ముషీరాబాద్ నియోజకవర్గం


దసరా శుభాకాంక్షలు
With Best Compliments From
దీపావళి శుభాకాంక్షలు
Since 1969
NATH PETERS HYGEIAN LIMITED
Manufacturers of Disinfectants & Antiseptics
HY-DIS
SCENTED PHENYLE
Pinki
GLO
WONDER CLOTH
EXCELLENT ABSORBING CAPACITY
SODIUM HYPOCHLORITE SOLUTION
Fanfoosh
PRINCE
SCENTED PHENYLE
NATH PETERS HYGEIAN LIMITED
(An ISO 9001:2008 Certified Company)
Regd. Office : # 17-1-200, SAIDABAD, Hyderabad - 500 059, T.S.
Phone : 24534-523/524/525, FAX : +91-40-24530299
email : nathpeters@rediffmail.com | Website : www.nathpeters.com


జయ జయహే మహిషాసుర మర్ధిని రమ్యకపర్ధిని శైలసుతే!!
విజయానికి ప్రతీక దసరా పండుగ...
సంకల్పం నెరవేర్చుకునే శక్తి ఆ అమ్మవారే మనకు అనుగ్రహిస్తుంది
హిందూ బంధువులందరికి....
విజయదశమి & దీపావళి
శుభాకాంక్షలు..
24/7 service
Constant care
early cure
S.V. POOJA HOSPITAL
Plot No.33, Dharma Reddy Colony, Phase - II,
Hydernagar, Kukatpally, Hyderabad -500 072.
Ph : 040-48511992.
Prof. Dr. K. Ram Singh
M.S. Gen. Surgeon
PROFESSOR OF SURGERY
Osmania Medical College
Osmania General Hospital, Hyd.
Dr. P. Premalatha
MBBS, D.G.O.
Obstetrician & Gynaecologist
Regd No. 42239
ఇక్కడ అన్ని రకాల ఆపరేషన్స్ చేయబడును
For Appointment Call : 9515 455 455

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 74 Issue : 49

శ్రీ గురుభ్యోనమః: శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠం శృంగేరి పాలిత జైమాతాది

# శ్రీ కనకదుర్గా శ్రీ నాగలక్ష్మీ అమ్మవార్ల శరన్నవరాత్రోత్సవములు

కనకదుర్గా క్రాస్ రోడ్స్, బషీర్‌బాగ్, భాగ్యనగర్ - 500 029.
ఫోన్ : 040 - 2323 7431, 2323 0858 | e-mail : kdnltemple@gmail.com

శ్లో॥ దేహి సౌభాగ్యం ఆరోగ్యం దేహిదేవి పరం సుఖం రూపం దేహి జయం దేహి యశోదేహి ద్విశో జహి:

సనాతనముగా బషీర్‌బాగ్ చౌరస్తాలో వెలిసియుండి భక్తులకు కొంగుబంగారమై సదా కాపాడుతూ
శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం దక్షిణామ్నాయ శ్రీశారదా పీఠాధీశ్వర అనంత శ్రీవిభూషిత శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారు
మరియు శ్రీ విధుశేఖర భారతీ స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో
శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి సోమవారము 26.09.2022 నుండి ఆశ్వీయుజ శుద్ధ దశమి
బుధవారము 05.10.2022 వరకు శ్రీ కనకదుర్గా, శ్రీ నాగలక్ష్మి అమ్మవార్లకు శరన్నవరాత్రోత్సవములు జరుగును.
కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని
అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని మనవి.




## కార్యక్రమ వివరములు

**25.09.2022 ఆదివారము (మహాలయ అమావాస్య)**
**ఉ॥ 9.00 గం॥లకు మూల విరాట్టులకు మహాబలాభిషేకము**

| | | | |
|---|---|---|---|
| 26.09.2022 | సోమవారము | పాడ్యమి | శ్రీ శైలపుత్రీదేవి అలంకారం |
| 27.09.2022 | మంగళవారము | విదియ | శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం |
| 28.09.2022 | బుధవారము | తదియ | శ్రీ వైష్ణవిదేవి అలంకారం |
| 29.09.2022 | గురువారము | చవితి | శ్రీ మహాగౌరీదేవి అలంకారం |
| 30.09.2022 | శుక్రవారము | పంచమి | శ్రీ మీనాక్షీ దేవి అలంకారం |
| 01.10.2022 | శనివారము | షష్ఠి | శ్రీ మహాకాళీదేవి అలంకారం |
| 02.10.2022 | ఆదివారము | సప్తమి | శ్రీ సరస్వతి అలంకారం |
| 03.10.2022 | సోమవారము | అష్టమి | శ్రీ మహాలక్ష్మీ అలంకారం |
| 04.10.2022 | మంగళవారము | నవమి | శ్రీ రాజరాజేశ్వరి అలంకారం |
| 05.10.2022 | బుధవారము | దశమి | శ్రీ విజయదుర్గ అలంకారం |

05.10.2022
బుధవారము రాత్రి 7.30 ని॥లకు
నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో

## రావణ దహనం

తదుపరి శమీపూజ.
ఘంటహారతి

Guruseva Dhurina, Padmsri **Dr.V.R. GOWRISHANKER** (C.E.O. and Administrator, Sri Sharada Peetham Sringeri)
**KASI V.RAO** (Branch Head) | **M. RAMARAJU** (Chairman)

## భక్తులకు విజయదశమి శుభాకాంక్షలు